# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారం, మార్చి 17, 2016

**THURSDAY, 17th MARCH, 2016**

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం-12 నంబరు-2

**14TH L.A. 7 – SESSION, VOL—12 NO.-2**

శక సంవత్సరం-1937, ఫాల్గుణ -9

**9-**Phalguna**, 1937 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
**(ఏడవ సమావేశము : ఏడవ రోజు)**

**గురువారం, మార్చి 17, 2016**
**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభా సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–36 |
| 3. | ప్రకటన | .... | 36 |
| 4. | రూల్ 74 క్రింద చర్చ – 'CHEATING OF FARMERS BY TAKING LOANS WITH THEIR NAMES' | .... | 37–58 |
| 5. | వాయిదా తీర్మానపు ప్రతిపాదన మరియు తిరస్కృతి (పెట్రోలు మరియు డీజిల్ ధరల పెంపుపై) | .... | 58–62 |
| 6. | శూన్య గంట (జీరో అవర్) | ..... | 62–65 |
| 7. | సంతాప ప్రతిపాదన | ..... | 65 |
| 8. | సభ ముందు ఉంచిన పత్రములు | ..... | 65 |
| 9. | ప్రభుత్వ తీర్మానం | ..... | 65& 66 |
| 10. | ప్రకటన | ..... | 66 |
| 11. | సాధారణ బడ్జెట్‌పై చర్చ | .... | 67–92 |
| 12. | సభ వాయిదా (మ.గం. 2.06 ని.) | ..... | 92 |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**గురువారం, 17వ తేది మార్చి 2016.**

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది.**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

MR SPEAKER: Now Question Hour, Question No.2032 (61) Minister for Municipal Administration.

ప్రశ్న నెం.2032 (61)

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని వివిధ మునిసిపల్ కార్పోరేషన్లలో పారిశుధ్య సిబ్బంది కొరతగా ఉన్న విషయం వాస్తవమేనా? అయితే ఆ వివరాలేమిటి?

ఆ) అనంతపురం మునిసిపల్ కార్పోరేషన్‌లో అదనపు సిబ్బందికోసం ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి. నారాయణ) :**

అ) లేదండి.

ఆ) అనంతపురం మునిసిపల్ కార్పోరేషన్ నుండి అందిన ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్): థాంక్యూ సార్. నగరాల్లో పట్టణాల్లో ప్రధానంగా విద్యావంతులు, మేధావులు అధికారులు ఉన్నతాధికారులు ఉన్నటువంటి ఆ ప్రాంతంలో ప్రధానమైన సమస్య పారిశుధ్య లోపాలు. పారిశుధ్య లోపం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వచ్చే పరిస్థితులలో పారిశుధ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులతోపాటు, ప్రజా ప్రతినిధులతోపాటు ఇతర ప్రభుత్వ సిబ్బంది, అధికారులకు కూడా ఉండాల్సిన బాధ్యత ఉంది.

ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదు నగరం ఎంత అభివృద్ధి చేసినా, తెల్లవారుజాము లోపల వీధులలో, ప్రధాన రహదారుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల, నగారాలు, వీధులన్నీ శుభ్రంగా ఉండడం వల్ల ఆరోజు హైదరాబాదు నగరానికి మంచి పేరు వచ్చింది.

మా అనంతపురం నగరపాలక సంస్థతోపాటు మిగిలిన ప్రాంతాలలో కూడా ఎక్కడైనా పారిశుధ్య సిబ్బంది లోపముంది అన్నప్పుడు, ఆయా ప్రాంతాలలో ఉన్న నగరపాలక సంస్థలు గానీ, పురపాలక సంఘాలు గానీ సిబ్బందిని General Fund నుంచి అంటే ప్రభుత్వం నుంచి గ్రాంట్ లేకుండా మేము నియమించుకుంటామంటే ఔట్‌సోర్సింగ్ ద్వారా గానీ, ఏదో పద్ధతి ద్వారా గానీ నియమించుకోవడానికి కొంతమేరకు అనుమతిస్తే బాగుటుందని నా అభిప్రాయం. అంతే కాకుండా ఇందులో ప్రధానంగా అలసత్వానికి కారణాలు ఏమని ఆలోచిస్తే, సిబ్బంది కొరతతోపాటు గతంలో మునిసిపల్ కార్పోరేషన్‌లో ఒక ఏరియాను ఒక యూనిట్‌గా తీసుకొని Standing Committee ఉండేది. ఇప్పుడు సిటీనంతా యూనిట్‌గా తీసుకొని అందరు కార్పోరేటర్లు కలిసి ఆ Standing Committeeని ఎన్నుకోవడం మూలానా ఐదు మంది సభ్యులో పది మంది సభ్యులో వస్తే వారు నగరానికంతా ప్రాతినిథ్యం వహిస్తున్నామని చెప్పి స్థానికంగా వారు అలసత్వం వహించడం వల్ల, జవాబుదారీ తనం లేకపోవడం వల్ల అధికారుల వికేంద్రీకరణ లేకపోవడం వల్ల ఈవిధమైన ఇబ్బంది వస్తోంది. మీ ద్వారా మంత్రి గారిని ప్రభుత్వపరంగా దీనిపై చర్యలు తీసుకొని గతంలో లాగానే area wise Standing Committee ఎన్నికలలో ప్రతినిధులు తీసుకొనివచ్చే పరిస్థితి వస్తే ఒక్కొక్కరికీ ఒక్క సంవత్సరం వస్తుంది కాబట్టి వారు జవాబుదారీగా ఉంటారు.

రెండవది స్వీపింగ్ విషయం. సిబ్బంది లేనపుడు మిషనరీస్‌కు కూడా ప్రభుత్వం అనుమతిస్తే ఆ ప్రాంతంలో ఉంటే పారిశుధ్యం మెరుగు అవుతుందని నా అభిప్రాయం. థాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : దయచేసి సభ్యులు గమనించాలి. ఈవాళ ఎజెండాలో సబ్జెక్ట్స్ చాలా హెవీగా ఉన్నాయి. క్వశ్చర్ అవర్ ఒక గంటకు మించి తీసుకోడానికి లేదు, దయచేసి గమనించండి. కోఆపరేట్ చేయండి. లేకపోతే సబ్జెక్ట్స్ కట్ అయ్యే అవకాశం ఉంటుంది. దయచేసి గమనించండి. అమ్జత్ బాషా గారూ.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (కడప): అధ్యక్షా ధన్యవాదాలు. నాది కడప నియోజకవర్గం. ఇది ఒక మునిసిపల్ కార్పోరేషన్. ఇప్పుడే సభ్యులు శ్రీ వి. ప్రభాకర్ చౌదరిగారు

చెప్పినట్లుగా, ఒక నగరమంటే సానిటేషన్ చాలా ముఖ్యం. గతంలో కడప మునిసిపాలిటిగా ఉన్నప్పుడు కేవలం 6 Sq.km మాత్రమే ఉండేది. అందులో 262 మంది Regular Employees ఉండేవారు. కానీ ఈరోజు అది మునిసిపల్ కార్పోరేషన్‌గా మారింది. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దానిని కార్పోరేషన్‌గా చేశారు. ఈరోజు దాని ఏరియా164 Sq.km. ఈ ఐదారు ఏళ్ల కాలంలో సుమారుగా 60 మంది Sanitary Workers retire అయ్యారు. ఈరోజు దాకా ఒక్కరిని కూడా ప్రభుత్వపరంగా నియమించిన దాఖలాలు లేవు. సానిటేషన్స్ చాలా అస్తవ్యస్థంగా ఉన్నాయి. సానిటేషన్ వర్కర్లను పెంచాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.

డా.పి. నారాయణః అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం 9,554 మంది permanent workers, 23,964 మంది outsourcing workers ఉన్నారు. మొత్తం 33,510 మంది ఉన్నారు. మన జనాభా 1.36 కోట్లు ఉంది. మనకు కావలసింది 27,284 మంది. అంటే 6,226 మంది ఎక్కువగా ఉన్నారు. ఇంకా 5,110 మంది కావాలని వివిధ మునిసిపాలటీల నుండి అడగటం జరిగింది. తేదిః02.04.2015న 1,111 మందికి permission ఇచ్చాము. ఎందుకంటే కొన్ని మునిసిపాలిటీలలో ఎక్కువగా ఉన్నారు, కొన్ని మునిసిపాలిటీలలో తక్కువగా ఉన్నారు. అయితే outsourcing workers కాకుండా, outsourcing of work కింద ఇటీవలే తేదిః31.12.2015న ఒక జీ.ఒ. నెం.279 ఇచ్చాము. ఈ జీ.ఒ. ప్రకారం ఎవరైనా area wise outsourcing ఇచ్చుకొనే అధికారం Local Bodies కే ఇచ్చాము. దాని ప్రకారం చేసుకుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు.

MR SPEAKER: Question No.2335,(62) Minister for Labour & Employment.

ప్రశ్న నెం. 2335

సర్వశ్రీ / శ్రీమతి
విశ్వాసరాయి కళావతి,
కలమట వెంకట రమణ మూర్తి,
రాజన్న దొర పీడిక,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) 2011 సంవత్సరం నుండి విశాఖపట్టణం డివిజనులోని పాడేరు, పార్వతీపురం, సీతంపేట ఐటిడిఏలకు పర్యాటక శాఖ ద్వారా ఎస్‌టి ఉప-ప్రణాళిక నిధుల నుండి ఇప్పటివరకు చేసిన కేటాయింపుల వివరాలేమిటి ;

బి) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి ;

సి) గిరిజన ప్రాంతాలలో ఉపాధికల్పనలో భాగంగా పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా ; అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

## సమాధానం

ఎ) పాడేరు, పార్వతీపురం, సీతంపేట ఐటిడిఏలతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో గిరిజన ఉప-ప్రణాళిక అమలు నిమిత్తం పర్యాటక శాఖకు సంవత్సరం వారీగా చేసిన కేటాయింపు క్రింది విధంగా ఉంది :

| | | |
|---|---|---|
| 2010-11 | - | ఏమీలేదు. |
| 2011-12 | - | ఏమీలేదు. |
| 2012-13 | - | ఏమీలేదు. |
| 2013-14 | - | రూ. 600.00 లక్షలు. |
| 2014-15 | - | రూ. 500.36 లక్షలు. |
| 2015-16 | - | రూ.537.72 లక్షలు. |

-2-

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఆంధ్రప్రదేశ్ పర్యాటక మిషన్ స్థానిక ప్రజలకు ఉపాధిని కల్పించడంతోపాటుగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు పర్యాటకాన్ని ఒక సామాజిక ఆర్థిక సాధనంగా ఉద్దేశిస్తున్నది. గిరిజన ప్రాంతాలు విలక్షణతో వుండి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి, అలాగే, స్థానిక గిరిజనులకు ప్రయోజనాలను అందించడానికి ఇతోధిక సామర్థ్యాన్ని కలిగివున్నాయి.

బొర్రా గుహలు, టైడ, అనంతగిరి, అరకు వంటి వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కల్పన మరియు అరకు వ్యాలీలో సాహస క్రీడలను ప్రోత్సహించే విషయంలో శాఖ ప్రత్యేక శ్రద్ధ వహించింది. ఇతర పర్యాటక ప్రాజెక్టులను కూడా ప్రోత్సహించడమవుతున్నది.

గిరిజన యువత కోసం శాఖ శిక్షణ కోర్సులను చేపట్టింది. ఈ కార్యక్రమాలను 2016-17లో కూడా కొనసాగించడమవుతుంది. తద్వారా గిరిజన యువత ఉద్యోగాలను, అలాగే స్వయం ఉపాధి పథకాలను పొందడానికి దోహదపడుతుంది.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (పాలకొండ) ః ధన్యవాదాలు అధ్యక్షా. టూరిజం ద్వారా మా గిరిజనులకు 2013 సంవత్సరం వరకు ఏమీ కేటాయించలేదని మంత్రి గారు తెలియజేశారు. ఇది చాలా బాధాకరమైన విషయం. 2013-14 సంవత్సరం నుంచి ఆరు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. ముఖ్యంగా మా ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం కలుపుకొని ఒక డివిజన్ పరిధిలో ఉంది. ఈ టూరిజం శాఖకు విశాఖ డివిజన్‌కు గత రెండు సంవత్సరాలుగా నిధులు కేటాయించలేదని తెలియజేయడం జరిగింది. ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద కూడా ఎంత మొత్తం నిధులు కేటాయించారంటే జవాబు లేదు అధ్యక్షా. కేటాయిస్తే ఎంత అని చెప్పింది కూడా చాలా తక్కువ. అయితే శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఏమీ చేయలేదన్నది ప్రభుత్వం తెలియజేసింది. అయితే విశాఖపట్నం, పాడేరు, అరకు ప్రాంతాలలో కొంత చేస్తున్నామని చూపించడం జరిగింది.

**09.10AM (2)**

అయితే మా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో చారిత్రకత కలిగిన కోటలు, విశిష్టత కలిగిన దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలు బౌద్ధారామాలు, సుదీర్ఘమైన సాగర తీరమే కాకుండా పచ్చని పకృతితో నిండిన అటవీ ప్రాంతం, వన్యప్రాణులు, వనమూలికలు, ఔషధ మొక్కలు మరియు

ఏజెన్సీ ప్రాంతంగా ఉండే గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, వాయిద్యాలు నృత్యరీతులు, ప్రత్యేకమైన చిత్రలేఖనం పూర్తిస్థాయిలో ఉన్నాయి. అంతేకాకుండా ఆహ్లాదకరమైన లోయలు, జలపాతాలు, పర్వతారోహణకు, ట్రెక్కింగ్‌కు అనువైన ప్రదేశాలు, చక్కని వ్యూ పాయింట్స్, అంతేకాకుండా అరకు నుండి మక్కువ, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, బామిని, సీతంపేట, మందస కలుపుకుని పూర్తి కొండ ప్రాంతం ఉంది. కాబట్టి దీనిని హిల్ కారిడర్‌గా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ, దీని గురించి ఇంతవరకూ ఆలోచన చెయ్యకపోవడం చాలా బాధాకరం. వీటన్నిటినీ ప్రత్యేక టూర్ ప్యాకేజ్ కింద చేస్తే బాగుంటుంది. రెండు ఐ.టి.డి.ఏలు ఒకటి పార్వతీపురం, సీతంపేట పరిధిలో టూరిజం శాఖ దృష్టి పెట్టలేదు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్... కంక్లూడ్ చేయండి...

శ్రీమతి విశ్వసరాయి కళావతిః విశాఖపట్నం డివిజన్ నుంచి మా వెనుకబడిన విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలను ప్రత్యేక పర్యాటక అభివృద్ధి డివిజన్‌గా ఏర్పాటు చేసి, ఇప్పుడైనా అభివృద్ధి చెయ్యడానికి, మీద్వారా విజయనగరం జిల్లాలోని చారిత్రక కట్టడాలు, అలాగే ట్రైబల్ మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ సీతంపేటలో ట్రైబల్ బజార్, హిల్ రిసార్ట్స్, కమ్యూనిటీ బేస్డ్ టూరిజం అలాగే అనేకం ఉన్నాయి. నున్నపుగెడ్డ, కొసిమి, మెట్టిగూడ ఇలాంటివన్నీ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. ప్లీజ్ కంక్లూడ్

శ్రీమతి విశ్వసరాయి కళావతిః అధ్యక్షా, ఒక్క నిమిషం, ఐ.టి.డి.ఏ. ప్రాంతాల ద్వారా ఉపాధి కల్పించడానికి గిరిజన యువతకు పర్యాటక రంగంలో శిక్షణా కార్యక్రమాలు ప్రభుత్వమే ఒక శిక్షణా కేంద్రాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో మా శ్రీకాకుళం నుండి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించలేదు. ఒక్క ఐ.టి. కంపెనీ పెట్టాలన్న ఆలోచన చెయ్యలేదు. మా జిల్లా నుండి అన్ని వర్గాల ప్రజలు ఉపాధి కోసం వలస బాట పడుతున్నారు. ముఖ్యంగా మా గిరిజనులు అమాయకులు. రెండు సంవత్సరాల నుంచి గిరిజనులు వలసబాట పడుతున్నప్పటికీ ఉద్యానవన పంటలు, హుద్‌హుద్ తుపానులో ఇంతవరకూ నష్ట పరిహారం చెల్లించలేదు. అలాగే రుణమాఫీ కూడా వర్తించలేదు. అలాగే కరవు మండలాలు ప్రకటించారు కాని ఇప్పటికీ కూడా ఈ సహాయం అందలేదు. అలాగే ఎంతోమంది నిరుద్యోగ యువత ఖాళీగా ఉన్నారు. ఇంజనీరింగ్ చదివిన వాళ్లు 67మంది ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. ప్లీజ్ కంక్లూడ్

శ్రీమతి విశ్వసరాయి కళావతిః ముఖ్యంగా మా గిరిజనుల జీవనవిధానం కూడా బయటికి తెలియాల్సిన అవకాశం ఉంది కాబట్టి మీరు తక్షణమే ప్రతీ సంవత్సరం టూరిజం నుంచి నిధులు కేటాయించమని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. రాజన్న దొరగారూ..

శ్రీ పీడిక రాజన్నదొర (సాలూరు)ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్టు ఈ టూరిజంకి సంబంధించి విజయనగరం, శ్రీకాకుళం రెండు జిల్లాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. తమకు తెలుసు వసంతాలు విరబూసే వనాలు, అడవులు అలాగే ప్రకృతి పరవశించే వాగులు, వంకలు, సెలయేర్లు, జలపాతాలు సహజ గుట్టలు, మెట్టలు, గుహలు. అదేవిధంగా అబ్బురపరిచే మా ఆచారాలు, పద్ధతులు, వ్యవహారాలు, ఆకట్టుకునే గిరిజన సాంప్రదాయాలు. ఈ ఒక్కటి దృష్టి పెడితే చాలు, కావలసినంతమంది గిరిజనులకు ఉపాధి కలుగజేయవచ్చు. అందుకని నేను ఈరోజు ఎక్కువగా చెప్పదలుచుకోలేదు. తమ ద్వారా కొన్ని సప్లమెంటరీ ప్రశ్నలు మాత్రమే గౌరవ మంత్రిగారికి అడుగుతున్నాను.

1. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఎంతమంది గిరిజన నిరుద్యోగులకు పర్యాటక రంగంలో ఉద్యోగాలు కల్పించారు? ఆ వివరాలను జిల్లాల వారీగా తెలుపగలరు.

2. అదేవిధంగా విజయనగరం, శ్రీకాకుళం మరియు విశాఖపట్నం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలోని కొత్తగా పర్యాటక కేంద్రాలు ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలేవి?

3. అలాగే ప్రసిద్ధి చెందిన గిరిజన పర్యాటక కేంద్రం అరకు మరియు బొర్రగుహలు అనుసరించి ఉన్న సాలూరు నియోజకవర్గంలోని ఆంద్రజలపాతం, అలాగే పెద్దగడి జలపాతం మీద కొత్తగా పర్యటక కేంద్రం ఏర్పాటుకి తీసుకున్న చర్యలేమిటి?

4. కొత్తగా గిరిజన ప్రాంతాలలోని పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం వలన మరియు అభివృద్ధి చెయ్యడం వలన ఎంతమంది గిరిజనులకు ఉపాధి మరియు ఉద్యోగాలు కలుగజేస్తున్నారు?

అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (పోలవరం)ః గౌరవసభాపతి గారూ. నా పోలవరం నియోజక వర్గంలో ఈ గిరిజన ప్రాంతంలో పట్టిసీమ దేవాలయం, అలాగే పాపికొండలు ఉన్నాయి. అనేకమంది పర్యాటకులు నిరంతరం పాపికొండలు ప్రాంతానికి వస్తుంటారు. అయితే ఈ ఐ.టి.డి.ఏ. ద్వారా ఒకే ఒక్క బోట్ ఇవ్వడం జరిగింది. దాని ద్వారా గిరిజనులు ఉపాధి పొందుతున్నారు. ఈ పర్యాటక రంగానికి ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా గిరిజనులకు అధికమొత్తంలో ఈ పర్యాటక రంగానికి ఉపయోగిస్తే బాగుంటుంది. కాని రిసార్ట్స్ కూడా ప్రైవేటు వ్యక్తులు నడుపుతున్నారు. మనం గనుక గిరిజనులని రిసార్ట్స్ విషయంలో ప్రోత్సహించగలిగితే గిరిజనులకు మంచి ఉపాధి లభిస్తుంది. కాబట్టి ప్రభుత్వం దీనికి తగ్గ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఈశ్వరి గారూ..

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఇక్కడ పాడేరు, అరకు ఏవైతే పర్యాటక రంగానికి అభివృద్ధి కేంద్రాలుగా ఉన్నాయో, ఈరోజున చూస్తే అరకుని ఒక 'ఊటీ'గా కూడా చెబుతుంటారు. ముఖ్యంగా లంబసింగి ఈరోజు ప్రపంచవ్యాప్తంగా జీరో డిగ్రీ ఉష్ణోగ్రత ఉన్నటువంటి అత్యంత చలి ప్రదేశమని తెలుస్తోంది. కానీ ఇప్పటివరకూ అక్కడ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు లేవు. పర్యాటక రంగంలో అసలు ముఖ్యంగా రోడ్లు లేవు. ఈరోజు దిగువ ప్రాంతాలనుంచి ఎవరైనా ఎగువ ప్రాంతానికి చూడడానికి వస్తే ఎక్కడా కూడా మెయిన్ రోడ్స్ బాగుండడం లేదు. అక్కడ తాగునీరు చాలా సమస్యగా ఉంది. ఇకపోతే ఇక్కడ గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నామని మంత్రివర్యులు చెప్పారు. మీ ద్వారా మంత్రివర్యులకి విన్నవించుకుంటున్నాను. ఇక్కడ ఏం జరుగుతుందంటే పర్యాటక రంగం అని చెప్పినా మా గిరిజనులకు ఎక్కువగా అక్కడ అవకాశాలు దొరకడం లేదు. ఏదైనా క్లాస్-4 అలాంటి ఉద్యోగాలు తప్పించి కనీసం మేనేజర్ కానీ అలాంటి పోస్టులు ఏమీ ఉండడం లేదు. పైగా రిసార్ట్స్ కూడా అక్కడ అంతా కూడా బినామీలు ఎక్కువ వచ్చి అభివృద్ధి చెందుతున్నారు కానీ గిరిజనులు అయితే అభివృద్ధి చెందడం లేదు. ఖచ్చితంగా ఏదైతే పచ్చని చెట్లు, లోయలతో ఉన్నటువంటి మా గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి ఈ పర్యాటక ప్రాంతాన్ని ఈరోజు విడిపోయిన రాష్ట్రంలో ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలోనే మనకు అత్యంత ప్రకృతి అందాలను చూసే ప్రదేశాలు కనుక ఖచ్చితంగా ప్రభుత్వం వారు పర్యాటక రంగానికి ఇంకా ఎక్కువ నిధులని ఇచ్చి అభివృద్ధి చెయ్యాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజుగారూ..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్తు)ః అధ్యక్షా, మన ఆంధ్రరాష్ట్రం మంచిగా, ఆర్థికపరంగా అభివృద్ధి చెందడానికి పర్యాటక రంగం చాలా దోహదపడుతుంది. గతంలో కూడా

చెప్పడం జరిగింది. ఇప్పటికీ కూడా తొట్లకొండ, బావికొండలో కనీసం బాత్‌రూమ్స్ కూడా కట్టలేదు. ఇది ఎన్నిసార్లు చెప్పినా కూడా అవడం లేదు. అట్లాగే అరకు, లంబసింగి బ్రహ్మాండంగా డెవలప్ చెయ్యాలి. మనం ఏమి చెయ్యాలంటే గవర్నమెంటే బిల్డింగ్స్, హోటల్స్ కట్టి దానిని మేనేజ్ చెయ్యడానికి ప్రైవేటు వ్యక్తులకి కనుక ఇస్తే అప్పుడు బాగుంటుంది. ఎందుకంటే ఆర్థికపరంగా viability లేనికారణంగా ప్రైవేటు వ్యక్తులు రావడం లేదు. దీనిమీద ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ః రైట్, మినిష్టరు గారూ..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, సభ్యులు చాలామంది చాలా విషయాలు ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌కి టూరిజం అనేది ఒక వరం. అన్నీ అవకాశాలు ఉన్నాయి. దానిమీద ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి దృష్టి పెట్టింది. ఈరోజు ఏదైతే మనకి ఎస్టీ సబ్‌ప్లాన్ ఉందో, సబ్‌ప్లాన్‌లో టూరిజంకి ఎంత ఖర్చు పెట్టారు? ఎక్కడెక్కడ ఏమి చేశారనేది క్వశ్చన్ వేశారు. చాలామంది టూరిజం మొత్తం అడిగారు. ఈరోజు ట్రైబల్ ఏరియాలో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక టూరిజం ట్రైబల్ సర్క్యూట్‌ని ఒకటి ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమించాం. నియమించి ఏవైతే మనకి ఐ.టి.డి.ఏలు ఉన్నాయో పి.ఓ.లు అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి మీ ట్రైబల్ ఏరియాలో ఎక్కడెక్కడ టూరిజంని అభివృద్ధి చెయ్యడానికి అవకాశాలు ఉంటాయో ఆ సమాచారమంతా తెప్పించుకుని ఇప్పటికే చాలా కార్యక్రమాలు చేశాం. ఈరోజు చాలామంది సభ్యులు అడిగారు. మనకి పాడేరు, చింతపల్లిలో సుమారుగా రూ.300లక్షలతో సాంక్షన్ కూడా ఇచ్చాం. ఒక పది కాటేజ్‌లు పాడేరులోనూ, ఒక పది కాటేజ్‌లు చింతపల్లిలోనూ కట్టించాలని డబ్బులు కూడా మంజూరు చేశాం. అక్కడ సైట్ ప్రాబ్లమ్ కొంత ఉంది. గౌరవ శాసనసభ్యులు ఇక్కడే ఉన్నారు. మీరు కూడా కొంచెం ఇంటరెస్ట్ తీసుకుని సైట్ ప్రాబ్లమ్ క్లియర్ చేస్తే తొందరగా అక్కడ రూ.300లక్షలు ఖర్చుపెట్టి ఇరవై కాటేజ్‌లు కట్టడానికి అవకాశాలు ఉంటాయి. అదేవిధంగా మొన్న వచ్చినటువంటి హుద్‌హుద్ తుపానులో చాలావరకూ నష్టం జరిగింది. దానికి కూడా రూ.17కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అక్కడ మంజూరు చేసింది. ఏదైతే అరకు ఉందో అదేవిధంగా బొర్రా గుహలు కానీ పైడా కానీ అనంతగిరి కానీ, అరకు కానీ ఇవన్నీ కూడా రూ.17కోట్లు కేటాయించాం. ఈరోజు పనులన్నీ కూడా ప్రారంభమవుతున్నాయి. అదేవిధంగా ఏదైతే మనకి ఎకో-టూరిజం, రంపచోడవరంలో ఒక ఎకో-టూరిజం ప్రాజెక్టు కూడా మనం మంజూరు చేశాం.

**9.20am (3)**

మనం రంపచోడవరంలో Eco tourism ప్రాజెక్టును కూడా మంజూరు చేశాం. 82.48లక్షల రూపాయలతో ఒక 11 ఐటెమ్స్ తీసుకున్నాం. ఫెసిలిటేషన్ సెంటర్ గానీ మిగతా కాటేజ్‌లన్నీ కూడా తీసుకొని, టెండర్లు కూడా పిలిచాం. వర్క్ అంతా కూడా ఫైనల్ స్టేజ్‌లో ఉంది. దీనితోపాటు లంబసింగి మన రాష్ట్రానికి అది ఒక వరం లాంటిది. ముఖ్యమంత్రి గారు దాని మీద ఒక ప్రత్యేకమైన దృష్టి పెట్టి లంబసింగిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాలని 14 కోట్ల రూపాయలు ఒక్క లంబసింగికే ఈరోజు కేటాయించాం. మొదటి ఫేఫేజ్‌లో 8 కోట్ల రూపాయలు రిలీజు చేశాం. 30 రూములతో కాటేజీలన్నీ కూడా అక్కడ కన్‌స్ట్రక్షన్స్ అవుతున్నాయి. రెస్టారెంట్‌కు కూడా ఎక్కువ తోడ్పడుతున్నాం. దీనితోపాటుగా రాళ్లపల్లిలో కూడా సుమారు 10 కోట్ల 55 లక్షల రూపాయలతో ఈరోజు 25 రూములతో కాటేజ్‌లు, రెస్టారెంట్‌లు మంజూరు చేశాం. ఈరోజు మొదటి విడతగా ఆరున్నర కోట్లు మంజూరు చేశాం.

అదేవిధంగా మారేడుమిల్లి విషయానికొస్తే ఇదొక బెస్ట్ ప్లేస్. ఇక్కడ శీతాకాలంలో మైనస్ డిగ్రీలకు కూడా వెళ్ళే పరిస్థితి ఉంది. చాలా మంది పర్యాటకులు ఈ మధ్య కాలంలో అక్కడకు వెళ్లడం వలన కనీస వసతి సౌకర్యాలు లేక చాలా బాధ పడుతుంటే, దానికి కూడా సుమారు ఏడున్నర కోట్ల రూపాయలు మంజూరు చేశాం. 4 కోట్ల రూపాయలు రిలీజు చేశాం.

(వైఎస్సార్ సీపీ పార్టీ నుంచి శ్రీ కిడారి సర్వేశ్వర రావు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు)

ఒక ఇరవై కాటేజ్‌లు కట్టడానికి కూడా ప్రయత్నం చేస్తున్నాం. అదేవిధంగా, కొంత మంది శాసనసభ్యులు దీని వలన ఏమి ఉపాధి వస్తుందని అడిగారు. నిజంగానే, ఒక్కప్పుడు దాని మీద దృష్టి పెట్టలేదు. మేము వచ్చిన తరువాత ఈరోజు ఏవైతే ట్రైబల్ ఏరియాలో టూరిజాన్ని డెవలప్ చేస్తున్నాం.

(ఆ సందర్భంలో శ్రీమతి విశ్వసరాయి కళావతి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు)

ఆ టూరిజానికి కావలసిన ఉద్యోగాలన్నీ కూడా ట్రైబల్ యువతీ, యువకులకే ఇస్తున్నాం. ఒకవేళ వాళ్లలో స్కిల్స్ లేకపోతే, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టి వారికి స్కిల్స్ నేర్పిస్తున్నాం. మీ ప్రాంతాల్లో 80 శాతం నుంచి 90 శాతం వరకు ట్రైబల్స్ ఉన్నారు. ఒకవేళ, అటువంటి పరిస్థితి లేకపోతే మాదృష్టికి తీసుకురండి. మీ ఏరియాల్లో యూత్‌ని మీరు ఎక్కువగా ఇన్వాల్వ్ చేయాలి. యూత్‌ని మోటివేట్ చేయాలి. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో మీరు తప్పనిసరిగా చేర్పిస్తే ఎవ్వరికీ ఎటువంటి అనుమానం లేకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో మొత్తం ఉద్యోగాలను ట్రైబల్స్‌కే (యువతీ, యువకులకు) ఇవ్వడానికి పూర్తిగా ప్రయత్నం చేస్తాం. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం... ఈ రెండు జిల్లాల్లో టూరిజం కొంత వెనుకబడి ఉంది. ఈ మధ్య కాలంలో ఐటిడిఎకు ఆదేశాలు

ఇచ్చాం. ఇప్పుడే గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి విశ్వసరాయి కళావతి గారు అడిగారు. వారి నియోజకవర్గమైన సీతంపేట మండలంలో ఒక జలపాతం ఉందని మొన్న మాకు చెబితే, జిల్లాకు కేటాయించిన టూరిజం నిధుల నుంచి 32లక్షల రూపాయలు మంజూరు చేసి, ట్రైబల్ వెల్ఫేర్‌కు అప్పజెప్పాం. అవి టెండర్లు కూడా పిలిచి, పనులు ఈరోజు ప్రారంభిస్తున్నారు.

దయయుంచి మీ ప్రాంతాల్లో టూరిజంను డెవలప్ చేయడానికి అవకాశాలు ఏమున్నా సరే ఈరోజు మాకు చెప్పండి. టూరిజంని మనం ఉపయోగించుకోవాలి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ అభివృద్ధి చేయగలం. టూరిజంలో వచ్చినటువంటి ఉపాధి అవకాశాలు, ఇంకా ఏ డిపార్ట్‌మెంట్‌లో గానీ ఏవిషయంలో కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈరోజు ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో టూరిజాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. తప్పనిసరిగా ఈ రాష్ట్రాన్ని ఒక టూరిజం హబ్‌గా తయారు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దానికి మీరందరూ కూడా సహకరించి, సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(వైఎస్సార్ పార్టీ నుంచి శ్రీ కిడారి సర్వేశ్వర రావు, శ్రీమతి విశ్వాసరాయి కళావతి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి తదితరులు లేచి నుంచోని తమ అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

శ్రీ కిడారి సర్వేశ్వర రావు (అరకు వ్యాలీ): ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రిగారు టూరిజం ద్వారా గిరిజన యువతకు అన్ని అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. నాక్వశ్చన్ ఏమిటంటే, ఈ రెండు సంవత్సరాల్లో ఎంత మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు? ఏ ఏ కేడర్‌లో ఉపాధి కల్పించారు? ఎక్కడెక్కడ కాటేజ్‌లు కట్టుకోవడానికి గిరిజన యువతకు లోన్స్ ద్వారా ఉపాధి కల్పించారనేది నా క్వశ్చన్ ? అయితే టూరిజం ద్వారా ఆంధ్రా ఊటీగా పేరు గాంచిన అరకు వ్యాలీకి ఈ రెండు సంవత్సరాల్లో 17కోట్ల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. కానీ, ఒక పునాది గానీ, చిన్న పని గానీ జరగలేదు. ఏ రకంగా అక్కడ ఉపాధి కల్గించారని అడుగుతున్నాను. జీవో నెం. 3 ఉన్నప్పటికీ మైదాన ప్రాంతం నుండి వర్కర్లు కాని స్వీపర్స్ గానీ అవి కూడా గిరిజన యువతకు ఇచ్చే చిన్న చిన్న ఉద్యోగాలు గానీ మైదాన ప్రాంతం నుండి తీసుకువచ్చే పరిస్థితి ఉంది. జీవో నెం3 ప్రకారంగా గిరిజన యువతకే అక్కడ మనం ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి పరిస్థితుల్లో, గిరిజన యువతకు ఎటువంటి ఉపాధి కూడా కల్పించకుండా మనం అక్కడ ఉపాధి కల్పిస్తున్నామని చెప్పడం చాలా అన్యాయం. (మైకు కట్ చేయబడింది). (మైకు లేకుండా) ఒక్కనిమిషం సార్.. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ వేస్తే ఖచ్చితంగా ఉపాధి కల్గించడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

(ఆ సందర్భంలో శ్రీమతి విశ్వసరాయి కళావతి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు)

మీరు (శ్రీమతి విశ్వాసరాయి కళావతిని ఉద్దేశించి), అన్ని డిటైయిల్స్ మాట్లాడారమ్మా.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, ఈరోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదైతే ట్రైబల్ ఏరియాలో టూరిజం కార్పొరేషన్ ద్వారా కార్యక్రమాలు జరుగుతున్నాయో 80 శాతం ట్రైబల్ యువతీ, యువతులకు ఉద్యోగాలు ఇచ్చాం. నేను ఒకటి అడగుతున్నాను. మీ ప్రాంతంలో, అరకులో కాటేజ్‌లు చాలా ఉన్నాయి. ఈరోజు చాలా మంది శాసనసభ్యులు వెళుతున్నారు. ఎక్కువ మంది గిరిజనులే ఉన్నారు. అయితే, ఇక నుంచి ఏ ఒక్కరికీ అవకాశం లేకుండా ఈరోజు స్కిల్స్ లేవని కొంత మందికి ఉద్యోగాలు రావడం లేదు. అందుకే అరకులో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టి, అక్కడ కావలసిన ఉద్యోగాలన్నింటికి స్కిల్స్ ఇచ్చి, ట్రైబల్స్‌కే పూర్తి స్థాయిలో ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చాం. ఆ రకంగా జరుగుతుంది. అరకులో కూడా 17 కోట్ల రూపాయలతో మొత్తం అన్ని కూడా తయారు చేశాం. పనులన్నీ కూడా ప్రారంభం అయినాయి. పూర్తి స్థాయిలో కార్యక్రమాలని చేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో వైఎస్సార్ పార్టీ నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఇటువంటి సమస్యలన్నింటికీ పరిష్కారమే సార్, Tribes Advisory Committee అనేది. Tribes Advisory Committee అనేది Schedule-V ప్రకారం it is a Constitutional Right. దానిలో three fourth of the members are Tribal Legislators. అంటే, మూడు భాగాలు ట్రైబల్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఉంటారు కాబట్టి, రాష్ట్రంలో 7 Tribal Constituencies ఉంటే, అందులో ఆరు నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారు కాబట్టి, Tribes Advisory Committee constitute చేయడం లేదు. Schedule-V ప్రకారం Tribes Advisory Committee constitute చేస్తే, ఈ సమస్యలన్నింటికే అదే పరిష్కారం చెప్తుంది. (చప్పట్లు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, నేను టూరిజంజీ సంబంధించిన సమాధానం ఈరోజు చెప్పాను. అడ్వైజరీ కమిటీకి సంబంధించి సభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రిగారికితెలియజేస్తాను. అంటే, నేను ఈమధ్య కాలంలో విన్నాను, టూరిజం కమిటీ వేయలేదని. అది ప్రాసెస్‌లో ఉంది. తప్పనిసరిగా జరుగుతుంది. అయితే, టూరిజం గురించిన పూర్తి వివరాలు నా దగ్గర లేవు. తప్పనిసరిగా ప్రతిపక్ష నాయకుడు గారు చెప్పిన విషయాన్ని ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గారి దృష్టిలో పెట్టి, పరిష్కరిస్తాం.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పటికి రెండేళ్ళు అయిపోయింది. Schdule-V ప్రకారం అది Constitutional Right. రెండేళ్ళు అయిపోయిన తరువాత మేము ప్రాధేయపడే పరిస్థితుల్లో ఉన్నామంటే, వ్యవస్థను ఎంతటి దారుణంగా నడుపుతున్నారో అర్థం చేసుకోమని కోరుతున్నాను. అది Constitutional Right. మీరు ముఖ్యమంత్రి అయ్యి రెండేళ్ళు అయిపోయింది. రెండేళ్ళు అయిపోయిన తరువాత కూడా పని జరగడం లేదు. Tribes Advisory Committee constitute చేయడం లేదు. ఇది breach of Constitution.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా, Tribes Advisory Committee వేయలేదన్న కారణంగా ఎక్కడా అభివృద్ధి ఆగలేదు.

(ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలచే సభకు అంతరాయం)

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పూర్తి స్థాయిలో అమలు చేసి అభివృద్ధి చేస్తున్నాం. సభ్యులు చెప్పిన విషయం నేను ఇప్పుడే చెప్పాను. గత రెండు పర్యాయాలు ఈ విషయం కూడా సభలో చర్చకు వచ్చింది. అది ప్రాసెస్‌లో ఉంది. తప్పనిసరిగా వీలైనంత తొందరగా ఆ కమిటీ కూడా వేస్తామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Q.No.2128 (63) postponed at the request of the member. Q.No.2292, Minister for Social Welfare.

ప్రశ్న నెం.2292

శ్రీ గుమ్మనూర్ జయరాం,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ & సాధికారత మరియు గిరిజన సంక్షేమ & సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ఆలూరు నియోజకవర్గంలోని బి.సి. మరియు ఎస్.సి. వసతి గృహాల్లో తగిన మౌలిక సదుపాయాలు లేవన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) అయితే, సదరు వసతి గృహాల్లో సదరు సౌకర్యాలను సమకూర్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

సి) ఎప్పటిలోగా మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో సమకూర్చడమవుతుంది.

<u>సమాధానం</u>

ఎ) ఆలూరు నియోజక వర్గంలోని ఎస్.సి హాస్టళ్ళన్నీ మౌలిక సదుపాయాలను కలిగి వున్నాయి. బి.సి. సంక్షేమ హాస్టళ్ళకు సంబంధించి, ప్రభుత్వ భవనాలలో ఉన్న 5 హాస్టళ్ళలో ఆవశ్యక మౌలిక సదుపాయాలు ఉన్నాయి. మిగిలిన 4 హాస్టళ్ళలో, 2 హాస్టళ్ళు ప్రైవేటు భవనాలలో, 2 హాస్టళ్ళు అద్దె రహిత భవనాలలో ఉన్నాయి.

బి) ఎస్.సి. హాస్టళ్ళకు సంబంధించి, ఎస్.సి. హాస్టళ్ళకు మౌలిక సదుపాయాలను కల్పించడం ఒక నిరంతర ప్రక్రియగా ఉన్నందున, మౌలిక సదుపాయాలు అవసరమైన చోట సత్వరమే ఆ సౌకర్యాలను సమకూర్చడానికి చర్య తీసుకోవడమవుతున్నది.

-2-

ప్రైవేటు / అద్దె రహిత భవనాలలో నిర్వహిస్తున్నట్టి (4) బి.సి. సంక్షేమ హాస్టళ్ళకు సంబంధించి, ప్రైవేటు భవనాలను నివాస ప్రయోజనం కోసం నిర్మించినందున అక్కడ సౌకర్యాలు మంచిగా లేవు. ఇందు నిమిత్తం అన్ని సౌకర్యాలు గల తగిన ప్రైవేటు భవనాలను గుర్తించి, వాటిని 2016, జూన్ లోపల అక్కడకు మార్చాలని ప్రతిపాదించడమయింది.

సి) ఇది ఒక నిరంతర ప్రక్రియ అయినందున, జిల్లా నుండి ప్రతిపాదనలు అందినపుడల్లా చర్య తీసుకోవడమవుతున్నది.

ఆవశ్యక మౌలిక సదుపాయాలు లేనట్టి 4 బి.సి. సంక్షేమ హాస్టళ్ళకు 2016, జూన్ నాటికి మౌలిక సదుపాయాలు సమకూర్చడమవుతుంది.

**ఉ.9.30 (4)**

శ్రీ గుమ్మనూరు జయరాం (ఆలూరు)ః అధ్యక్షా, మా ఆలూరు నియోజకవర్గంలో ఎస్సీలు, బీసీలు దాదాపు 80 శాతమున్నారు. మొత్తం 18 హాస్టళ్లుండగా అందులో పది ఎస్సీ హాస్టళ్లు మిగిలిన ఎనిమిది బీసీ హాస్టళ్లున్నాయి. ఎనిమిది బీసీ హాస్టళ్లలో మూడు మాత్రమే ప్రభుత్వ భవనాల్లో కొనసాగుతున్నాయి అయితే నాలుగు అని మంత్రి గారు చెబుతున్నారు. మూడు ప్రభుత్వ భవనాల్లోనూ, మిగిలిన ఐదు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. అక్కడి హాస్టళ్లకు త్రాగునీటి సౌకర్యం కాని ప్రహరీ గోడలు కాని లేని పరిస్థితి ఉంది. విద్యకు మనం ఎంతో ప్రాధాన్యమిస్తున్నామని చెబుతున్నా నా నియోజకవర్గంలో విద్యాసౌకర్యాలను ఏమాత్రం చేయలేదని నేను తెలియజేస్తున్నాను. పది ఎస్సీ హాస్టళ్లకు గాను తొమ్మిది హాస్టళ్లు ప్రభుత్వ భవనాలలో కొనసాగుతున్నప్పటికీ వాటిల్లో ఏ మాత్రం సౌకర్యాలు లేవు.

అదేవిధంగా ఎస్సీ, బీసీ హాస్టళ్లలోని విద్యార్థులకు భోజనాలకు సన్నబియ్యం సరఫరా చేయాలని నేను కోరుతున్నాను. బాలికల హాస్టళ్లలో సరియైన బాత్‌రూములు, మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులెదుర్కొంటున్నారు. నా నియోజకవర్గంలోని బాలికల, మరియు బాలుర హాస్టళ్లలో ఉన్న సమస్యల మీద మంత్రిగారు దృష్టి సారించి నా నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ముస్తాఫా షేక్ (గుంటూరు తూర్పు)ః అధ్యక్షా, తమరికి ముందుగా ధన్యవాదాలు  తెలియజేస్తున్నాను. గుంటూరు నగరంలో బీసీ హాస్టల్‌ను ప్రస్తుతం మైనారిటీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం ఏడు ఎకరాల 40 సెంట్ల భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అయితే 2004లో దీని నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు కానీ, ఇప్పటివరకు శాశ్వత భవన నిర్మాణం జరగలేదు. దానితో అక్కడ విద్యార్థులు అనేక ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఆల్‌రెడీ అక్కడ  ప్రభుత్వ భూమి అందుబాటులో  ఉన్నందువల్ల  అవసరమైన మేరకు భవన నిర్మాణాలు చేపట్టి విద్యార్థులెదుర్కొంటున్న సమస్యల నుంచి వాళ్లను విముక్తుల్ని చేయాలని మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

( ఆ  సందర్భంగా వైసీపీ సభ్యురాలు శ్రీమతి వంతల  రాజేశ్వరి తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని స్పీకర్‌ను పదే పదే అభ్యర్థించసాగారు. కొత్త  సభ్యురాలు సార్..... అవకాశమివ్వండి సార్....  అని వైసీపీ సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.)

మిస్టర్ స్పీకర్ః  కూర్చోమ్మా......  మినిస్టర్ గారూ....

శ్రీరావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, ఆలూరు నియోజకవర్గంలోని హాస్టల్స్‌కు సంబంధించి హాలహర్వి మండలంలోని కొక్కెరచేడు గ్రామపంచాయతీ హాస్టల్‌కు రిపేర్ల నిమిత్తం రూ.8 లక్షల గ్రాంట్ మంజూరు చేయడం జరిగింది. అదే నియోజకవర్గంలోని చిప్పగిరి గ్రామంలోని హాస్టల్ టాయిలెట్స్ రిపేర్ల కోసం నిధులు మంజూరు చేయడం జరిగింది. ప్రతి జిల్లాలోను అత్యవసర పనుల కోసం అనగా టాయిలెట్స్, బాత్‌రూమ్స్, డ్రెయినేజ్  తదితర వాటి రిపేర్ల నిమిత్తం రూ.20,000 నిధులు వారి దగ్గర ఉంటాయి కాబట్టి అలాంటి సమస్యలొచ్చినప్పుడు వారే వెంటనే  తగిన చర్యలు తీసుకోవచ్చు.  రాష్ట్రవ్యాప్తంగా  ఎన్ని హాస్టళ్లు ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి, ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయి, ఎక్కడెక్కడ ఏయే సమస్యలున్నాయి అన్న విషయాలను మొత్తం నేను ఇప్పుడు మానిటర్ చేస్తున్నాను. మొత్తం రూ.109 కోట్ల  హాస్టల్ బడ్జెట్‌కు గాను  రిపేర్ల కోసం రూ. 10 కోట్లు మంజూరు చేయడం జరిగింది.  ప్రస్తుతమున్న హాస్టళ్లనన్నిటినీ దశలవారీగా రెసిడెన్సియల్ స్కూళ్లుగా మార్చాలని మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఉత్తమమైన, నాణ్యమైన కంప్యూటర్ విద్యను, డిజిటల్ విద్యను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు ఈ రెసిడెన్సియల్ స్కూళ్లలో అందించాలన్నది మన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయం .  దీని కోసం ఒక యజ్ఞం లాంటి కసరత్తు జరుగుతున్నది.  ఈ ప్రక్రియలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులందరూ  భాగస్వాములై ఈ రెసిడెన్సియల్ స్కూళ్ల విధానాన్ని పెద్ద యెత్తున ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ, అందరూ కలిసి రావాలని పిలుపునిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్ 2331 మినిస్టర్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్...

ప్రశ్న నెం.2331 (65)

శ్రీ బోడె ప్రసాద్,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ & పారిశుద్ధ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో పనిచేస్తున్న నిర్మితి కేంద్రాల వివరాలేమిటి ;

బి) శిక్షణ పొందుతున్న వ్యక్తుల సంఖ్యతోపాటు సదరు కేంద్రాలలో ఇస్తున్న శిక్షణకు సంబంధించిన పనుల తరహా ఏమిటి ;

సి) నిర్మితి కేంద్రాలను సరిఅయిన రీతిలో వినియోగించుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లేమిటి?

శ్రీమతి కిమిడి మృణాళిని (గృహనిర్మాణ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి)

సమాధానం

ఎ) రాష్ట్రంలో 49 నిర్మితి కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది.

బి) ప్రస్తుతం, ఎటువంటి శిక్షణను ఇవ్వడం లేదు. ఈ నిర్మితి కేంద్రాలను భవన నిర్మాణ అంశాలను ఉత్పత్తి చేయడానికి వినియోగించడమవుతున్నది.

సి) గ్రామీణ ప్రాంతాలకు ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం మరియు పట్టణ ప్రాంతాలకు అందరికి గృహ నిర్మాణ కార్యక్రమాన్ని మంజూరు చేసిన దృష్ట్యా, స్వయం సహాయక బృందాలు మరియు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానం ద్వారా నిర్మితి కేంద్రాలను బలోపేతం చేసి తద్వారా భవన నిర్మాణ అంశాల ఉత్పత్తిని పెంచేందుకు ప్రణాళికను రూపొందించడమయింది.

శ్రీ బోడే ప్రసాద్ (పెనమలూరు)ః అధ్యక్షా, భవన నిర్మాణ కార్యక్రమమనేది భవిష్యత్తులో అతిపెద్ద ఉపాధినిచ్చే కార్యక్రమంగా రూపొందబోతున్నది. గతంలో చూసుకుంటే హైదరాబాదులో పెద్దయెత్తున నిర్మాణాలు జరిగాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో చూసుకుంటే శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి వలసలు వచ్చి ఇక్కడే స్థిరపడిపోయిన భవన నిర్మాణ కార్మికులు చాలామంది ఉన్నారు. మన రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో హైరేంజ్డ్ బిల్డింగ్స్ కూడా రాబోతున్నాయి. నిర్మాణ రంగం పెద్ద ఉపాధి రంగం

కాబోతోంది. అయితే ఈ రోజు పెద్దయెత్తున మనకు భవన నిర్మాణ కార్మికుల అవసరం ఏర్పడబోతున్నది. గతంలో హైదరాబాదులో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నేషనల్ అకాడమీ ఫార్ కన్‌స్ట్రక్షన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది భవన నిర్మాణ కార్మికుల కార్మికుల వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికి శిక్షణనిచ్చారు. గతంలో రెండు మండలాలకొక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. ఇప్పుడు కూడా మన రాష్ట్రంలో అలాంటి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసే ఉద్దేశమేమైనా ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**ఉ.9.40 (5)**

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియజేసినట్లుగా ఇదొక మంచి కార్యక్రమం. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలనుంచి ఎంతో మంది ఉపాధి కోసం రోజూ పట్టణ ప్రాంతాలకు ఎక్కువగా నిర్మాణపనులకోసం వస్తున్నారు. అందుకని ఇపుడు మన ప్రభుత్వం దీనిని గ్రామస్థాయిలోకి కొత్త టెక్నాలజీని తీసుకెళ్లడంవలన అక్కడే శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మొట్టమొదటగా మహిళా స్వయం సహాయక బృందాలకు ఇటుకల తయారీ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలియజేస్తున్నాను. ప్రిఫ్యాబ్రికేడెట్ కండిషన్స్ లాంటి అనేకమైన కార్యక్రమాలను ఇందులో తయారుచేయడం జరుగుతుంది. ఉదాహరణకు ఈ రోజు మనం తయారుచేస్తున్న ఆర్‌సిసి డోర్‌ఫ్రేమ్స్, విండో ఫ్రేమ్స్, లింటెల్స్, రాయలసీమలో వినియోగించే ర్యాఫ్టర్స్ గానీ ప్లాంక్స్, సిమెంట్ ప్యానెల్స్ తయారీలో వీరికి శిక్షణ ఇవ్వడంవలన కొత్త టెక్నాలజీకి అవకాశం ఉంటుంది. శిక్షణా అకాడమీలను ప్రభుత్వం ఏమైనా ప్రతిపాదిస్తున్నదా అని గౌరవసభ్యులు అడిగారు. మూడు శిక్షణ అకాడమీలను ప్రతిపాదించడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెం.2371, పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు.

ప్రశ్న నెం.2371
శ్రీ ఎక్కలదేవి ఐసయ్య, ఎమ్మెల్యే.

గౌ. పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) పశ్చిమ గోదావరి మరియు కర్నూలు జిల్లాల్లో వేలాది మంది కుక్కల దాడులకు గురైన విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఆ) కృష్ణా జిల్లాలోని వేములపల్లిలో ఇటీవల 4 సంవత్సరాల పసిబిడ్డను కుక్కలు చంపి, తిన్న విషయం ప్రభుత్వానికి తెలుసా, అయితే, ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఇ) వీధి కుక్కలు మరియు పిచ్చి కుక్కల బెడదను నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చర్యలను చేపట్టిందా?

**పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ) ః**

అ) అవునండీ.

ఆ) అవునండీ. కృష్ణా జిల్లా కంచికచర్ల మండలంలోని వేములపల్లి గ్రామ పంచాయతీలో 28.01.2016న ఈ సంఘటన జరిగింది.

ఇ) అవునండీ. వీధి కుక్కల దాడులు మరియు కుక్క కాట్లనుంచి ప్రజలను రక్షించడానికి ఈకింది ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడమైనదిః

1. 6.06.2011 తేదీ గల ఎంఎఅండ్‌యుడి శాఖ జి.ఓ.ఎం.ఎస్.నం.203 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణ స్థానిక సంస్థలలో వీధి కుక్కల బెడద మరియు కుక్క కాట్ల నియంత్రణ కోసం వీధికుక్కల నిర్వహణపై మార్గదర్శకాలను జారీ చేయడమైనది.

2. కుక్కలను పట్టుకోవడం, సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయడం/టీకాలు వేయడం మరియు వాటిని వదలివేయడం కోసం మౌలిక సదుపాయాలను సమకూర్చవలసిందిగా పట్టణ స్థానిక సంస్థలకు ఆదేశాలను జారీ చేయడమైనది.

3. 2011, జంతు జనన నియంత్రణ (కుక్కలు)నియమావళి ప్రకారంగా వీధి కుక్కల బెడదను నియంత్రించడానికి చర్యలను చేపట్టడంకోసం యుఎల్‌బి స్థాయిలో కమీషనర్ల అధ్యక్షతన పర్యవేకోణ కమిటీలను ఏర్పాటుచేయడమైంది.

4. ఈ ప్రయోజనం కోసం అధ్యక్షునిగా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్‌తో జిల్లా కమిటీలను కూడా ఏర్పాటుచేయడమైనది.

5. యుఎల్‌బిలకు కచ్చితమైన ఆదేశాలను జారీ చేయడమైనది. అవిః

ఎ) యుఎల్‌బిలలోన వీధి కుక్కలను అన్నింటినీ ఏరివేసి, ఇంతు సంక్షేమ షెల్టర్లకు పంపడం.

బి) స్థలం/భూమి తగినంత లేనట్లయితే పట్టుకున్న కుక్కలకోసం షెల్టర్లను సమకూర్చేందుకు తగినంత భూమిని గుర్తించడం.

సి) పశువైద్య సహాయ సర్జన్ల సేవలను వినియోగించుకుంటూ యూఎల్‌బిలలోని వీధి కుక్కలన్నింటికీ సంతాన నిరోధక శస్త్రచికిత్స చేయడం మరియు వ్యాధి నిరోధక టీకాలను వేయడం.

డి) ప్రాణాంతకంగా గాయపడిన మరియు పిచ్చి కుక్కలను బాధ నివారణకు చంపడం.

ఇ) టీకాలను సరిపోయినంత పరిమాణంలో సేకరించడం.

ఎఫ్) వీధి కుక్కలు గుమిగూడకుండా నివారించేందుకు చెత్త బుట్టలు/డంపర్ బిన్‌ల చుట్టుపక్కల పరిశుభ్రగా ఉండేలా చూడడం, అధిక మొత్తంలో చెత్తను ఉత్పత్తి చేస్తున్న వారిపై భారీగా జరిమానా విధించడం.

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో వీధి కుక్కలను నియంత్రించవలసిందిగా రాష్ట్రంలోని జిల్లా పంచాయతీ అధికారులందరికీ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కూడా ఆదేశాలను జారీ చేసింది.

శ్రీ ఎక్కలదేవి ఐసయ్య (నందికొట్కూరు): అధ్యక్షా, రాష్ట్రంలో ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. వీధికుక్కల స్వైర విహారాలు ఏవిధంగా ఉన్నాయంటే ఇంటినుంచి బయటకు అడుగు పెట్టాలంటే ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలకు చాలా ఇబ్బందిగా ఉంది. ఎందుకంటే ప్రతి వీధిలో బెల్టులేని వీధి కుక్కలు బాగా తిరుగుతున్నాయి. మహిళలు, పిల్లలు బయటికి వచ్చిన వెంటనే వారిని ఫాలో అవుతూ అరవడం, వెనకాల వచ్చి కరవడం జరుగుతున్నది. స్టాటిస్టిక్స్ తీసుకుంటే కృష్ణా జిల్లా వేములపల్లిలో 4 సంవత్సరాల అమ్మాయిని కుక్కలు చీల్చుకొని తిన్న విషయం చూశాం. కర్నూలు జిల్లాలో ఇంటి దగ్గర వడ తింటుంటే ఆ అమ్మాయిని నాలుగు కుక్కలు వెంటబడి బాగా కరచాయి, ఆ అమ్మాయి చనిపోలేదు కానీ బాగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇలాంటి సంఘటనలు ప్రతి చోట జరుగుతున్నాయి. మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పోరేషన్లలో చైర్మన్, కమీషనర్లను సంప్రదిస్తే ఈ విషయంలో మేమేమీ చేయలేమంటున్నారు. ఎందుకంటే మానవహక్కుల కమీషన్, జంతు సంరక్షణ సంఘాలు మేం దీనిలో చర్య తీసుకొని వీధి కుక్కలను చంపుతుంటే మాపైన కేసులు పెడుతున్నారని, గతంలో కరెంట్ షాక్ పెట్టి చంపేవారమని, ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు ఏమీ చేయలేకపోతున్నామని చెబుతున్నారు. ముఖ్యంగా కుక్కలు ఈ విధంగా నరమాంసానికి అలవాటుపడితే వీధిలో పిల్లలు, మహిళలు, వృద్ధులు తిరగలేని పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి వాటిని ఏవిధంగా అరికడతారో ప్రభుత్వం చెప్పాలని కోరుతున్నాను. ఇంతకు ముందు ట్యూబెక్టమీ, వేసక్టమీ చేసేవారమని,

తగినంత మంది డాక్టర్లు, సిబ్బంది లేక చేయడం లేదని చెబుతున్నారు. కాబట్టి కచ్చితంగా దీనికి ముఖ్య కారణమేమంటే వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోవడంతో కాలకృత్యాలకు పిల్లలు బయటికి వస్తున్నారు. కాబట్టి వీధి కుక్కలు వీరిపైన విరుచుకుపడే అవకాశం ఉంది. కాబట్టి దీనిని నివారించాలని కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్తు)ః అధ్యక్షా, ఈ సభలో సభ్యులందరూ కూడా కొంచెం ఈ విషయం గురించి వినాలి. ఎందుకంటే గౌరవ హోంమంత్రి గారి వలన మన రాష్ట్రంలో దొంగల భయం లేదు. కానీ వీధి కుక్కల విషయంలో విశాఖపట్నం మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో 13 జిల్లాలుంటే ఒక్క విశాఖపట్నంలోనే లక్షకు పైగా కుక్కలున్నాయి. గత సంవత్సరం విశాఖపట్నంలో 2000 మందిని కుక్కలు కరచాయి. తరవాత జిల్లాలలో కుక్కల కంటె చిల్లర దొంగలే మేలనిపిస్తోంది. ఎందుకంటే దొంగలు వచ్చినపుడు భయంతో మన దగ్గర ఏది ఉంటే అది ఇచ్చేస్తాం. కానీ కుక్కలకు విచక్షణా జ్ఞానం లేకుండా నన్ను కూడా కరచే ప్రయత్నం చేశాయి. ప్రజాప్రతినిధులకు కూడా కుక్కల నుంచి రక్షణ లేకపోతే ఎలా? మా ఇంటి దగ్గర చూస్తే మునిసపల్ కార్పోరేషన్ వారు ఏమి చేస్తున్నారో కానీ డజన్ల కొద్దీ కుక్కలుంటున్నాయి. రాత్రి 8.00 గంటలు దాటాకా బయటికి రావాలంటే భయంతో రాలేని పరిస్థితి ఉంది. ఈ విషయంపై కోర్టులో కూడా కేసు వేయాలనుకున్నాను. కానీ రాష్ట్రంలో మిత్రపక్షంగా ఉంటూ కోర్టులో కేసు వేయడం బాగాలేదని నేను కేసు వేయలేదు కానీ వాస్తవమది. ఎంత ఘోరమంటే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రెవ్యూ విశాఖపట్నంలో చాలా బ్రహ్మాండంగా జరిగింది. కానీ ఆ ఫ్లీట్ రెవ్యూ రిహార్సల్ జరుగుతుంటే బీచ్ రోడ్డు మధ్యలో కుక్కలు వచ్చాయి. ఆ ఫ్లీట్ రెవ్యూకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీగారు, భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు వచ్చారు. ఆ రిహార్సల్స్ లోకూడా బీచ్ రోడ్డులో కుక్కలు తిరిగాయంటే ఎంత ఘోరమో చూడాలి. కానీ జంతు సంరక్షణ సంస్థల సభ్యులు బొచ్చు కుక్కలను పట్టుకొని తిరుగుతున్నారు. వారు కోర్టుకు వెళ్లి కుక్కలను నిర్మూలించకుండా చేయడానికి ప్రతిష్టంభన చేస్తున్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉందని నాకు తెలుసు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో దానిని ఛాలెంజ్ చేసి కుక్కల బారినుంచి మమ్మల్ని రక్షించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. ఇపుడు పురపాలక సంఘాల్లో కుక్కల బెడదే కాకుండా మిగతా జంతువులు అనగా ఆవులు, పందులు కూడా ఉంటున్నాయి. వీటి విషయంలో ఏ రకంగా యాక్షన్ తీసుకోవాలన్నా మునిసిపాలిటీ అధికారులు, సిబ్బంది భయపడుతున్నారు. మరీ ముఖ్యంగా కుక్కల బెడదను, పందుల బెడదను నివారించడానికి యాక్షన్ తీసుకుంటే పందులు కాసేవారు మున్సిపల్ ఉద్యోగుల మీద దాడిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులకు కూడా వెళుతున్నారు. మునిసిపాలిటీలలో కోతుల బెడద కూడా ఉంది. ఇవన్నీ కూడా ఆలోచించి దీనికొక

పరిష్కారంచూపాలి. ఒకవైపు జంతు సంరక్షణ సంఘాలు కోర్టులకు వెళుతున్నాయి. దీని పరిష్కారానికి నిర్మాణాత్మకమైన పరిష్కారం ప్రభుత్వం నుంచి రాకపోతే నష్టం జరిగే అవకాశం ఉంది.

శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి (కర్నూలు)ః అధ్యక్షా, కర్నూలులో కుక్కలతో సమానంగా పందుల సమస్య కూడా ఎక్కువగా ఉంది. అదొక పెద్ద మాఫియా. కర్నూలులో ఒక హాస్పిటల్‌లో పుట్టిన ముగ్గురు పిల్లలను పందులు ఈడ్చుకెళ్లి చంపేశాయి. అలా చేయడం కర్నూలు రికార్డులలో ఉంది. వీధికుక్కలకు కనీసం వ్యాక్సిన్ కూడా వేయడంలేదు. మీద్వారా గౌరవ మంత్రివర్యులకు చెప్పేదేమంటే ఇంతకు ముందు పందులు కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు ఇచ్చారు కానీ అది ప్రస్తుతం సరిగా అమలుకావడంలేదు. కమీషనర్లకు ఉత్తర్వులు ఇచ్చి ఈ సమస్యను నిర్మూలించాలని కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణ(పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు)ః అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం డేటా తీసుకుంటే 3,47,000 కుక్కలు ఉన్నాయి. వారు చెప్పినట్లుగా విశాఖపట్నంలో 1,00,395 ఉన్నాయి.  ఇంతకు ముందు వీధికుక్కలను చంపేవారు. అయితే సుప్రీంకోర్టు ఫిబ్రవరి 2015లో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం వాటిని చంపడానికి వీలులేదు. అయితే ప్రస్తుతం పశుసంవర్థక శాఖ, స్వచ్ఛంద సంస్థలైన జంతు సంరక్షణ సంస్థలు సుప్రీంకోర్టులో కేసు వేయడంతో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతు సంరక్షణ చట్టం ప్రకారం స్టెరిలైజేషన్, వ్యాక్సినైజేషన్ చేస్తున్నాం. ఇందుకు పశుసంవర్థక శాఖ సహాయం కూడా తీసుకొని వీలైనంతవరకు స్టెరిలైజేషన్ చేసి కుక్కల సమస్యను తగ్గించే విధంగా చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.2037 is postponed at the request of the Member.

Now Question No.2355, Minister for Rural Develoment.

**ప్రశ్న నెం.2355**
**సర్వశ్రీ చింతల రామచంద్రా రెడ్డి, డా.పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు.**

**గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;**

అ) ఆయకట్టు కింద ఉన్న మరియు ఆయకట్టు కిందలేని ప్రాంతాలలో ప్రభుత్వ సహాయంతో ఒక లక్ష బోరుబావులు వేయడానికి ప్రభుత్వం ఏదేని పథకాన్ని రూపొందించిందా;

ఆ) ప్రస్తుతం 7 జిల్లాలలో సదరు పథకాన్ని అమలుపరచడానికి ప్రభుత్వం ఏవేని ఉత్తరువులు జారీ చేసిందా;

ఇ) సదరు పథకం కింద ప్రభుత్వం ఖర్చు చేస్తున్న మొత్తం ఎంత;

ఈ) రాష్ట్రంలోని జిల్లాలన్నింటికీ సదరు పథకాన్ని వర్తింపచేయడమవుతుందా;

ఉ) లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ఏవేని మార్గదర్శకాలను జారీ చేసిందా?

**గౌ. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని):**

అ) అవునండీ, ప్రభుత్వం 11.12.2015 తేదీగల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి.II) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.108 ద్వారా ఏడు వెనుకబడిన జిల్లాల్లోని ఆయకట్టు ప్రాంతం మరియు ఆయకట్టుయేతర ప్రాంతాల ప్రాజెక్టు కింద 50,609 బోరుబావులను గుర్తించింది. 18.01.2013 తేదీ గల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి.II) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.6 ద్వారా మిగిలిన ఆరు జిల్లాల ఆయకట్టు ప్రాంతంలో 73,740 బోరుబావులను గుర్తించింది.

ఆ) అవునండీ, 11.12.2015 తేదీ గల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి. II) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.108 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇ) మొత్తం ప్రాజెక్టు వ్యయంలో రూ.1496.29 కోట్ల మొత్తాన్ని (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ నుంచి రూ.377015 కోట్లు, ఎపి ట్రాన్స్‌కో నుంచి రూ.621.75కోట్లు, లబ్ధిదారు వాటా రూ.188.26 కోట్ల మొత్తంతోబాటు రూ.309.13 కోట్ల ప్రభుత్వ వాటా) ఈ పథకం కింద మంజూరు చేయడమైనది.

ఈ) అవునండీ, ఈ పథకాన్ని అనంతపురం మినహా అన్ని జిల్లాలకు వర్తింప జేయడమవుతుంది.

ఉ) అవునండీ.

**9.50AM (6)**

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సదరు పథకం వర్తింప చేయడం జరుగుతుందా అంటే అనంతపురం మినహాయించడం జరుగుతోంది. ఎందుకంటే అక్కడ over exploitation జరిగింది. అదే విధంగా లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలు అడిగారు. ప్రత్యేకంగా వాల్టా యాక్టు ప్రకారం అక్కడున్న నిబంధనలను వర్తింపచేయడం జరుగుతుంది. సేఫ్‌జోన్ కూడా చూడటం జరుగుతుంది. సేఫ్ జోన్ అంటే 70 శాతం రీఛార్జ్ జరగాలి. సర్ఫేస్ ఏరియా ఉండాలి. ఆ విధంగా తీసుకుంటూ ఎవరైతే అప్లై చేసుకుంటున్నారో వాళ్ల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వాలి. Small and Marginal Farmers అయి ఉండాలి. కమాండ్ ఏరియాలో రెండున్నర ఎకరాలు, నాన్ కమాండ్ ఏరియాలో 5 ఎకరాలకన్నా తక్కువ భూమి ఉన్న వాళ్లుండాలి. ఇదంతా అయిన తరువాత గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంటు ఫీజిబిలిటీ చూస్తుంది.

ఫీజిబిలిటీ అంటే గంటకు 4,500 లీటర్లు ఉండాలి. ఆ ఫీజిబిలిటీ వచ్చిన తరువాత energisation చేయడం జరుగుతుంది. మోటార్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా ఈ కార్యక్రమం అప్లికేషన్ స్థాయిలో ఉంది.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (పీలేరు): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం లక్ష బోర్లు వేస్తామని చెప్పింది. కానీ ఉత్తరువులు జారీ చేసిన తరువాత ఈ పథకం ఇంత వరకూ ఎక్కడా మొదలు కాలేదు. ఈ పథకంలో లబ్ధిదారుల వాటా ఎంత, ప్రభుత్వం వాటా ఎంత? అనగా లబ్ధిదారుడు ఎంత చెల్లించాలి? ప్రభుత్వం ఎంత చెల్లిస్తుంది? ఈ సంవత్సరంలో ఈ పథకం మొదలైన తరువాత ఇంత వరకూ ఎన్ని బోర్లు వేశారు? ముఖ్యంగా చిత్తూరు జిల్లాలోని పడమటి నియోజక వర్గాల్లో 20 ఎకరాలు ఉన్న రైతు కూడా పేదరైతే. నేను మంత్రి గారికి తమరిద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు గైడ్‌లైన్సులో పెట్టారు బాగానే ఉంది. పీలేరు, పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లి ఈ పడమటి మండలాల్లో 20, 25 ఎకరాలు ఉన్న రైతు కూడా పేద రైతే. కాబట్టి రాయలసీమ జిల్లాలోని వాళ్లందరికీ చిన్నకారు, సన్నకారు అని లేకుండా దానిని మినహాయించి కచ్చితంగా 20 ఎకరాలు, 30 ఎకరాలు ఉండే రైతులకి కూడా ఈ పథకాన్ని వర్తింప చేయాలని నేను తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

లబ్ధిదారుల ఎంపికలో అన్ని జిల్లాలకు ఒకే రకంగా మార్గదర్శకాలు రూపొందించాలి. అట్లా కాకుండా వర్షాధారంగా జీవిస్తున్న ఈ నాలుగు జిల్లాల రైతులకి మాత్రం కొన్ని మినహాయింపులు ఇవ్వాలి. ఇప్పటి వరకూ ప్రభుత్వం ఈ పథకం కింద ఎంత ఖర్చు పెట్టింది? లబ్ధిదారుల ఎంపికలో మండల స్థాయి అధికారులకు బాధ్యత అప్పగించారా? లక్ష బోర్లు ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు? ఎన్ని ఎకరాల భూమిని వ్యవసాయ వినియోగానికి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు? ఈ పథకంలో ప్రభుత్వమే బోర్లు వేయించి, మోటార్లు బిగిస్తుందా? బోర్లు వేసిన తరువాత ISI స్టాండర్డ్ అంటే నాణ్యతా ప్రమాణాలు ఉన్నటు వంటి ప్యానెల్ బోర్డులు గానీ, మోటార్లు గానీ ఇస్తేనే రైతులకి ఉపయోగం ఉంటుంది. అట్లా కాకుండా రైతులనే కొనుక్కోమంటే బజారులో assembled motors కొనుక్కుని బిగించుకుంటారు. తద్వారా మోటార్లు వెంటనే కాలిపోతాయి, ప్యానెల్ బోర్డులు కూడా పనికి రావు. లబ్ధిదారులు తమవాటా చెల్లించడానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కలిపించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా, ఈ పథకంలో వాల్టా చట్టం చాలా ముఖ్యం. ఎందుకంటే లక్ష బోర్లు వేసేటప్పుడు పక్కపక్కనే బోర్లు వేస్తే ఆ రైతు నష్టపోతాడు. కాబట్టి దీనికి కూడా వాల్టా చట్టాన్ని అమలు చేస్తారా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (పుంగనూరు): అధ్యక్షా, నిన్నటి రోజు ముఖ్యమంత్రి గారి కార్యాలయ వెబ్‌సైటులో చూస్తే 1,24,149 బోర్లు మంజూరయ్యాయని ఉంది. కానీ 2015-16 లో ఎన్ని బోర్లు వేశారు, ఎంత ఖర్చు చేశారు, ఏ విధమైన నిబంధనలున్నాయి అని

ఆ వెబ్‌సైటులో చూస్తే అన్నింటికీ సమాధానం జీరో. ఆ వెబ్‌సైటులో వివరాలు ఏమీ పొందుపరచలేదు. రాష్ట్రమంతా కిరణ్‌కుమార్ రెడ్డి గారిని మరచిపోయారు. ఆయన మన రాష్ట్రం విడిపోయిన తరువాత చరిత్రహీనుడిగా మిగిలిపోయాడు. అలాంటి వ్యక్తి ప్రారంభించిన ఇందిర జలప్రభ వివరాలన్నీ ఆ సక్సెస్ స్టోరీలన్నీ ఈ వెబ్‌సైటులో ఉన్నాయి తప్ప ఎన్‌టిఆర్ జలసిరి వివరాలేవీ అందులో లేవు. పొరపాటున జరిగిందో లేకపోతే మూడున్నర సంవత్సరాలు కలిసి ప్రభుత్వాన్ని నడిపాం కాబట్టి ఇప్పుడు కూడా కిరణ్‌కుమార్ రెడ్డి గారిని మేము గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి గారి కార్యాలయం పెట్టిందో మనకు తెలియదు.

ఇందాక రామచంద్రారెడ్డి గారు చెప్పినట్లుగా ఈ నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి. పేదరైతులు ఉన్న ప్రాంతమంతా 20 ఎకరాలున్నా గానీ వారు వ్యవసాయం చేసుకోలేక రైతులు కాబట్టి మర్యాద కోసం పక్క రాష్ట్రాల్లోకి వెళ్లి కూలీ చేసుకుంటున్నారు. కొంత మంది 5 బోర్లు, 10 బోర్లు వేసి అప్పులపాలయ్యారు. ఒక బోరు వేస్తే రెండు నెలలు, మూడు నెలలు కూడా రావడం లేదు. అప్పులు చేసి వేసిన ఆ బోరులన్నీ ఫెయిల్ అయిపోయిన తరువాత వారు కూడా పక్క రాష్ట్రాలకు వెళ్లి కూలీ చేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లక్ష బోర్లు వేస్తామని చెప్పడం బాగానే ఉంది. ఈ నిబంధనల్లో కమాండ్ ఏరియాలో 200 అడుగులు, నాన్ కమాండ్ ఏరియాలో 300 అడుగులు అన్నారు. మా ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురం గానీ, చిత్తూరు జిల్లాలోని పడమటి మండలాల్లో గానీ, కడపలో గానీ 1000 నుంచి 1500 అడుగుల బోర్లు వేస్తున్నాం. బోర్లు వేసినా గానీ నీళ్లు వస్తాయో రావో తెలియవు. వచ్చినా రెండు నెలలు, మూడు నెలలు ఉంటాయా లేక పంట పూర్తయ్యేదాకా ఒక పంటకైనా వస్తాయా తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో బోర్లన్నీ ఫెయిల్ అవుతున్నాయి. మీరు కమాండ్ ఏరియాలో బోరు వేసుకోవడానికి సబ్సిడీ రూ.24,000 ఇస్తున్నారు. నాన్ కమాండ్ ఏరియాలో రూ.32,000 ఇస్తున్నారు. ట్రాన్స్‌కో వాళ్లు రూ.50,000 ఇస్తున్నారు. స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్స్ నుంచి రూ.40,000 ఇస్తున్నారు. ఈ డబ్బులు పెడితే బోరు రాదు. దాదాపుగా రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఒక బోరుకి ఖర్చవుతున్నది. మీరు ఇంత లక్ష్యాన్ని నిర్దేశించినా వచ్చిన అప్లికేషన్లు కొన్ని జిల్లాల్లో 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ నిబంధనలన్నీ సరళతరం చేసి, బోర్లు ఫెయిల్ అయినా రైతులు మునిగిపోకుండా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రతిపాదిస్తారా? ఈ నిబంధనల్లో ముఖ్యంగా 27 అంశాలున్నాయి. వీటిలో ఏదో ఒక అంశంలో అర్హత రాదు. ఇన్ని అంశాలలో అతనికి అర్హత వచ్చి బోరు వేసుకునే పరిస్థితి ఉండదు కాబట్టి దీనిని సరళతరం చేస్తారా, లేక ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తారా? ఈ బోర్లు నష్టపోకుండా రైతుల నుంచి రెస్పాన్స్ తక్కువగా ఉంది కాబట్టి ఆ డబ్బులు ఖర్చయ్యే విధంగా రైతులను ఆర్థికంగా ఆదుకుంటారా అని నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఎస్.జవహర్ (కొవ్వూరు): ధన్యవాదాలు అధ్యక్ష. నా నియోజకవర్గంలో ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. కొంత మెట్ట ప్రాంతం. మిగతా ప్రాంతం మాగాణి ఉంది. అనేకసార్లు విజ్ఞప్తి

చేయడం జరిగింది. జలసిరి పథకంలో మాకున్న మెట్ట ప్రాంతంలో అక్కడున్న రైతాంగాన్ని బోర్లు వేసుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దయచేసి నా నియోజక వర్గంలో ఉన్న రెండు మండలాలను ఈ జలసిరి పథకంలో చేర్చాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించడం జరిగింది. ఇంత వరకూ అవి ఎక్కడా కనిపించలేదనే విషయాన్ని రామచంద్రారెడ్డి గారు చెప్పడం జరిగింది. అయితే అప్లికేషన్ స్థాయిలోనే ఉన్నాయని ముందే తెలియచేయడం జరిగింది. అలాగే లబ్ధిదారుల వాటాను కూడా అడగటం కూడా జరిగింది. ఎస్సీ, ఎస్టీలకైతే మోటార్, ఎలక్ట్రిఫికేషన్‌లో 5 శాతం, మిగతా కేటగిరిలకు 20 శాతం. 20 ఎకరాల వరకు చిత్తూరు జిల్లాకు, రాయలసీమకు ఇవ్వాలని అడిగారు. అయితే ఒక బోరు తీసాక దాని ఈల్డింగ్ 3.5 ఎకరాల వరకు మాత్రమే నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అందువలన 20 ఎకరాలు ఇవ్వడానికి ఎంత వరకు సాధ్యము అనే అవగాహన ఇంత వరకూ మాకు లేదు.

**10.00 AM (7)**

దీనిని టెక్నికల్‌గా ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా మినహాయింపులకు సంబంధించి ఇంతవరకు ఎటువంటి గైడ్‌లైన్స్ లేవు. బెనిఫిషియరీ సెలక్షన్ అనేది గ్రామ స్థాయిలో ఎవరికైతే అవసరం ఉంటుందో వారు ఎం.డి.ఓ. ఆఫీసులో అప్లికేషన్ పెట్టుకుంటారు. పీ.డీ. డ్వామాకు వెళుతుంది, అక్కడ నుంచి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంటుకు వెళ్లి, ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చిన తర్వాత కలెక్టర్‌గారు శాంక్షన్ చేయడం జరుగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మోటర్ల విషయంలో ఎటువంటి సందేహాలు అవసరం లేదు. ఐఎస్ఐ మార్కులున్న మోటర్లను ఏపీ ట్రాన్స్‌కో ద్వారా సరఫరా చేయించడం జరుగుతుంది. అదేవిధంగా వాల్టా చట్టం కూడా ఇందులో ఖచ్చితంగా ఇంప్లిమెంటు చేయడం జరుగుతుంది. ఇన్సురెన్స్ ఏ విధంగా చేయాలని గౌరవ సభ్యులు రామచంద్రారెడ్డి గారు అడిగారు. ఆ విషయం మేము ఆలోచించడం జరుగుతుంది. అప్లికేషన్స్ ఇప్పటికి లక్షా 24 వేలల్లో 87,920 అప్లికేషన్స్ రావడం జరిగింది. ఇది దీనికి సంబంధించిన సమాచారం.

అదేవిధంగా ఇందిర జలప్రభ గురించి కూడా గౌరవ సభ్యులు అడగటం జరిగింది. ఇందిర జలప్రభ కార్యక్రమం విషయంలో, అప్పటి ప్రభుత్వం కేవలం 12 వేల బోర్లను శాంక్షన్ చేస్తే అందులో సక్సెస్‌ఫుల్ బోర్‌వెల్స్ కేవలం 10 వేలు మాత్రమే. అప్పుడు వాటిని హార్టీకల్చర్ నిమిత్తం ఎస్సీ, ఎస్టీ రైతులు మాత్రమే వినియోగించారు. ఈరోజు మనం లక్షా 24 వేల బోర్‌వెల్స్‌ని ఇవ్వడం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ రైతులతోబాటు అన్ని వర్గాల వారికి ఇవ్వడం

జరుగుతుంది. ఇందులో కేవలం హార్టీకల్చర్‌కి సంబంధించిన పంటలకే కాకుండా ఆల్ క్రాప్స్ ఏ పంటను సాగు చేసుకున్నా  అగ్రికల్చర్ మోటర్లను ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.2057 is postponed at the request of the Member.

Last Question No.2282, Minister for Municipal Administration.

**ప్రశ్న నెం.2282 (70) సర్వ శ్రీ పి.విష్ణుకుమార్ రాజు, వాసుపల్లి గణేష్ కుమార్, రామకృష్ణబాబు వెలగపూడి, పల్లా శ్రీనివాసరావు, ఎం.ఎల్.ఏలు.**

**గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) కేంద్ర జలసంఘ మార్గదర్శకాల ప్రకారం నీటి నిర్వహణ వ్యవస్థ క్రింద సరఫరా నిర్వహణ ప్రణాళికతో సహా నీటి నిల్వ, పరిరక్షణ కోసం తీసుకోనున్న చర్యలేమిటి?

ఆ) రాబోవు వేసవిలో విశాఖపట్టణం ప్రజలు త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొనే అవకాశం ఉందన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమైందా?

ఇ) విశాఖపట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి.నారాయణ)**

అ) చర్యలు తీసుకోవడం జరిగింది.

ఆ) అవునండీ.

ఇ) రూ.7.6 కోట్లతో ప్రతిపాదన చేయడం జరిగింది.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్తు): అధ్యక్షా హుదూద్ తుపాను  తర్వాత కూడా మంచినీటి సదుపాయం విషయంలో ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసిన ఘనత గౌరవ మంత్రివర్యులు నారాయణ గారిది, అలాగే అధికారులది, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది. కానీ ఏప్రిల్ తర్వాత విశాఖపట్టణానికి వాటర్ ఉండదనే భావన

ప్రతి ఒక్కరిలో ఉన్నది. కారణమేమంటే అక్కడ ఏలేశ్వరం రిజర్వాయర్‌లో వాటర్ లేక పంపింగ్ సిస్టం ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. కానీ ప్రయారిటీ మాత్రం ప్రపోర్షనేట్‌గా చూస్తే ఇరిగేషన్‌కి ఎక్కువ వాటర్ డ్రా చేస్తున్నారు. ఇరిగేషన్‌కు కాకుండా డ్రింకింగ్ వాటర్‌కి చాలా తక్కువ వస్తోంది. దయచేసి గౌరవ మంత్రివర్యులు మరియు ఇరిగేషన్‌శాఖా మంత్రివర్యులు కూడా ముందు త్రాగునీటికి ప్రాధాన్యతను ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. ఇరిగేషన్ అనేది సెకెండరీ, మంచినీటి సదుపాయం చాలా ముఖ్యం. లేకపోతే విశాఖపట్నం ప్రజలందరూ ఏప్రిల్ తర్వాత మంచినీళ్లు లేక చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుంది. దీని మీద తక్షణ చర్యలు తీసుకొని, ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందోనని అందరూ వేచి చూస్తున్నారు. దయచేసి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా త్రాగునీటి విషయంలో విశాఖపట్నం వాసులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి (నెల్లూరు రూరల్): ధన్యవాదాలు అధ్యక్ష. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కొత్తూరు, ఉయ్యాళ్లూరు ఈ ప్రాంతాల్లో దాదాపు నలభై వేల మంది జనాభా, సామాన్య పేద కుటుంబాల వారు నివసించే ప్రాంతం అది. త్రాగునీళ్ళ కోసం చాలా ఇబ్బందులు పడుతుంటే మా జిల్లా మంత్రి నారాయణగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ ప్రాంతంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం 18 వాటర్ ట్యాంకులను తిప్పుతున్నారు. అందుకు గౌరవ మంత్రి గారికి తమరి ద్వారా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అయితే ఆ 40 వేల మంది ప్రజల భవిష్యత్తు కోసం, కేవలం రూ.12 కోట్ల 75 లక్షలను కేటాయించినట్లయితే శాశ్వత ప్రాతిపదికన ఆ యొక్క త్రాగునీటి సమస్య పరిష్కారమవుతుంది. తమరి ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే, ఆ వాటర్ ట్యాకులు వెళ్లినప్పుడు ఆ ట్యాంకుల ముందు గంటల తరబడి క్యూలో నిలబడి ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. కాబట్టి దయచేసి మంత్రి గారు 40 వేల మంది కోసం కేవలం రూ.12 కోట్ల 75 లక్షలను తక్షణం విడుదల చేయాలని 18 ట్యాంకుల ద్వారా త్రాగునీటి కోసం మీరు చేస్తున్న కృషిని అభినందిస్తూ శాశ్వత ప్రాతిపదికన రూ.12 కోట్ల 75 లక్షలను 40 వేల మంది ప్రజల భవిష్యత్తు కోసం తక్షణం శాంక్షన్ చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట) : అధ్యక్షా, ఈ త్రాగునీటి సమస్య అన్న దానికి ప్రాధాన్యతనివ్వవలసిన అవసరం ఉన్నది. దాంతో నేను విభేదించ దలచుకోలేదు. అయితే ఇక్కడ చిన్న సూచన ఏమంటే, ఏలేరు రిజర్వాయర్ గురించి నేను మాట్లాడిన సందర్భంలో సాగు నీటికి నీరు ఇస్తున్నారన్నారు. ఇవాళ అక్కడ 35 వేల ఎకరాలు సెకెండ్ క్రాప్ గట్టేక్కే పరిస్థితి లేదు. రెండు, ఈ 35 వేల ఎకరాలకు సంబంధించిన రిలేటెడ్ గ్రామాలన్నీ కూడా త్రాగునీటి కోసం ఇదే ఏలేరు రిజర్వాయర్ మీద ప్రధానంగా ఆధారపడిన పరిస్థితులు ఉన్నాయి. దీనిని కూడా పరిగణనలోనికి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. విశాఖపట్టణానికి నీరు ఇవ్వడానికి మాకు

అభ్యంతరం లేదు కానీ కణతి రిజర్వాయర్ గానీ, మేఘాద్రిగడ్డ రిజర్వాయర్ గానీ ఈ రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. ముందు ఈ 35 వేల ఎకరాల స్టాండింగ్ క్రాప్‌ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దానిని ప్రాధాన్యతగా తీసుకొని అక్కడ నుంచి వచ్చేటువంటి వాటర్‌ని మీరు విశాఖపట్టణానికి తీసుకెళ్లినా మాకు అభ్యంతరం లేదు. కానీ ఏలేరు ఆయకట్టు క్రింద ఉన్న మా 50 గ్రామాలకు మాత్రం మంచి నీటి సౌకర్యాన్ని కల్పించడానికి ఆ రెవ్యూస్ అలా చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాం.

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (విశాఖపట్నం పశ్చిమం) : ధన్యవాదాలు అధ్యక్ష. మా విశాఖపట్నం నగరంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి రోజుకి 150 లీటర్ల త్రాగునీటిని సరఫరా చేయాలి. కానీ 115 లీటర్లు మాత్రమే సరఫరా చేస్తున్నారు, అంటే భవిష్యత్తులో వేసవి వచ్చేసరికి అందరిలో ఒక ఆందోళన ఉంది. ముఖ్యంగా మాకుండే పెద్ద రిజర్వాయరు మేఘాద్రిగడ్డ రిజర్వాయరు. అది ఎక్కువ కెపాసిటీ కలిగిన రిజర్వాయరు. కణతి గానీ ముడసర్లా రిజర్వాయర్లు చిన్న చిన్న రిజర్వాయర్లు అవి. ఈరోజు రైవాడ రిజర్వాయర్ నుంచి ఏలేరు రిజర్వాయర్ నుంచి మనకు వస్తున్న వాటర్‌ని స్టోరేజ్ చేసుకోవాలన్నా మేఘాద్రిగడ్డ రిజర్వాయర్ కెపాసిటీ సరిపోదు. దానికి సంబంధించి, అక్కడ నుంచి వచ్చే వాటర్, అక్కడ రిలీజ్ చేసిన వాటర్ ఇక్కడకు వచ్చేసరికి గౌరవ సభ్యులు చెప్పినట్లు అటు ఇరిగేషన్ పర్పస్‌కు యూజ్ చేసుకోవడం వల్ల గానీ లేక water evaporate కావడం వల్ల గానీ తెఫ్ట్ వల్ల గానీ వీటన్నింటి వల్ల, అక్కడ రిలీజ్ అయ్యే వాటర్‌కి ఇక్కడకు వచ్చే వాటర్‌కి క్వాంటిటీ విషయంలో చాలా వ్యత్యాసం ఉంది. వచ్చిన వాటర్‌ను కూడా స్టోరేజ్ చేసుకోవడానికి ఇక్కడ కెపాసిటీ సరిపోదు. అందుకని గతంలో ఆ వాటర్‌ని పైపులైను ద్వారా తీసుకురావాలనే ప్రతిపాదన ఉంది. ఆ ప్రతిపాదనను మళ్లా కార్యరూపం దాల్చే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? రెండోది రూరల్ ఏరియాస్‌లో defuncted tanks ఉన్నాయి. కొండకర్లావగానీ, గోపాలపురంగానీ గతంలో కూడా ప్రతిపాదన చేశారు. అలాంటి ఇరిగేషన్‌కు ప్రస్తుతం అవసరంలేని ట్యాంకులను రిజర్వాయర్లుగా మలిచి భవిష్యత్ విశాఖపట్నం అవసరాలను తీర్చే ప్రతిపాదనలేవైనా ఉన్నాయోమో తెలియ జేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

MR.SPEAKER: The question is about Drink water to Vizag.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు) : అధ్యక్షా ఫిబ్రవరి 20వ తారీకు ముందు ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం వచ్చినప్పుడు వాటర్ ప్రాబ్లం ఉందని చెప్పిన వెంటనే మంత్రులతో అధికారులతో మాట్లాడి ప్రస్తుతానికి నీటిఎద్దడి లేకుండా చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. మంత్రి గారు ఈ క్వశ్చన్‌లో కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం నీటి నిర్వహణ వ్యవస్థ క్రింద సరఫరా నిర్వహణ ప్రణాళికతో సహా నీటి నిల్వ, పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలేమిటి అని అడిగితే దానికి సరైన

సమాధానం చెప్పలేదు. ఎందుకంటే, ఏలేరు రిజర్వాయర్ సమస్య చెప్పిన వెంటనే పరిష్కారమైయ్యింది. ఏలేరు రిజర్వాయర్ నుంచి సోదరులు గణబాబు గారు చెప్పినట్లు ప్రతిరోజు 150 క్యూసెక్కుల నీరు రిలీజ్ చేస్తే, అది ఇరిగేషన్ కోసం కానివ్వండీ తెఫ్ట్‌లు కానివ్వండీ సరిగ్గా భద్రత లేకపోవడం వల్ల కానివ్వండీ..

మిస్టర్ స్పీకర్ ః వాళ్లు ఒద్దని, మీరు కావాలని, don't go in to the dispute.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు ః అది కాదు సార్. 150 క్యూసెక్కుల నీటిని రిలీజ్ చేస్తే విశాఖపట్నం నగరానికి వచ్చేసరిగి 70 క్యూసెక్కుల నీరే వస్తుంది. దానికి ప్రధాన సమస్య ఏమంటే, సరైన భద్రత లేకపోవడం. అదే విధంగా విజయనగరం, తాటిపూడి రిజర్వాయరు, విశాఖపట్నం జిల్లాలో మేఘాద్రిగడ్డ, రైవాడ, కణతి రిజర్వాయర్లు, నా నియోజకవర్గంలో ముడసర్లోవ, గంభీరం రిజర్వాయర్లు ప్రధానమైనవి. అదేవిధంగా గోస్తనీ నది నుంచి కూడా విశాఖ నగరానికి నీరు వస్తాయి. 2009 సంవత్సరం నుంచి నేను ఎమ్మెలేగా ఉన్నాను. గత అయిదు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చినా ఈరోజు వరకు కూడా ఆ రిజర్వాయర్లలో పూడిక తీసిన పాపాన పోలేదు. ఎందుకంటే నీటిని స్టోర్ చేసుకోవాలంటే ఈ వేసవి సమయంలో పూడికలు తీసుకుంటే సరిగ్గా నీటిని ఆదా చేసుకోవచ్చు, స్టోరేజ్ చేసుకోవచ్చు.

**ఉ. 10.10 (8)**

అదేరకంగా గౌతమి నది నుంచి కూడా విశాఖ నగరానికి తాగునీరు వస్తుంది. 2009వ సంవత్సరం నుంచి నేను ఎమ్మెల్యేగా ఉన్నాను. గత ఐదు సంవత్సరాల నుంచి నేను తాగునీటి సమస్య విషయాన్ని గతంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల దృష్టికి, ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినప్పటికి కూడా ఈ రోజు వరకు కూడా ఆ రిజర్వాయర్ల నందు పూడిక తీసిన పాపాన పోలేదు. ఎందుకంటే నీరు స్టోరేజ్ చేసుకోవాలంటే ఈ వేసవి సమయంలో రిజర్వాయర్లలో పూడికను తీసుకుంటే, మనం ఈరోజున నీటిని ఆదా చేసుకోవచ్చు మరియు స్టోరేజ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే రకంగా మన మేఘాద్రిగడ్డ రిజర్వాయర్ క్రింద వచ్చే నీటిని కేవలం విశాఖ నగరానికి తాగునీటిని అందించే ఉద్దేశంతో నిర్మించబడింది. దాని నుంచి గానీ మరియు గంభీరం రిజర్వాయర్ నుంచి కూడా ఈరోజున ఒక ఎకరం భూమి కూడా సాగులో లేదు. వాటిని తక్షణమే జి.వి.ఎం.సి.కి అప్పజెప్పితే మెయింటెనెన్స్ శుభ్రంగా ఉంటుందని నా అభిప్రాయం.

మొత్తం ఈ రిజర్వాయర్‌ల నుంచి విశాఖపట్టణానికి వాటర్ తీసుకురావడం కోసం ఏర్పాటు చేసిన పైప్‌లైన్స్ వేయుట కొరకు రూ.1,700.00 కోట్లతో డి.పి.ఆర్. (Detailed Project Report) ను గవర్నమెంట్‌కు పంపించడం జరిగింది. అది సత్వరమే మంజూరైనట్లైతే

ప్రతి నీటిబొట్టు వృథా అవకుండా ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకురావచ్చని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: గణేష్ కుమార్ గారు..........

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్టణం సౌత్): Thank you very much Sir. ధన్యవాదాలు.

అధ్యక్షా, ఈరోజున విశాఖ నందలి స్టీల్ ప్లాంట్‌కు 40 Million Gallons of water per day అవసరం ఉండగా, మనం నిత్యం ఆ మేరకు నీటిని సరఫరా చేస్తున్నాం. అదే విధంగా జి.వి.ఎం.సి.కి 22 Million Gallons of water per day అవసరం ఉండగా, 8.5 Million Gallons of Water per day మాత్రమే ఇస్తున్నాం. అంటే, how the G.V.M.C. has been deprived అనే విషయాన్ని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా విశాఖ సౌత్ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాన్ని చూసుకుంటే, 150 లీటర్ల నీరు రోజుకు ఒక మనిషికి అవసరముంటే, ప్రస్తుత్తం 115 litres of water per day ఒక మనిషికి అవసరమని భావించి ప్రభుత్వం సరఫరా చేస్తోందని గౌరవ మంత్రి గారు చెబుతున్నారు. కానీ, మా విశాఖ సౌత్ ప్రాంతంలో density of population ఎక్కువగా ఉంది. చిన్న గదిలో అంటే 200 sft. విస్తీర్ణమున్న ఇంట్లో నలుగురు గానీ, ఐదుగురు గానీ కుటుంబంలో ఉంటారు. అంటే, ఒక మనిషికి 115 లీటర్ల నీరు చొప్పున నలుగురైదుగురు ఉన్న కుటుంబంలో సుమారు 450-500 లీటర్ల నీటిని స్టోర్ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అంటే, ప్రతి ఇంటికి సుమారు 20 బిందెలు గానీ, 20 బక్కెట్లు గానీ ఉంచుకుని నీటిని స్టోర్ చేసుకోవాల్సి ఉంటుంది. నేను చెప్పేదేమిటంటే, the duration of the period which they gave అద్దైనా మార్చాల్సి ఉంటుంది. ఎందుకంటే, ఆ విధంగా స్టోరేజ్ చేసుకునే కెపాసిటీ ఆయా కుటుంబాలకు ఉండదు. స్టోరేజ్ కెపాసిటీ లేని కారణంగా కొళాయిల దగ్గర నిల్చొని ప్రజలు స్నానాలు చేసే పరిస్థితి నెలకొని ఉంది. సమ్మర్‌లో వాటర్ స్టోరేజ్ కెపాసిటీ లేనందు వల్ల బాగా ఇబ్బందిగా ఉంది. వాటర్ స్టోరేజీకి సంబంధించిన రిజర్వాయర్ల నిర్మాణం ఎక్కువగా ప్రభుత్వం చేయాల్సి ఉంది. బోర్స్ నిర్మాణాన్ని ప్రభుత్వం ఎక్కువగా చేపట్టాలి. ఇప్పటికే ఉన్నటువంటి బోర్లు అన్ని collapse అయిపోయాయి. ఎందుకంటే, విశాఖపట్టణం hill area, sand hill area, సముద్రం ప్రక్కన ఉండటం వల్ల ఇసుక పూడిక వల్ల బోర్లు అన్ని అడుగంటాయి. అలాగే అక్కడ గ్రౌండ్ వాటర్ అంతా కూడా pollute అయింది because of the Port. అదే విధంగా ప్రభుత్వం summer కోసం ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజ్ సింటెక్స్ ట్యాంకులన్ని కూడా సరైన పర్యవేక్షణ కరువైనందున దొంగతనాలకు గురౌతున్నాయి. Preserve చేయాల్సిన బాధ్యత ఉంది ఎందుకంటే, plumbing items అన్ని దొంగతనానికి గురౌతున్నాయి. వాటిని కట్టుదిట్టంగా ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. అన్ని విషయాలపైన ప్రభుత్వం దృష్టిసారించి number of

bore wells ను ఏర్పాటుచేసి వేసవికాలంలో విశాఖపట్టణం నగరానికి నీటి ఎద్దడిని నివారించే చర్యలు చేపట్టవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు..........

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, విశాఖ నగరానికి రోజుకు 85 Million Gallons of water ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, ఏలేశ్వరం, గోదావరి, రైవాడ, తాడిపూడి, మేడిగడ్డ తదితర రిజర్వాయర్ల నుంచి యాక్చువల్‌గా ఈరోజున 64 Million Gallons of water ను విశాఖ నగరానికి అందిస్తున్నాం. అయితే, మనకు ఇప్పుడు ఏలేశ్వరం రిజర్వాయర్లోని నీటి సామర్థ్యం పూర్తి స్థాయిలో ఉంటే 24 టి.ఎం.సి.లు ఉంటుంది. ప్రస్తుతం అక్కడ వాటర్ స్టోరేజ్ లేనందువలన డెడ్ స్టోరేజ్ 6.11 టి.ఎం.సి.లుండాల్సి ఉండగా, ఈరోజున కేవలం 2.95 టి.ఎం.సి.లు మాత్రమే ఉంది. అయినప్పటికి కూడా అక్కడి నుంచి per day 150 క్యూసెక్కుల వాటర్‌ను యాక్చువల్‌గా విశాఖపట్టణానికి సరఫరా చేయడం జరుగుతోంది. అదే కాకుండా గోదావరి రివర్ మీద కాతేరు దగ్గర మునిసిపల్ కార్పొరేషన్ మూడు పంపుల ద్వారా per day 150 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేయడం జరుగుతోంది. ఎందుకంటే, అది alternative గా ఏర్పాటు చేసిన వాటర్ పంపింగ్ స్టేషన్. కానీ, అలా చేయడం వల్ల ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువ అవుతుంది. అయినప్పటికి కూడా విశాఖపట్టణ నగర వాసులు తాగునీటికి ఇబ్బంది కల్గుతోంది. కావున అక్కడి నుంచి గోదావరి రివర్ నుంచి150 క్యూసెక్కులు, ఏలేశ్వరం రిజర్వాయర్ నుంచి 150 క్యూసెక్కులు మొత్తం కలిపి 300 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసి విశాఖ నగరానికి తాగునీటిని అందిస్తున్నందు వల్ల జూన్ నెలాఖరు వరకు ఎటువంటి ఇబ్బంది ప్రజానీకం పడకుండా చూడటం జరిగింది. అదే విధంగా మిగతా సభ్యులు కొత్త విషయాలను ప్రస్తావించారు. వాటిని సత్వరమే పరిశీలించి తగు యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Now, the question hour is over.

I have an announcement to make.

**ANNOUNCEMENT**

I am to announce to the House that I have received the following communication from Sri E.S.L. Narasimhan Garu, the Governor of Andhra Pradesh, dt.15.03.2016.

“Respected Dr. Kodela Siva Prasada Rao garu, please refer to your letter dt.09.03.2016. I acknowledge the receipt of the Motion of Thanks by the Andhra Pradesh Legislative Assembly.

With regards,

E.S.L. Narasimhan"

Now, let us take up the matter posted under Rule 74. Yes, Minister for Co-operation.

**CHEATING OF FARMERS BY TAKING LOANS WITH THEIR NAMES**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా.........

MR SPEAKER: We are going as per the Agenda.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి): అధ్యక్షా, గుంటూరు జిల్లాలో, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచి నుండి ఉత్పత్తి తనఖా రుణాలను వినియోగించుకొన్నట్టి కొంత మంది రైతులు, జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేటు లిమిటెడ్ మరియు బ్యాంకు కుమ్మక్కయి, నిబంధనలను పాటించకుండా వారి నిల్వలను విక్రయించారని ఆరోపిస్తూ గుంటురులోని జాయింట్ కలెక్టరుకు ఒక విజ్ఞాపనను ఇచ్చారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా.........

MR.SPEAKER: Minister garu, please, one minute. Yes, Jagan Mohan Reddy garu.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, కాలింగ్ అటెన్షన్ అన్నది, "A member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief Statement thereon."

అధ్యక్షా, Chapter XIII, Rule 74 (1) నందు క్లియర్‌గా ఉంది. ఇవాళ ఆశ్చర్యం ఎక్కడ అనిపిస్తోందంటే, 2011-2013వ సంవత్సరాలకు సంబంధించిన అంశాన్ని "కాలింగ్ అటెన్షన్" అనే అంశం క్రింద most urgent public importance క్రిందకు తీసుకువస్తున్నారు. అది కూడా, మీరు ప్రస్తుతం సభ ముందుకు తీసుకువస్తున్న అంశం గురించి మా సభ్యుడిని అడిగాను. మా నరసరావుపేట శాసనసభ్యుడిని దీని గురించి నేను అడిగాను. విషయం ఏమిటి? ఎందుకీ అంశాన్ని "calling attention, most urgent public importance" క్రిందకు తీసుకువస్తున్నారని నేను మా శాసనసభ్యుడిని అడిగాను. అడిగితే, ఆయన అన్నాడు. ఆయన రూ.16 కోట్లు రుణం క్రింద తెచ్చుకున్నాడు, ఇంతవరకు రూ.15 కోట్లు తిరిగి చెల్లించాడు, ఇంకా మిగిలింది కేవలం రూ.1 కోటి మాత్రమే చెల్లించాల్సి ఉంది.

MR SPEAKER: Jagan Mohan Reddy garu, please listen. I have respect for the Leader of the Opposition. But you are going into the subject. The issue of calling attention is about the matter of urgent public importance, yes.

Secondly, it is regarding the misuse of funds in the Central Bank all over the State. It is the misuse of funds and abuse of power in these Societies as a whole and there shall be no debate on such statement at the time it is made but, each Member, in whose name the item stands in the list of Business may be with the permission of the Speaker to ask a question.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి: సార్, ప్రతిపక్షనాయకుడిని మాట్లాడనీయండి సార్.........

మిస్టర్ స్పీకర్: అంటే మీరనేదేమిటి? సబ్జెక్ట్‌ను తీసుకోవద్దనా, మీరనేది? Please tell clearly that you don't want the subject to be taken up for discussion? చెప్పండి జగన్మోహన్ రెడ్డి గారు......

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అలా అనడం లేదు. దీనికి ఒక నిమిషం సమయం కేటాయించిన తరువాత దానిపైన మాట్లాడమని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దానికి కూడా సమయం ఇస్తాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: ఎందుకంటే, మేం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత, పెట్రోల్ రేటు దారుణంగా లీటరుకు 3/- రూపాయలు, డీజల్ రేటు లీటరుకు 1 రూపాయి 90 పైసలు పెంచిన పరిస్థితుల్లో దీన్ని ప్రక్కనబెట్టి దాన్ని టేకప్ చేయడమేమిటి? కాబట్టి first ఈ అంశాన్ని టేకప్ చేయండి ఆ తరువాత దాన్ని టేకప్ చేయండి మాకేమి అభ్యంతరం లేదు.

MR. SPEAKER: No, Jagan Mohan Reddy garu, kindly listen. You are right. Kindly listen. The Agenda of the Assembly is fixed as per the Rules given by the Assembly Secretariat. I am not to give priority for any thing. They are framed according to the Rules of the Assembly.

So, yes, Minister for Co-operation.................

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా.........

MR SPEAKER: We will take it up. You are good with your consent only, the Assembly is running uninterruptedly. The issue mentioned by you will also be taken up. Your Adjournment Motion will be taken up.

Yes, Minister for Co-operation....

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి): అధ్యక్షా,

**ఆంధ్రప్రదేశ్ నియమావళిలోని 74వ నియమం క్రింద గౌరవనీయులైన శాసనసభ సభ్యులు శ్రీ జి.వి. ఆంజనేయులు మరియు నల్గురు ఇతర సభ్యులు ఇచ్చిన నెం.11 నోటీసుకు సమాధానంగా గౌరవ సహకార శాఖ మంత్రి గారు చేయు వివరణ.**

గుంటూరు జిల్లాలో, గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచి నుండి ఉత్పత్తి తనఖా రుణాలను వినియోగించుకొన్నట్టి కొంత మంది రైతులు, జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేటు లిమిటెడ్ మరియు బ్యాంకు కుమ్మక్కయి, నిబంధనలను పాటించకుండా వారి నిల్వలను విక్రయించారని ఆరోపిస్తూ గుంటూరులోని జాయింట్ కలెక్టరుకు ఒక విజ్ఞాపనను ఇచ్చారు.

**కేసుకు సంబంధించిన వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రైతుల కోసం 2010 సంవత్సరం నుండి ఉత్పత్తి తనఖా రుణాలను మంజూరు చేయడాన్ని ప్రారంభించింది. మొదటి రుణాన్ని 05-05-2010 తేదీన మంజూరు చేయడం జరిగింది. ఈ తరహా రుణాలు ఇవ్వడం 23-05-2013 వరకు కొనసాగింది. రుణాలలో అధిక భాగాన్ని జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్‌లోని ఉత్పత్తి కోసం మంజూరు చేయడం జరిగింది.

అప్పటి జొన్నలగడ్డ పిఎసిఎస్ ప్రెసిడెంట్ శ్రీ నల్లపాటి చంద్రశేఖర రావు జిడిసిసి బ్యాంకుకు కూడా ప్రెసిడెంట్‌గా ఉన్నారు. అంతేగాక జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్‌కు మేనేజింగ్ డైరెక్టరు / యజమానిగా కూడా వున్నారు. డిసిసి బ్యాంకు నరసరావుపేట బ్రాంచి నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసిన ఆయా వ్యక్తులందరికీ శీతల గిడ్డంగి యజమాని హోదాలో త్రైపాక్షిక ఒప్పందాన్ని స్టోరేజి బాండ్‌ను వ్రాసి ఇచ్చారు.

జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్‌చే జారీ చేయబడి, సంతకం చేయబడిన స్టోరేజి బాండ్, త్రైపాక్షిక ఒప్పందంతో పాటుగా రైతులచే సమకూర్చబడిన దరఖాస్తుల ఆధారంగా బ్రాంచి రుణాలను మంజూరు చేసింది.

దస్తావేజులను పరిశీలించిన మీదట, త్రైపాక్షిక ఒప్పందంలో అన్ని రుణాలను కాకుండా బకాయిపడ్డ రుణాలకు మాత్రమే సంతకం చేయడమయింది. ఇది రికార్డులను సరిగా నిర్వహించలేదని వివరిస్తున్నది. బ్యాంకు 06-05-2010 నుండి 23-05-2013 వరకు 927 మంది రైతుల కోసం రూ.15,39,76,750/-లను మంజూరు చేసింది. అన్ని చెల్లింపులను రైతుల పొదుపు ఖాతాల ద్వారా చేయడమయింది. 11-08-2010 తేదీ నుండి రికవరీ ప్రారంభమయింది. రెమిటెన్స్ చలాన్లపై జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సిబ్బంది సంతకం చేయడం అనేది ఆశ్చర్యం కలిగించే విషయం.

31-01-2014 తేదీ నాటికి రూ.3,20,49,190/-ల మొత్తం మేర 244 కేసులు కాలాతీతమయినవిగా మారాయి. తనఖాపెట్టి శీతల గిడ్డంగిలో వుంచిన నిల్వలను వేలంపాట నిర్వహిస్తూ బకాయిపడ్డ మొత్తాలను రికవరీ చేయాలని రుణగ్రస్తుడు నుండి ఇంకా ఏదైనా మిగులును రికవరీ చేయవలసివున్నట్లయితే దానిని చట్టబద్ధ వర్తింపు ద్వారా చేయాలని ఒక నిర్ణయాన్ని తీసుకొంటూ, గుంటూరు జిల్లాకు సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగ్ కమిటీ 16-06-2014 తేదీగల నెం.324 ద్వారా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. వేలంపాటను నిర్వహించడానికి, మరియు డిప్యూటీ జనరల్ మేనేజరు (రుణాలు, అడ్వాన్సులు) ను సలహాను అడిగి, వేలంపాట ప్రక్రియను పర్యక్షించడానికి నరసరావుపేటలోని గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్‌కు అధికారాన్ని ఇవ్వడమయింది. రుణాలు డిఫాల్టు అయిన సదరు విషయాన్ని, వేలంపాట నిర్వహణను వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగింది. రుణ బకాయి మొత్తాన్ని రికవరీ చేయాలనే బ్యాంకు ఉద్దేశాన్ని శీతల గిడ్డంగి వారికి కూడా తెలియజేయడం జరిగింది.

కాలాతీతమైన 244 కేసులను మూడు దశలలో వేలం పాటకు ఉంచడమయింది. ఈ 244 కేసులలో 145 కేసులలో వేలంపాట నిర్వహించడం జరిగింది. రూ.1,36,23,545 ల మొత్తాన్ని పొందడమయింది. 16 కేసులను వేలంపాటకు ముందే మూసి వేయడం జరిగింది. 83 కేసులలో ఎటువంటి నిల్వలులేవు. ఈ తేదీ వరకు 170 మంది సభ్యులకు సంబంధించి అసలు క్రింద రూ.1,37,56,151/-ల మొత్తం బకాయిగా వుంది. 35 కేసులలో 17883 సంచులకుగాను 8768 సంచులు మాత్రమే వున్నాయి. అన్ని కేసులలో అర్బిట్రేషన్ రిఫరెన్సులను దాఖలు చేయడం జరిగింది. ఈ అవకతవకలన్నింటిపై 27-01-2015 తేదీన జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్ యజమానికి గుంటూరులోని జిడిడిసిబి లిమిటెడ్ సిఇఒ నోటీసును జారీ చేశారు.

ఈ కేసులో బ్యాంకు ప్రెసిడెంట్, శీతల గిడ్డంగి మేనేజింగ్ డైరెక్టరు ఒకరే వున్నారు. గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ప్రెసిడెంట్‌గా శ్రీ ఎన్. చంద్రశేఖర రావు అతనికి చెందిన శీతల గిడ్డంగిలో ఉత్పత్తిని ఉంచి బ్యాంకు రుణాలను మంజూరు చేస్తున్నప్పుడు శీతల గిడ్డంగిలో ప్రయోజనం నిహితమయివుందని ఎపుడూ కూడా ప్రకటించలేదు. బ్యాంకు, రుణగ్రస్తుడు, శీతల గిడ్డంగి మధ్య కుదుర్చుకొన్న త్రైపాక్షిక ఒప్పందం ఒక సరైన నమూనాలో లేదు. నిబంధనలు బ్యాంకు పక్షాన కంటే శీతల గిడ్డంగి పక్షాన స్పష్టంగా అనుకూలంగా కనబడుతున్నాయి. జొన్నలగడ్డ పిఎసిఎస్‌కు చెందిన నమూనాలకు వినియోగిస్తూ, వాటిపై జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్టాంపును అతికించడమయింది.

వారు బాధ్యతను కలిగివున్న వాటి కోసం శీతల గిడ్డంగి వద్ద నిల్వలను లభ్యంగా ఉంచకపోవడం అనేది ఆశ్చర్యం కలిగించే అంశం. రైతులచే ఉంచబడిన నిల్వల కోసం శీతల గిడ్డంగి బాధ్యత వహించలేదని స్పష్టంగా తెలియజేస్తున్నది. బ్యాంకు, శీతల గిడ్డంగి నిర్లక్ష్యానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రుణం కోసం బ్యాంకు సిఫారసు చేస్తున్నప్పుడు, వారి వద్ద వుంచిన సమగ్ర నిల్వల నిర్వహణ కోసం సకాలంలో రుజువును సమకూర్చి, సలహా ఇవ్వడం శీతల గిడ్డంగుల ప్రాథమిక విధి. నాణ్యత, పరిమాణంలో క్షీణత గురించి శీతల గిడ్డంగి రైతులకుగాని, బ్యాంకుకు గాని తెలియజేయాలి. బ్యాంకు చర్యను ప్రారంభించినపుడు మాత్రమే ఇది దృష్టికి వచ్చింది. ఇది నిల్వల క్షీణత గురించి వారు ఉద్దేశ పూర్వకంగానే మౌనంగా ఉన్నారనే అనుమానానికి దారి తీస్తున్నది. బ్యాంకుకు చేసిన త్రైపాక్షిక ఒప్పందంలోని నిబంధనలు, వారి స్టోరేజ్ బాండులోని నిబంధనలలో నిర్దిష్ట పరచినట్లుగా నిల్వల నాణ్యతను నిర్వహించడానికి గల హామీలను శీతల గిడ్డంగి నిలబెట్టుకోలేదు.

1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51 విభాగం క్రింద గుంటూరులోని గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ వ్యవహారాలలో విచారణ ఇప్పటికే పురోగతిలో ఉంది. దీనిని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ నిర్వహిస్తున్నారు. సంబంధిత వ్యక్తులందరిపై 1964, ఏపి సిఎస్ చట్టం నిబంధనలు మరియు నియమావళి క్రింద చట్టపరంగా ముందుకు వెళ్లటానికి వీలుగా ప్రస్తుత విచారణలోనే ప్రస్తావనలోగల అంశాన్ని కూడా చేర్చడమవుతుంది.

జొన్నలగడ్డలోని జీవన శ్రీ కోల్డ్ స్టోరేజి ప్రైవేట్ లిమిటెడ్ వద్ద తమ నిల్వలను తనఖాపెట్టిన రైతులకు జారీచేసిన తనఖా రుణాల మొత్తం సంఘటనలో సంభవించిన దొంగతనం, జరిగిన అనర్ధం, పాల్పడిన తీవ్ర అవకతవకల విషయంలో ప్రమేయం వున్న వారందరిపై నరసరావుపేటలోని నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషను స్టేషన్ హౌస్ ఆఫీసరు సమక్షంలో క్రిమినల్ ఫిర్యాదును దాఖలు చేయవలసిందిగా గుంటూరులోని జిడిసిసిబి సిఇఓను ఆదేశిస్తూ గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టరు ఉత్తరువులను జారీ చేశారు.

డిసిసిబి మేనేజింగు కమిటీతో కలుపుకొని, బాధ్యులైన వారందరిపై సివిల్, క్రిమినల్ చర్యను ప్రారంభించడమవుతుంది. చట్ట ప్రకారం శీతల గిడ్డంగిపై చర్యను ప్రారంభించవలసిందిగా జాయింట్ కలెక్టరును ఆదేశించడమవుతుంది.

**10.20PM (9)**

మిస్టర్ స్పీకర్: ఆంజనేయులు గారూ...

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, రాష్ట్రంలో అనేకచోట్ల కోల్డ్ స్టోరేజి (శీతల గిడ్డంగి) యాజమాన్యాలు రైతులను మోసం చేస్తున్నారు. మిర్చిపంట పండించిన రైతులు ఆ మిర్చిని కోల్డ్ స్టోరేజెస్‌లో దాచుకుంటుంటే కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యాలు మిర్చి రైతులను మోసం చేసినటువంటి సంఘటనలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. ఇటువంటి సంఘటనలపై ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాల్సిన ఆవశ్యకత చాలాఉంది. కోల్డ్‌స్టోరేజెస్‌లో కొన్నిచోట్ల స్టోరేజ్ కాబటి ఉన్నటువంటి సరుకు స్థానంలో నాసిరకమైన సరుకును ఉంచి కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యాలే కోల్డ్‌స్టోరేజెస్‌ను తగలబెట్టినటువంటి సంఘటనలు కూడా ఉన్నాయి. అనంతరం ఇన్స్యూరెన్స్ క్లైమ్ చేసి ఒక్కరూపాయి కూడా రైతులకు ఇవ్వకుండా కోల్‌స్టోరేజ్ యాజమాన్యమే బాగుపడ్డారు.

రైతులకు జరిగిన అన్యాయాలు అనేకం ఉన్నాయి. ఈమధ్య ఒక విచిత్రమైన సంఘటన వెలుగులోకి వచ్చింది, నరసరావుపేట దగ్గరున్న జొన్నలగడ్డ "జీవన్‌శ్రీ కోల్డ్‌స్టోర్టేజి ప్రైవేట్ లిమిటెడ్" ప్రమోటరు నల్లపాటి చంద్రశేఖరరావు గారు, ఆయన "జీవన్ శ్రీ కోల్డ్‌స్టోరేజ్" ద్వారా రైతులను మోసం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. జనవరి 14వ తేదీన మీరు జీడీసిసి బ్యాంకుకు బ్యాలెన్స్ కట్టాలి అంటూ వచ్చిన నోటీసులు అందుకొని రైతులు ఆశ్చర్యపోయారు. రైతులు కోల్డ్‌స్టోరేజ్‌లో దాచుకున్న సరుకుకు డబ్బులు రాలేదు, సరుకు మాయమైపోయింది. ఇంకా మీరే డబ్బులు చెల్లించాలి అంటూ రైతులకు నోటీసులు రావడంతో రైతులు దగాకు,

మోసానికి గురయ్యామని తెలుసుకున్నారు. అందుకు కారణం ట్రైపార్టీ అగ్రిమెంట్ బ్యాంకు, బారోయరు, కొల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం మధ్య ఉన్న ట్రైపార్టీ అగ్రిమెంట్‌లో అనేక అవకతవకలు లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. పూర్తిగా కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యానికి అనుకూలంగా ట్రైపార్టీ అగ్రిమెంట్ తీసుకొని రైతుల్ని మోసం చేసేందుకు అవకాశం ఏర్పడింది. జీ.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ గానూ, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం గానూ నల్లపాటి చంద్రశేఖరరావు గారు ఒక్కరే కావడం రైతులను మోసం చేయడానికి తనకున్న అధికారాన్ని ఉపయోగించి బ్యాంకు సిబ్బందిపై వత్తిడి తీసుకొచ్చి అవకతవకలుకు పాల్పడటం జరిగింది, అందువల్ల రైతులు నష్టపోయి ఉన్నారు.

మొదటిసారి ఆక్షన్ జరుగుతున్నట్లు తెలుసుకొన్న కొద్దమంది రైతులు వెళితే, అక్కడ అసలు సరుకే (స్టాక్ నిల్వలు) లేదు. ఆక్షన్ వాయిదా అన్నారు, సరుకు లేకుండానే ఆక్షన్ జరిపినట్లు చూపించారు. ఆ స్టాక్ అంతా ఏమయిపోయందనేది ఈరోజు ప్రభుత్వం ఎంక్వాయిరీ చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాదు బ్యాంకు లెక్కల ప్రకారం ఆక్షన్ జరిగినట్లు చూపించిన తేదీ నాటికి మార్కెట్‌రేటు సుమారు రూ.7500/- నుండి రూ.8500/- ఉండగా, మార్కెట్ రేటు రూ.3600/-గా చూపించి రైతులను దగా చేశారు. కాబట్టి ఇప్పుడు ఆక్షన్ జరిపిన తేదీ నాటికి మార్కెట్ ధర ఏదైతే ఉందో ఆ ధరను పరిగణనలోకి తీసుకొని రైతులకు సొమ్ము చెల్లించాల్సిన బాధ్యత ఉంది. దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. స్టాక్ డిఫెరెన్స్ 8768 టిక్కీలు (సంచులు) తగ్గాయని లెక్కలు చూపించారు. ఆ తేడాను కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యం బరువు తేడాలో చూపించారు. సరుకు బరువులో తేడాలు అంటే 10శాతమో, 20శాతమో బరువు తగ్గుతుంది కాని ఉద్దేశపూర్వకంగానే కోల్డ్‌స్టోరేజ్ యాజమాన్యమే సరుకును అమ్ముకొని రైతులకు అన్యాయం చేయడం జరిగింది.

**10.30 am (10)**

నిజంగా స్టాక్ డిఫరెన్స్ వచ్చినప్పుడు కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం పోలీసు కంప్లైంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. పోలీసు కంప్లైంట్ ఇచ్చి, దానిని రికవరీ చేయాల్సిన బాధ్యత ఉంది. కానీ, కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదు అనేది ఈరోజు ప్రభుత్వం ఎంక్వాయిరీ చేయవలసిన విషయం. ఇది ఉద్దేశ పూర్యకంగా రైతులను మోసం చేయడమే కాబట్టి, పోలీసు కంప్లైంటు ఇవ్వలేదు. వాస్తవానికి స్టాక్ డిఫరెన్స్ రాలేదు. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యమే ఆ స్టాకు అమ్ముకున్నదనేది చాలా వాస్తవం. ఆ విధంగా రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. మరోపక్క రూ.8,000 లు ధర ఉంటే రూ.3,600 కే అమ్మకం చూపించారు. అదేమంటే క్వాలిటీ తగ్గిందని చెప్పి రైతులకు సమాధానం చెప్పారు. క్వాలిటీ తగ్గితే insurance ఉంటుంది. ఆ insurance' ని ఎందుకు claim చేయలేదని అడుగుతున్నాను. Insurance claim చేయాల్సిన బాధ్యత cold storage యాజమాన్యం మీద ఉంది. కానీ, వాళ్లు insurance claim చేయలేదు. ఉద్దేశపూర్వకంగానే వాళ్లు స్టాకు అంతా అమ్ముకొని రైతుల్ని మోసం చేయడం జరిగింది. Cold

storage లో స్టాక్‌ను అమ్ముకొన్నప్పటికీ, స్టాక్ లేకుండానే auction జరిగిందని చూపించడంతో, GDCC Bank లో కొంతమంది బ్యాంక్ అధికారులు, cold storage యాజమాన్యంతో కుమ్మక్కవడం జరిగింది. దీనివలన 927 మంది రైతులకు అన్యాయం జరిగింది.

అదేవిధంగా పెద్ద ఎత్తున రూ.15,39,76,750 లు రైతుల పేరుతో రుణాలు చూపించి, 927మంది రైతులను మోసం చేశారు, దగా చేశారు. కేవలం నామమాత్రం ఒకొక్కటికీ రూ.1000 నుంచి రూ.2,000 లు మాత్రమే ఇచ్చి, మిగిలిందంతా కూడా cold storage యాజమాన్యం దగా చేసింది. దీనిమీద ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. మరి అలాగే, ఆనాటి శ్రీ నల్లపాటి చంద్రశేఖర్‌రావుగారు ఎవరైతే కోల్డ్ స్టోరేజ్ యాజమాని ఉన్నారో, ఆయనే కాంగ్రెస్ పార్టీ తరపున GDCC Bank Chairman గా ఉన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అండదండలతోనే ఈ బాస్ రైతులను మోసం చేయడం, ఈ అవకతవలకు పాల్పడడం జరిగింది. అంతేకాదు, ఆయన కుమారుడు శ్రీ నల్లపాటి రామచంద్ర ప్రసాద్. ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా చురుగ్గా తిరుగుతుంటాడు అధ్యక్షా. ఆవిధంగా రెండు పార్టీల యొక్క సపోర్ట్ తీసుకున్నాడు కాబట్టి, రైతులకు ఇంత అన్యాయం జరిగినా, రైతులు మొత్తుకున్నా గాని, రైతులకు న్యాయం జరగలేదు. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని, ఈమధ్య రైతులందరూ వెళ్లి జాయింట్ కలెక్టరుగారికి మళ్లీ ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా దీనిమీద చర్యలు తీసుకుని, అవసరమైతే cold storage యాజమాన్యం ఆస్తుల్ని auction పెట్టి అయినా సరే, రైతులకు న్యాయం చేయాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదేవిధంగా భవిష్యత్తులో కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టిన ఏ రైతుకు కూడా నష్టం జరగకుండా ఉండాలంటే, tri-party Agreement, Government కొన్ని specifications ఇచ్చి, రైతులకు న్యాయం జరిగే విధంగా Government, tri-party Agreement standard చేసి, అదే అగ్రిమెంట్, అన్ని cold storage లో అమలు అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను. అలాగే రైతు పెట్టిన ప్రతీ స్టాక్ కూడా bar-coding ఇచ్చి, computerization చేసి, రైతుల స్టాక్ misuse అవ్వకుండా, ఇలా cold storage యాజమాన్యాలు అమ్ముకోకుండా, bar-coding ఇచ్చి, computerization చేసి, రైతులు పెట్టిన స్టాక్‌కు కూడా అన్ని cold storages లో రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది. భవిష్యత్‌లో రైతులకు నష్టం జరగకుండా వెంటనే తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః తెనాలి శ్రావణ్‌కుమార్.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు ఈ అంశం మీద చాలా important public attention అవసరం ఉంది. Rule 74 ఏమిటి అని గౌరవ ప్రతిపక్ష నాయకుడుగారు అడగటం ఆశ్చర్యమేసింది. ఎందుకంటే రైతులు రాష్ట్ర వ్యాప్తంగా primary sector లో ఉన్న Agriculture లో పంట పండించినప్పుడు, పండించిన పంటకు సరైన సమయంలో గిట్టుబాటు ధర లేకపోతే, వాళ్లు cold storage facilities ను వాడుకొని, మిర్చి గానీ, ఈరోజున పండ్లు వస్తున్నాయి. Horticulture లో వచ్చిన ప్రతీ పంట గానీ, చింతపండు గానీ... ఈరోజు cold storage లో ఉంచని ఉత్పత్తులు లేవు. అన్ని ఉత్పత్తులూ cold storage లో పెడుతున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా వీటిని encourage చేస్తే ఎప్పుడైతే గిట్టుబాటు ధర గానీ, మార్కెట్ రేటు గానీ, రైతుకు అనుకూలంగా ఉంటుందో, అప్పుడు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుంది. అందుకోసమే ఈ cold storage లో పెడతాడు. ఇలాంటి అంశంలో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోతున్నారు. ఒకచోట కాదు అధ్యక్షా, గత 4వ శాసనసభలో నేను ఈ అంశాన్ని కూడా ప్రస్తావించాను. Cooperative Banks, Bank President రైతుల పేరుమీద loans తీసుకొంటున్నారు. అది రైతులకు తెలియట్లేదు. రైతులకు ఎప్పుడు తెలుస్తుందంటే, తీసుకున్న అమౌంట్స్ వాళ్లు కట్టనప్పుడు, ఆ రైతుకు నోటీసు వెళ్లినప్పుడు, అప్పుడు మాత్రమే తెలుస్తుంది. కడప, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల్లో రైతుల పేరు మీద లోన్లు తీసుకోవడమనేది ఒక ఆనవాయితీగా మారింది. అనేక అంశాల్లో ఇది జరుగుతున్నది. What am I trying to explain is.. ఇది చాలా ముఖ్యమైన అంశం అని. రైతులకు సంబంధించిన అంశం అని, అంతేగాకుండా కుంభకోణాలు జరుగుతున్నాయని. (ప్రతిపక్ష నాయకునిచే అభ్యంతరం) ఆయన మాట్లాడిన దానికే సార్ నేను చెబుతున్నాను.

MR SPEAKER: O.k. please brief.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్: ఊరకే నేనేం చెప్పట్లేదండీ. రైతుల గురించి వద్దంటే చెప్పండి, రైతుల గురించి మాట్లాడొద్దంటే గొడవ లేదు. ఆ మాట చెబితే మాట్లాడకుండా ఉంటాను. కాబట్టి cold storage గురించి, గుంటూరు జిల్లాను ఎందుకు మేము మెన్షన్ చేశామో అది కూడా చెప్పాలి కదా అధ్యక్షా. మిర్చి కోల్డ్ స్టోరేజీలకు గుంటూరు జిల్లా పేరుగాంచినది. గుంటూరు అంటే మిర్చి, మిర్చి అంటే గుంటూరు. మరి గుంటూరులో cold storages విపరీతంగా ఉన్నాయి. ఆ యాజమాన్యాలు recent గా చిలకలూరిపేట దగ్గర ఎడ్లపాడులో కూడా ఒక cold storage కాలిపోయిన సంఘటన తమ దృష్టికి వచ్చే ఉంటుంది. ఈ రకంగా cold storage యాజమాన్యం రైతులను మోసం చేస్తున్నారు. Particular'గా ఈ issue లో అయితే దారుణం. వాళ్లకి responsibilities ఏంటీ అనేది కూడా మనం చూడాలి. What is the responsibility of Cold Storage? అది చూసుకుంటే మనం clear గా Agreement కు రావాలి. It should be a Tri- Party Agreement, between the Farmer, Cold Storage Manager or Management and they have to issue a pledge document. ఆ డాక్యుమెంట్ తీసుకుని రైతు రెండవ పంటను వేసుకోవడం కోసం, ఆ

పెట్టిన స్టాక్‌ను తీసుకుంటే automatic గా బ్యాంకుకు వెళ్లి against that loan తెచ్చుకొంటాడు. ఆ లోన్ తెచ్చుకున్న విషయం రైతుకు తెలియలేదు. ఇక్కడ ప్రత్యేక అంశం అది. దాదాపు 924 మంది రైతులు. అసలు ఇది ఎందుకు పెద్ద organized గా చేశారంటే ఏ PACS ఉందో, గౌరవ సభ్యులు ఆంజనేయులుగారు చెప్పలేదు. PACS, జొన్నలగడ్డ. ఆ PACS అధ్యక్షుడు ఎవరూ అంటే చంద్రశేఖరరావుగారు. ఆయనే మళ్లీ GDCC Bank Chairman. ఆయనే Cold Storage యజమాని. ఈ మూడింటికి సంబంధించి, అంటే ఆయనే కావాలని ఈ యొక్క కుంభకోణాన్ని జరిపించిన విషయాన్ని తమ దృష్టికి, సభ దృష్టికి, గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురావాలన్నదే నా ఉద్దేశం. అందుకే వివరాలు చెప్పాను. కోట్ల రూపాయల కుంభకోణమిది. ఈ రైతులు ఎక్కడెక్కడ ఉన్నారు? రైతులు ఒక్క పల్నాడు ప్రాంతమే కాదు, ప్రకాశం జిల్లా, దోర్నాల నుంచి, గుంటూరు చుట్టుపక్కల రైతులు కూడా ఉన్నారు. వీళ్లందరూ కూడా స్టాక్ పెట్టారు. నమ్మకం అధ్యక్షా. ఎందుకు inferior quality వచ్చిందంటారు? అసలు బ్యాగులు ఎందుకు లేవు అంటారు? Inferior quality రాడానికి యాజమాన్యం బాధ్యత. యాజమాన్యం సరైన temperature maintain చేయలేదు. యాజమాన్యం స్టాకు సంబంధించిన విషయాలు ఎప్పటికప్పుడు చెప్పాలి. ఇదేమి తెలియజేయకుండా, అసలు కొన్నింట్లో అయితే, ఉదాహరణకు చెబుతున్నాను.

MR SPEAKER: O.k. please be brief.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ః సార్ సార్ ఒక్క నిమిషం, చాలా ముఖ్యమైనది. 83 కేసుల్లో, 244 కేసుల్లో Auction పెట్టారు. అందులో 83 కేసుల్లో స్టాకు లేదు. మళ్లీ balance 170 ఉంటే, 135 కేసుల్లో no stock. 17,883 bags లేవు. అంటే దీని అర్థం ఏమిటి? ఆ document, Tri- Party Agreement ఏదైతే ఉందో, ఆ కాపీని తీసుకెళ్లి, Cold storage లో ఇస్తే, రుణం అయిపోయిన తర్వాత వాళ్లు అమ్ముకోవడానికి అవకాశం ఉంది.

**10.40AM (11)**

అధ్యక్షా, రైతుకి సంబంధం లేకుండా, రైతుల consent లేకుండా ఆ బ్యాగులు ఏమైనాయి? దీనికి బాధ్యత ఎవరిది? బాధ్యత వహించాల్సిన కోల్డ్ స్టోరేజ్... అంటే, ఇక్కడ కోల్డ్ స్టోరేజ్ గురించి మాట్లాడడం లేదు. PACS అధ్యక్షుడు, GDCC Bank, GDCC Narasaraopet Branch & Cold Storage... ఈ నలుగురూ, అందులో ఉన్న అధికారులూ మరియు ఆ ఛైర్మన్ గారు. ఇంత మంది కలిసి 15 కోట్ల రూపాయలు రైతుల పేరు మీద బినామీ లోన్లు తీసుకొని, రైతులకు తెలియకపోతే, తరువాత రైతులకు చర్యలు తీసుకుంటామని బ్యాంకు ద్వారా నోటీసులు వచ్చి, వాళ్ళ స్టాకును ఆక్షన్ వేస్తారని రైతులకు తెలిసినప్పుడు, ఆ రైతులు ఆశ్చర్యపోయి అడిగితే... స్టాకు లేదనీ, లేదంటే.... మీరిచ్చిన క్వాలిటీ లేని మిర్చీ ఉందని చెప్తున్నారు. క్వాలిటీ లేని మిర్చి ఉన్నదానికి రైతు ఏ రకంగా బాధ్యత? నమ్మి కోల్డ్ స్టోరేజ్‌లో

పెడుతున్నప్పుడు, క్వాలిటీ, క్వాంటిటీ ఎంత ఉందనేది సర్టిఫై చేయాల్సిన బాధ్యత కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానిది. అది చూసుకొని లోన్ ఇవ్వాల్సిన బాధ్యత బ్యాంకుది. అయితే దీన్ని లోన్ అకౌంట్‌లో చూపించకుండా, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్‌లో చూపించారు. నేను చెప్పదలచుకున్న విషయం అదే.

అధ్యక్షా, మనం ఏదైనా బ్యాంకులో లోన్ తీసుకుంటే, ఆ లోన్ లోన్ అకౌంట్ మీద ఉంటుంది. కానీ, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ద్వారా చేస్తున్నారు. అంటే, రైతులకు తెలియకుండానే వాళ్ళ సంతకాలు తీసి, వాళ్ళ ఫోటోలు సంపాదించి సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్స్ తీసి, అవసరమైనప్పుడు జమ వేసుకుంటూ, మిగిలివాళ్ళకు వేయలేదు కనుక, నోటీసులు ఇచ్చి ఆక్షన్ వేయాల్సిన పరిస్థితి వచ్చింది. It is an organized crime. పెద్ద మనుషుల ముసుగులో ఉన్న బ్యాంకు ఛైర్మన్ గారు, పి.ఎ.సి.ఎస్. ప్రెసిడెంట్ గారు ఒక్కరే అయ్యుండి, యాజమాన్యం కూడా వారే అయ్యుండి, ఒక Organized Crime ని నడిపిన వ్యక్తి మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అంతేకాదు, రైతులకు ఏవిధమైన నష్టం కలిగించారో ఆ నష్టాన్ని భర్తీ చేయాల్సిన బాధ్యత ఉంది. వారి చేతనే రైతులు బ్యాంకులకు కట్టాల్సిన అమౌంటులను బ్యాంకులకు జమ చేయించాలి. Cooperative Act ప్రకారం action తీసుకోవాలి. దానివల్ల కుదరకపోతే, Revenue Recovery Act పెట్టి Immediate గా ఆస్తులను జప్తు చేసి, ఇటు బ్యాంకుకీ, అటు రైతులకూ ఇద్దరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ప్రత్యేకంగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నమస్కారం అధ్యక్షా.

MR.SPEAKER : Is there any thing........., అందరు signatories మాట్లాడాలంటే కష్టం. If you want to speak, please be brief to one or two thing. Only clarification, not speech.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో సహకార చట్టాన్ని తీసుకురావడం ద్వారా సహకారరంగాన్ని సమర్థవంతంగా, శక్తివంతంగా రూపొందించి, అక్కడున్న పరిస్థితులకు ఆనుగుణంగా అభివృద్ధి జరిగేందుకు ఈ వ్యవస్థని ఈ రాష్ట్రంలో అమలు చేసుకుంటున్నాం. ముఖ్యంగా మా జిల్లాలో దాదాపు 168 ప్రాథమిక వ్యవసాయ సంఘాలున్నాయి. దాదాపు 150 పని చేస్తున్నాయి. ఎందుకు నేనింత ప్రత్యేకంగా దీన్ని mention చేస్తున్నానంటే, అనేక బ్యాంకుల్లో అనేక సందర్భాల్లో అవకతవకలు జరుగుతున్నాయని పుంఖానుపుంఖాలుగా గత నాలుగు సంవత్సరాల నుంచి every alternative day ఏదో ఒక పేపర్లో వస్తూ ఉన్నాయి.

అధ్యక్షా, అయితే, మొట్టమొదటి సారిగా 2014 తరువాత మాత్రమే, వీటి మీద ఎంక్వైరీ జరుగుతోంది. ఈ ఎంక్వైరీల్లో అనేక రకాలైన వాస్తవాలని వెలికి తీసుకురావడం,

అక్కడున్న ఆరోపణలకు తగ్గట్లుగా అక్కడున్న వాస్తవాలను గ్రహించి వారి మీద చర్యలు తీసుకుంటున్నారు. రికవరీ కూడా జరుగుతోంది.

ప్రత్యేకంగా ఈ కోల్డ్ స్టోరేజ్‌లకు సంబంధించి, ప్రొప్రైటరీ proprietary concerns గా, నియమ నిబంధనలు ఏమాత్రం సక్రమంగా లేకుండా నిర్మాణం జరుగుతున్నాయి. అధ్యక్షా, ఆ నిర్మాణం కూడా ఎలా జరుగుతోందంటే, సరిగ్గా Fire Insurance, Fire permission లేవు, norms లేకుండా Cold Storage Temperatures maintain చేయకుండా, regular గా mechanical measures చేయకుండా ఉండడం వల్ల నష్టం సంభవిస్తోంది. దీనికొక వ్యవస్థను రూపొందించి, గైడ్‌లైన్స్‌ను ఫిక్స్ చేయాల్సిన అవసరముంది. అధ్యక్షా, అంతేకాకుండా cold storages ను individual, proprietary concerns, partnership concerns గా ఎవరికి వాళ్ళు స్టార్ట్ చేయడం, కట్టుకోవడం జరుగుతోంది. వాళ్ళు బ్యాంకర్స్ దగ్గరకు వెళ్తున్నారు. బ్యాంకర్స్ కూడా రైతుల మీద rely కాకుండా, వీళ్లమీద rely అవుతున్నారు. వీళ్ళని Brokers, Commission Agents గా పెట్టుకుంటున్నారు. రైతులకు విలువ ఇవ్వకుండా, రైతుల మీద rely కాకుండా, రైతుల విశ్వాసాన్ని చూరగొనకుండా బ్యాంకులూ, బ్యాంకులతోపాటు ఎవరైతే ప్రాథమిక సంఘాలూ, కోల్డ్ స్టోరేజ్ వాళ్ళూ ఉన్నారో, వాళ్ళిద్దరి combination తో రైతుకు న్యాయం జరుగుతుందా, అన్యాయం జరుగుతుందా అనేది చూడకుండా, రైతుకు నష్టం కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఈ నష్టం జరుగుతోంది.

అధ్యక్షా, ప్రస్తుత కేసు విషయంలో, ఈ ప్రత్యేకమైనా అంశాన్ని పరిగణనలోనికి తీసుకొని చూసినట్లైతే, జొన్నలగడ్డ సొసైటీ, జీవన్ శ్రీ కోల్డ్ స్టోరేజ్, ఎవరైతే డిసిసి బ్యాంకు చైర్మన్‌గా ఆ కాలంలో పనిచేస్తూ ఉన్నారో, ఆ ముగ్గురూ ఒక్కరికే సంబంధించిన వ్యక్తులు. ఈరోజు farmers కు సంబంధించిన అంశాలు ఎక్కడా ప్రస్తావన జరగడంలేదు. రిపోర్టు మొత్తం చూసినట్లైతే, ఎవరైతే అక్కడ స్థానికంగా బ్యాంకర్‌గా ఉన్నారో, ఎవరైతే డిసిసి బ్యాంకు చైర్మన్‌గా ఉన్నారో, జీవన్‌శ్రీ అధినేత ఎవరైతే ఉన్నారో... ఈ ముగ్గురూ ఒక్కరే కాబట్టి ఈ వ్యవహారం జరుగుతోంది. ఎంత మోసం జరిగిందో ఒకసారి ఆలోచన చేయండి. కాబట్టి, మీ ద్వారా నేను మంత్రిగారికి చెప్పేదేమంటే, కోల్డ్ స్టోరేజ్ మీద యాక్షన్ తీసుకోవాలి, బ్యాంకు ప్రెసిడెంట్‌గా ఎవరైతే ఉన్నారో, అప్పుడు అక్కడ సిబ్బంది ఎవరైతే ఉన్నారో వాళ్ళ మీద యాక్షన్ తీసుకోవాలి. అంతే కాకుండా, దానికి రిజల్యూషన్స్ పాస్ చేసి, ఒకే బ్యాంకు ద్వారా అంత పెద్ద ఎత్తున వ్యవహారాలు జరిగినాయో ఆ వ్యవహారాల మీద యాక్షన్ తీసుకోవాలి. 15 కోట్ల రూపాయల transactions ఎలా జరిగాయనే దాని మీద కూడా each transaction ను evaluate చేసే కార్యక్రమాన్ని తీసుకోవాల్సిన అవసరముంది. నేను మీ ద్వారా ఒక్కటే అడుగుతున్నాను. సభా సంఘాన్ని వేయండి, వాస్తవాలను తీయండి. అక్కడున్న కోల్డ్ స్టోరేజెస్ మీద కూడా సభా సంఘాలు జరగాలి. ఎందుకంటే అక్కడ అనేక రకాలైన అవకతవకలు జరుగుతున్నాయి. అభివృద్ధి జరగాల్సిన ప్రదేశంలో, రైతులకు న్యాయం జరగాల్సిన ప్రదేశంలో రైతులకు అన్యాయం

జరిగేవిధంగా, every alternative year ఏదో ఒక కోల్డ్ స్టోరేజ్ తగలబడడం, అక్కడ వేలాది మంది రైతులు రోడ్లమీదకు రావడం మనం చూస్తున్నాం. అక్కడకు Insurance Companies వస్తాయి, డబ్బులు వస్తాయి అని చెప్తున్నారు.

అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. కోల్డ్ స్టోరేజ్ కెపాసిటీ ఎంత? దాని వ్యాల్యూ ఎంత? ఈ రెండింటికి ముందుగా ఎందుకు బ్యాంకు గ్యారెంటీ తీసుకోవడం లేదు? బ్యాంక్ గ్యారెంటీ లేకుండానే బ్యాంకర్లు అనుమతించకుండానే అక్కడ కోల్డ్‌స్టోరేజ్ పెట్టడమేమిటి? అక్కడి నుండి తీసుకోవడమేమిటి? రైతులకు అప్పు ఇచ్చినట్లుగా రాసుకోవడమేమిటి? Farmers consent లేకుండా disbursement జరగడమేమిటి? What the Clause-6 says? ఈ రిపోర్టులోని క్లాజ్-6 ప్రకారం, వాళ్ళు సబ్మిట్ చేసినప్పుడు ఒక వోచర్ ఇస్తారు, ఆ వోచర్‌ను రైతకూ, బ్యాంకుకూ ఇస్తారు. ఆ బ్యాంకుకు ఏమనిస్తారు? బాండ్ ద్వారా మీ సరుకుని ఇక్కడ పెట్టుకున్నాము. బ్యాంకరుకూ, రైతుకూ మధ్యవర్తిగా కోల్డ్ స్టోరేజ్ ఉండాల్సివుంటే, ఆ వ్యక్తి, మధ్యవర్తి కాకుండా, దళారీగా మారి, మొత్తం తానే అయ్యి కబళించే వ్యవహారం వస్తోంటే, ఈ సమాజంలో ఓపెన్‌గా ఇంత నష్టం జరుగుతోంటే, రైతుకు అన్యాయం జరుగుతోంది. సహకార రంగంలో ముఖ్యంగా రైతుకు ఎక్కడైతే న్యాయం జరగాలో, అక్కడే అన్యాయం జరుగుతుంటే, మీరు దీన్ని చిన్న విషయంగా భావించకూడని ఈ సందర్భంగా మనవి చేసుకుంటూ, మీరు దీన్ని ఒక చిన్న విషయంగా భావించి కేసుకు మాత్రమే పరిమితమైతే మాత్రం నష్టం జరుగుతుంది. మొత్తం రాష్ట్రంలోని రైతులందరినీ కాపాడేవిధంగా ఈ సభ దీన్ని పరిశీలించి, సభా సంఘాన్ని వేయవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER : Suryarao garu... Please be brief, 2 minutes.

10.50 AM (12)

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా. రైతు ప్రయోజనాలను దోపిడీ చేస్తున్నారన్న విషయాలు చాలా విన్నాను. అవి అనేక రకాలుగా రైతుకు నకిలీ విత్తనాలు ఇచ్చే సందర్భాలను మనం గమనించాం. రైతులకు సాగునీరు అందించే సందర్భంలో రైతు దగాపడుతున్న విషయాల్ని మనం చర్చించుకున్నాం. ఇవాళ రాష్ట్రం యావత్తు ఒకేసారి నివ్వెరపోయేవిధంగా పెద్ద మోసం రైతులపక్షానికి జరిగింది. కోల్డ్ స్టోరేజ్ అనే మార్గం ద్వారా, కోల్డ్ స్టోరేజ్‌లో రైతులందరి outputs ఉన్నాయో వాటన్నింటినీ కోల్డ్ స్టోరేజ్‌లో నిలువచేసుకోండి. మీకు ఎప్పుడైతే ఆర్థికపరమైన అభివృద్ధి కనబడిందో వాటిని మీరు తీసుకొని వెళ్లి మీ వ్యాపారాలకు గానీ, వ్యవసాయానికి గానీ కావలసిన రుణాలు మీరు తీసుకోవచ్చుననే ఒక లక్ష్యంతో పెట్టినది. నాకు ముందు పెద్దలు మాట్లాడిన ప్రకారం చూస్తే 927 మంది రైతులు ఇవాళ కోల్డ్ స్టోరేజ్ విషయంలో యాజమాన్యం ద్వారా మోసపోయారు. మోసపోవడమే

కాకుండా కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరచుకున్న ఉత్పత్తులు ఉన్నాయో వాటిపై కూడా బ్యాంక్ లోన్ తీసుకొని, రైతుల పేరున బ్యాంక్ లోన్ తీసుకున్నారు. రైతు పండించిన పంటనంతా స్టోరేజ్ రూంలో పెట్టుకున్నారు. వీటిని అనేకానేక రూపాల్లో అంటే అగ్నిప్రమాదం వల్ల, షార్ట్ సర్క్యూట్ వల్ల ఒక రకంగా కాదు ఏరకంగా రైతుని ఈ రాష్ట్రంలో, ఈదేశంలో ఏవిధంగా దగా చేయాలో, మోసగించాలో అన్ని రకాలుగా రైతు దగా పడుతున్నాడు.

నేను ఎక్కువ సమయం తీసుకోను. నా ముందు మాట్లాడిన సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు ఒక House Committee వేయమని చెప్పారు. ఈ వివరాలు మనం బయటపెట్టాలి. సభముందుకు రావాలి ఇలాంటి దోషులను శిక్షించాలి లేదా దగా పడ్డ రైతుల ప్రయోజనాలు కాపాడుతూ వారికి ఉన్న ఆర్థికపరమైన ప్రయోజనాలు ఉన్నాయో వాటిని వారికి ఇచ్చేవిధంగా మనం చేయాలంటే, ఇది ఒక బహిర్గతమైనటువంటి ఒక దగా, ఒక మోసం. దీనిని ఒక ఎంక్వైరీ అనో, ఒక ఆఫీసర్‌నో నియమించి రిపోర్టు పంపించమనడం కాదు గానీ అవసరమైతే ఈ కోల్డ్ స్టోరేజ్‌లు ఏయే జిల్లాల పరిధిలో ఉన్నాయో వారందరినీ శాసనసభ్యులతో ఒక హౌజ్ కమిటీగా వేసి ఎంక్వైరీ చేసి రైతు యొక్క ప్రయోజనాల్ని, దగాపట్ట రైతులను మనం ఆదుకోవల్సిన అతి ముఖ్యమైన విషయం మనపై ఉన్నదన్న మాట మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (నరసరావుపేట): కృతజ్ఞతలు అధ్యక్షా. ముఖ్యంగా గౌరవసభ్యులు చెప్పినట్లు మొత్తం 927 మంది రైతులు లోన్ తీసుకుంటే లోన్ మొత్తం రూ.15.40 కోట్ల చిల్లర అయితే రైతులు ఈ విషయంలో కట్టింది ఇప్పటిదాకా రూ16.22 కోట్లు. ఎంక్వైరీలో తేలిన విషయమేమంటే కేవలం 179 మంది బాకీ ఉన్నది రూ.1.37 కోట్లు ఇది తేలాల్సిన విషయం. రూ.1.37 కోట్ల కోసం ఈరోజు calling attention to a matter of urgent public importance. అని ఈరోజు మనం పెట్టుకున్నాం. ఈరోజు అగ్రిగోల్డ్‌లో 40 లక్షల మంది బాధితులు ఉంటే కొన్ని వేల కోట్లు ఈవాళ దుర్వినియోగం జరుగుతుంటే ఈ సభ దాని గురించి చర్చించకపోవడం చాలా బాధాకరమని నేను భావిస్తున్నాను.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇక్కడ ముఖ్యమైన విషయమేమంటే నల్లపాటి చంద్రం గారు పీఏసీఎస్ అధ్యక్షులుగా 2013లో చైర్మన్‌గా దిగిపోవడం జరిగింది. 2014లో ఆక్షన్ వేశారు. 2013 నుంచి 2014 వరకు కూడా రైతులకు బ్యాంకులు ఎందుకు నోటీసులను ఇవ్వలేదని ఈరోజు మనం ఎంక్వైరీ చేయాల్సి ఉంది. 2014లో ఎంక్వైరీ వేసిన తరువాత రూ.1.36 కోట్లు తేడా ఉందని తేల్చడం జరిగింది. రైతులకు నోటీసులు ఇచ్చారా లేదా? ప్రతి సంవత్సరం రైతులకు నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. 2011 లో లోన్లు తీసుకున్నారు. లోను పరిమితి సంవత్సర కాలం. ప్రతి సంవత్సరం

నోటీసులు ఇచ్చారా లేదా? నోటీసులు ఇస్తే 2011 నుంచి 2014 వరకు బ్యాంక్ వారు ఏమి చేశారు? ఇది తేలాల్సిన  అవసరం ఉంది.

అలాగే రెండు విషయాలు అధ్యక్షా. ఒకటి కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యాలు, రెండవది GDCC Bank. గుంటూరు జిల్లాలో దాదాపు 200 నుంచి 300 కోల్డ్ స్టోరేజ్‌లు ఉన్నాయి కేవలం ఈ ఒక్క కోల్డ్ స్టోరేజ్ గురించే ఎందుకు ఈరోజు ఎంక్వైరీ జరుగుతోంది? అన్ని కోల్డ్ స్టోరేజ్‌లలో కూడా ఇదే రీతిలో అన్యాయం, అక్రమం జరుగుతోంది. చాలా మంది రైతులు నష్టపోతున్నారు. అలాంటి విషయంలో ఈరోజు నేను అడిగేది ఒకటే ఎన్నో కోల్డ్ స్టోరేజ్‌లు తగలబెట్టి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేస్తున్నారు. ఎన్నో కోల్డ్ స్టోరేజ్‌లలో రైతులకు అన్యాయం జరుగుతోంది. అలాంటప్పుడు సభాసంఘం అన్ని కోల్డ్ స్టోరేజ్‌లపై ఎంక్వైరీ చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంలో నేను గుర్తు చేస్తున్నాను.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మరలా బల్లలు చరిచారు)

అలాగే జిడిసిసి బ్యాంక్ అన్నారు. జిడిసిసి బ్యాంక్‌లో  ఎక్కడ అవినీతి జరిగిందో తప్పకుండా ఎంక్వైరీ జరగాల్సిన అవసరం ఉంది. కాదనడం లేదు. కానీ ఈ ఒక్క విషయంలోనే మీరు ఇంత పర్టిక్యూలర్‌గా ఈ అంశాన్ని తీసుకొచ్చారో ఒకసారి తెలియజెప్పాలని నేను భావిస్తున్నాను.

ఈరోజు కోల్డ్ స్టోరేజ్‌లు వీటన్నింటిపై ఒక ప్రభుత్వ అధికారిచే ఎంక్వైరీ చేయించాలంటున్నారు.  ఆ అధికారిపై ప్రభుత్వ ఒత్తిడి ఉంటుంది. కాబట్టి నేను డిమాండ్ చేసేది ఏమంటే సభాసంఘం  వేయండి. ఏ కోల్డ్ స్టోరేజ్‌లలో ఏవిధంగా అవినీతి జరుగుతోందో ఎంక్వైరీ చేయించండి. అంతేగానీ ఎర్టిక్యూలర్‌గా జీవనశ్రీ ఒక్కటే తీసుకొచ్చి, దీనిని ఉద్దేశపూర్వకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వ్యక్తిది కాబట్టి ఎంక్వైరీ చేయడం చాలా దారుణం. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. తప్పకుండా సభాసంఘం చేత  గానీ, రిటైర్డ్ జడ్జీతో గానీ ఎంక్వైరి చేయించాలని ఈ సందర్భంగా నేను  తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాస రెడ్డి గారు, గౌరవసభ్యులు వారి దృష్టికి వచ్చిన అంశాలన్నీ చెప్పారు. మీ నాలెడ్జ్‌కు వచ్చినది  మీరు కూడా చెప్పారు. నేను కొత్తగా అర్థం చేసుకున్నది ఏమంటే దొంగలు చాలామంది ఉన్నారు, ఒక దొంగను మాత్రమే ఎందుకు పట్టుకున్నారు. ఇతను దొంగ కాదని మీరు చెప్పాలి లేదా దొంగైనా పట్టుకోకూడదని చెప్పాలి. This is simple.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి తన సీట్లో నుంచి నిలబడి తనకు మైక్ ఇవ్వాలని గౌరవసభాపతి గారిని కోరసాగారు.)

దయచేసి కూర్చోండి. అక్కడ మీరు స్థానికులే, శాసనసభ్యులు కూడా. నేను కూడా ఎక్కువగా అక్కడే ఉంటాను. గౌరవసభ్యుల దృష్టికి వచ్చిన అంశాలు నా దృష్టికి వచ్చాయి. అధికారులను పిలిచి నేను అడిగాను. ప్రభుత్వం ఇప్పటి నుంచి కాదు చాలా రోజుల నుంచి ఎంక్వైరీ చేస్తోంది, డిలే అవుతుందని అడిగితే వారు చెప్పిన అంశాలేమంటే కొన్ని వందలమంది రైతులు నాదగ్గరకు వచ్చారు. వారంతా దోర్నాల, మార్కాపురం, యెర్రగొండపాలెం, ఈపూరు, గొల్లాపల్లి, నరసరావుపేట చుట్టుప్రక్కల నుంచి కొన్ని వందల మంది వచ్చారు. వారు చెప్పింది ఏమంటే మేము కోల్డ్ స్టోరేజ్‌లో మిరపకాయలు పెట్టాం. మాకు తెలియకుండా రుణాలు తీసుకున్నారు. మేము అడిగితే మిరపకాయలు అయిపోయాయని ఆక్షన్ వేశామని చెప్పారన్నారు. మా దగ్గర డబ్బులు లేవు, రుణం తీసుకుంటే డబ్బు రాలేదు. మా సంతకాలు ఫోర్జరీ చేశారు. మిరపకాయలు పెట్టినందుకు, బ్యాంక్‌లో డబ్బు కట్టాలని మాకు నోటీసులొచ్చాయని చెప్పారు. మీరన్నారు (డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి గారిని ఉద్దేశించి) రూ.15 కోట్లకు గానూ రూ.15 కోట్లు బ్యాంక్ రుణాలు చెల్లించారని చెప్పారు. ఇందులో ఒకటేమంటే PACS President జిడిసిసికి ఛైర్మన్, వీరే Management of the Cold Storage. మూడింటికి వీరే. రూ.15 కోట్లు రుణాలు తీసుకున్నారు. Kindly remember రూ.15 కోట్లు రుణాలకు instalment basis లో రైతుల పేరున కట్టిన వారు ఎవరు? రైతులు కట్టలేదు. కోల్డ్ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ కట్టింది. You can see signatures of the Management Representative. వారు కట్టారంటే అర్థమేంటీ? రైతుల పేరున రుణం వారే తీసుకున్నారని అర్థం. You can verify. తరువాత కోల్డ్ స్టోరేజ్‌లో రైతు ఏ ఉత్పత్తులైనా ఎందుకు పెడతాడు? క్వాలిటీ చెడిపోకూడదని, క్వాంటిటీ తగ్గకూడదని, మంచి రేటు వచ్చినపుడు అమ్ముకుందామని ఈ మూడే కదా కోరేది. రైతులకు తెలియకుండా రుణం తీసుకొని డబ్బు కట్టామని చెప్పి, డబ్బు ఎవరు కట్టారో ఆలోచించకుండా ఆక్షన్ వేస్తే, ఆక్షన్ వేసింది తెలియకుండా, మీకు స్టోరేజ్‌లో క్వాలిటీ తగ్గిపోయింది అంటే deteriorations, వస్తువు deterioration అయితే రైతు రెస్పాన్సిబులా లేక మేనెజ్‌మెంట్ రెస్పాన్సిబులా? అలాగే క్వాంటిటీ తగ్గింది, కొన్ని వేల టిక్కీలు మాయం అయ్యాయి. ఇక్కడ ఉన్నాయంటే, వెయిట్ తగ్గిందంటే ఎవరు responsible? మేనెజ్‌మెంట్ రెస్పాన్సిబులా? రైతు రెస్పాన్సిబులా? అదేవిధంగా ఆక్షన్ వేస్తున్నారు. సంవత్సరాల తరబడి పుంఖానుపుంఖాలుగా పేపర్లో వచ్చాయి. ఉద్యోగస్తులు బాధ్యులు, రాజకీయ నాయకులు బాధ్యులు, మేనెజ్‌మెంట్ బాధ్యులని పుంఖానుపుంఖాలుగా వస్తే ఎంక్వైరీ చేసి కొంతమందిని సస్పెండ్ చేశారు. స్థానికంగా గానీ సెంట్రల్ బ్యాంకులో గానీ ఛైర్మన్ సస్పెండ్ చేస్తే, మేనెజ్‌మెంట్ వారందరినీ రెస్టోర్ ఎందుకు చేశారు? వారందరినీ రెస్టోర్ చేశారు. రెస్టోర్ చేసి ప్రమోషన్లు ఇచ్చారు. These are all facts. మీకు కావాలంటే సభా సంఘాన్ని వేసుకోండి, I leave to the Government, I am not arguing on behalf of anybody, I am not arguing, but these are the facts. దీనికి భిన్నంగా ఉంటే you can take a decision, I am not bothered. మీరు అన్నది ఏమంటే ఎన్నో Cold Storages ఉన్నాయి అగ్రిగోల్డ్ ఉంది వాటిపై చర్య తీసుకోకుండా దీనిపై మాత్రమే

ఎందుకు చర్య తీసుకుంటున్నారని అన్నారు. మీరు చెప్పాల్సింది కల్‌ప్రిటా? కాదా? Culprit or not? అలా కాకుండా మీరు అమాయకుడి జోలికి వెళితే yes, you can defend.

ఇందులో ఫోర్జరీ కేసు ఉంది, మోసముంది, అధికార దుర్వినియోగం ఉంది, చీటింగ్ ఉంది, misuse of power ఉంది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి తన సీట్లో నుంచి నిలబడి తనకు మైక్ ఇవ్వాలని గౌరవసభాపతి గారిని కోరసాగారు.)

**11.00AM (13)**

డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, అందుకే ఈ అవకతవకలు జరిగాయో లేదో సభా సంఘాన్ని వేసి నిష్పక్షపాతంగా ఎంక్వైరీ చెయ్యండి అని డిమాండ్ చేస్తున్నాం.

MR.SPEAKER: Yes, that’s good.

డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిః నేను అడిగేది, ఎవరన్నా రైతుల శ్రేయస్సు కోసమే మనమందరం పనిచెయ్యాలి. సభ అంతా కూడా రైతుల పక్షం నిలబడాలి.

MR.SPEAKER: Yes, You are right.

శ్రీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిః నేను కోరేది ఏమిటంటే నిష్పక్షపాతంగా ఒక ఎంక్వైరీ వెయ్యండి. తప్పకుండా దానిలో దోషులెవరైనా శిక్షించండి.

MR.SPEAKER: Yes, good.

శ్రీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిః కేవలం ఇదొక్కటే కాదు...(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Now Minister Garu…

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

(ధూళిపాళ్ల నరేంద్రకుమార్‌గారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

Yes.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు)ః స్పీకర్ సార్, సభ ముందు ఉన్న అంశం ఏమిటి? Cheating of farmers by taking loans with their names. అధ్యక్షా,

(జగన్మోహన్ రెడ్డిగారు తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్ః అయిపోనివ్వండి. యెస్...

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః జగన్మోహన్‌రెడ్డిగారూ..మీకు ఇష్టంలేనివి వచ్చినపుడు ముందుకుపోదామంటే కుదరదండి. మీరు కూడా ఒక్క నిమిషం సహకరించాలి దీనికి. ఎందుకంటే అధ్యక్షా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో చాలా పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. గుంటూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో ఇది ఒక కోల్డ్ స్టోరేజ్ కాదు. సీతానగరం వర్క్‌షాప్ పేరుతో అక్కడ వర్కర్స్ పేర్లు మీద దాదాపు రూ.2కోట్ల 50లక్షలు బోగస్ రుణాలు తీసుకున్నారు. ఆ వర్క్‌షాప్ ఎంప్లాయిస్‌తో సంబంధం లేకుండా రూ.2కోట్ల 50 లక్షలు తీసుకున్నారు. అదేవిధంగా వివిధ సొసైటీలలో బోగస్ సభ్యుల పేర్లు మీద లక్షలాది రూపాయల రుణాలు తీసుకున్నారు. అలాగే కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో ఆఫీసు కుర్చీలు కొనే దగ్గర నుంచి పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. ఇవన్నీ అక్కడ జిల్లా పేపర్లో నెలల తరబడి వచ్చాయి. నాకు అవగాహన ఉన్నంతమేరకు గుంటూరు సెంట్రల్ బ్యాంక్‌లో రూ.300కోట్లు N.P.A. (Non Performing Assets) ఉన్నాయి. పెద్దఎత్తున గత ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలకుల హయాంలో రైతులతో సంబంధం లేకుండా బోగస్ రుణాలు తీసుకుని వాటిని కో-ఆపరేటివ్ బ్యాంక్‌లో ఉన్న అధికారులు కుమ్మక్కై కోట్ల రూపాయలు రైతుల డబ్బులు, ప్రభుత్వ డబ్బులు దుర్వినియోగం అయ్యాయి.

అధ్యక్షా, మన ముందు ఉన్న మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ఒక్క రూపాయి అయినా, రెండు రూపాయలు అయినా అక్కడ దుర్వినియోగం అయ్యిందా, లేదా అక్రమాలు జరిగాయా, లేదా అనేదే సభ ముందు ఉన్న ప్రశ్న. ఈరోజు మంత్రిగారు సమాధానంలో స్పష్టంగా చెప్పారు. దాదాపు 244 కేసులలో 145 కేసులలో రూ.కోటి 36 లక్షలు రికవర్ చేశామని. అంటే రూ.3 కోట్ల 20 లక్షలు రికవరీ చెయ్యాల్సివుంటే దానిలో రూ.కోటి 36 లక్షలే రికవరీ చేశారు. కొన్ని కేసులకు సంబంధించి అసలు వివరాలు లేవనో, వాటికి సంబంధించిన ఎంతైతే స్టాక్ ఉండాలో అంత లేవనో చేశారు. ఇవన్నీ ఏవిధంగా సాధ్యపడ్డాయి? బ్యాంకులో ఉన్న అధికారుల యొక్క భాగస్వామ్యంతో సాధ్యపడ్డాయి. ఈరోజు ప్రభుత్వం దృష్టికి వచ్చినపుడు ప్రభుత్వం కూడా జాయింట్ కలెక్టర్‌గారి చేత కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో జరిగిన అక్రమాల మీద విచారణ చేస్తోంది. నేను శ్రీనివాసరెడ్డి గారిని కోరేది ఏమిటంటే అధికారులకు ఉద్దేశాలు ఆపా ఆపాదించవద్దు. మన గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ సమర్థవంతమైన అధికారి. సమర్థవంతంగా పనిచేసే వ్యక్తి. అది అందరికీ తెలిసిన సంగతే. ఒక వైపు జి.డి.సి.సి.బి. ఎంక్వైరీ నడుస్తోంది. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఈరోజు ఏవైతే సొసైటీలు మాదగ్గర ఉన్నాయో వేజెండ్ల సొసైటీ, పెదపాలెం సొసైటీ వాటిమీద 51 ఎంక్వైరీకి వెళితే... హైకోర్టుకి కూడా వెళ్లారు.

హైకోర్టుకి వెళితే హైకోర్టు కూడా ఆర్డర్స్ ఇచ్చింది. మీరు ఎంక్వైరీ చెయ్యండి. విచారణ జరిపించండి అంటే కో-ఆపరేటివ్ అధికారులు, నేను డి.సి.ఓతో మాట్లాడాను, తెనాలి డి.ఆర్‌గారితో మాట్లాడాను. అధికారులు అక్రమాల మీద విచారణ జరిపించడానికి ముందుకు రావడంలేదు. అది దురదృష్టం. ఖచ్చితమైన అధికారిని నియమించి వాటిమీద విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. నేను మొన్న మంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చా. అలాగే కో-ఆపరేటివ్ బ్యాంకులో ఉన్న అధికారులు ఎవరైతే ఉన్నారో, ఈ అక్రమాలు, ఇవే కాదు. చాలా అక్రమాలు జరిగాయి. ఆ అధికారుల మీద తీసుకున్న చర్యలేమిటి? తాత్కాలికంగా సస్పెండ్ చెయ్యడం, మళ్లీ తీసుకువెళ్లి ఉద్యోగం ఇవ్వడమా, ఎట్లా? బాధ్యత లేని విధంగా ఈ అక్రమాలలో ఎవరైతే భాగస్వాములు ఉన్నారో వాళ్ల మీద ప్రభుత్వ పరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎవరైతే అధికారులను మీరు గుర్తించారో వాళ్ల మీద, ఈ కోల్డ్‌స్టోరేజే కాదు గుంటూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో పలు అక్రమాలు కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం, రైతుల ధనం అక్రమాల పేరుతో, బోగస్ రైతుల పేరులతో దోపిడీకి గురి అయ్యింది. వాటికి సంబంధించిన అధికారులు ఎంతమంది మీద మీరు చర్యలు తీసుకున్నారు? ఎంతమంది దగ్గర నుంచి మీరు రికవరీ చేశారు? చెయ్యకపోతే ఎందుకు చెయ్యలేదు? ఆ అధికారుల మీద కఠినమైన చర్యలు తీసుకునే విధంగా మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అలాగే ప్రతిపక్ష సభ్యులు ఒక సూచన చేశారు. ఇది కూడా ప్రభుత్వం పరిశీలన చెయ్యవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 2004 నుంచి 2014 వరకూ పెద్ద ఎత్తున సహకార బ్యాంకులో అక్రమాలు జరిగాయి. ఆ అక్రమాల మీద విచారణ చెయ్యడానికి సభా సంఘాన్ని నియమించాలని చెప్పి నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. టైమ్..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః ఒక్కనిమిషం అధ్యక్షా, ఇందులో నేను కోరుకునేది ఏమిటంటే గౌరవసభ్యులు రూ.15వేల కోట్లు రుణం తీసుకున్నారు. రూ.15వేలు కోట్లు కూడా కట్టారండి. ఒక కోటి రూపాయలు మాత్రమే ఉందని చెప్పి దాని గురించి వారు ఏదో ప్రస్తావించారు. దానిజోలికి కూడా వెళ్లట్లేదు. నేను మీ ద్వారా మంత్రివర్యులని అడిగేది ఏమిటంటే మీరు రూ.15 కోట్ల 39 లక్షల 76 వేల 750లు ఏదైతే కట్టారో ఇది అసలు రైతులు రుణం తీసుకోలేదనే ఒక అభియోగం ఉంది. ఇది ఫాల్స్ ట్రాన్‌సాక్షన్ జరిగింది. ఫోర్జ్‌డ్ సంతకాలతో బినామీ ట్రాన్‌సాక్షన్స్ జరిగాయనే ఒక అభియోగం ఉంది. దానిమీద కూడా ఎంక్వైరీ జరగాలని చెప్పి నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ః అందుకనే ఇందులో చాలా క్లియర్‌గా ఉంది. ఎందుకు చెబుతున్నామంటే ఒక బ్యాంకర్, జి.డి.సి.సి.బ్యాంక్ ఛైర్మన్, అదేవిధంగా కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం ఇక్కడ రుణం తీసుకుంది. ఇక్కడ ఒక స్టోరేజే కాదు. సోదరుడు, మిగతా శాసనసభ్యులు చెప్పినట్లుగా మిగతా స్టోరేజ్‌ల గురించి కూడా ఎంక్వైరీ చెయ్యాలని నేను కోరుకుంటున్నాను. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ బినామీ ట్రాన్‌సాక్షన్స్ జరిపిన ఏవైతే సహకార సంఘాలు ఉన్నాయో, వాటికి ఉన్న బినామీ ట్రాన్‌సాక్షన్స్ ద్వారా వాళ్లకు దక్కకుండా వేరేవాళ్లు తీసుకుంటున్నారు. వాటిమీద కూడా ఎంక్వైరీ జరగాలని చెప్పి ఈ సందర్భంగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, ఆంజనేయులు గారూ, శ్రావణ్‌కుమార్‌గారూ అదేవిధంగా రాజేంద్రప్రసాద్ గారూ, సూర్యారావు గారూ అదేవిధంగా శ్రీనివాసరెడ్డిగారు మాట్లాడింది నోట్ చేసుకున్నాం. వాస్తవంగా enquiry is still going on. It is a fact that he is holding three posts జిల్లా అధ్యక్షుడిగా, డి.సి.సి.బ్యాంక్ అధ్యక్షుడిగా ఉన్నాడు 2013వ సంవత్సరంలో. అదేవిధంగా కోల్డ్ స్టోరేజ్ ఎం.డి.గా ఉన్నాడు. పి.ఏ.సి.ఎస్. ఛైర్మన్‌గా ఉన్నాడు. మూడిట్లో ఆయనే ఉన్నాడు, three in one. ఆవిధంగా ఎంతమంది రాహుల్‌గాంధీలు వచ్చినా కానీ, జగన్మోహన్‌రెడ్డి వచ్చినా కానీ దానిని క్షమించే ప్రశ్న లేదు. వాళ్లు విచారించుకుని, జాయింట్ కలెక్టర్‌ని అక్కడ అధికారిగా నియమించాం. ఇంకా రిపోర్టు ఇవ్వాలి. ఒక వారంలో ఇంటిలిజెన్స్ రిపోర్టు ఇస్తామన్నారు. వారంలో రిపోర్టు ఇచ్చాక ఎగ్జామిన్ చేస్తాము. హౌస్ కమిటీ ఇప్పుడు అవసరం లేదు. అదేవిధంగా ఇటువంటివి జరగకుండా చూసుకోవడానికి మన ఆంజనేయులు గారు సలహా ఇచ్చారు. డిజిటలైజేషన్, కంప్యూటరైజేషన్ చేసుకుని రైతులను గుర్తించి చెయ్యమని చెప్పారు. అది కూడా మేము డిస్కస్ చేశాం. చెప్పాం. అదేవిధంగా చేస్తామని చెప్పి గౌరవసభ్యులకు తెలియపరుచుకుంటూ, వారు ఇచ్చిన సలహాలన్నీ కూడా రాసుకున్నాం. వాటి ప్రకారం చర్చించి చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.. వాస్తవానికి ఈ సభ చర్చలో నేను పాల్గొనకూడదు. కాకపోతే రైతుల గోడు, రైతులకి జరిగిన అన్యాయాలకి సభ తప్పు దోవ పట్టే పరిస్థితుల్లో interfere కావలసి వచ్చింది. Now, we will go in to the Zero Hour. ప్రతాప్ అప్పారావుగారూ..

(జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు.)

Yes. Yes.. One minute please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, పెట్రోలు, డీజిల్ ధరలు

MR.SPEAKER: Now, you want to go to Adjournment Motion. అంటే దీని తరువాత తీసుకుందాం.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మీరన్నారు కదా, ఇస్తామంటేనే కదా నేను మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః తప్పకుండా తీసుకుందాం. దానిని జీరో అవర్ తరువాత తీసుకోవాలని అజెండాలో ఇచ్చారు. ఇప్పడే టేకప్ చేద్దామన్నా నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఎక్కడో ఒకచోట జరగాలి కదా అధ్యక్షా, ఇది?

మిస్టర్ స్పీకర్ః తప్పకుండా జరుగుతుంది. ఈరోజు అజెండాలో జరుగుతుంది. Yes, proceed..

ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు) (మైకు లేకుండా)ః రాజశేఖర్ రెడ్డి హయాంలోనే పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయి. ఈరోజు కొత్తగా పెంచింది ఏమీ కాదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః ఇది నా ఇష్యూ కాదు. నా సొంతానికి సంబంధించింది కాదు.

మిస్టర్ స్పీకర్ః తీసుకోండి. పర్వాలేదు. జగన్మోహన్ రెడ్డిగారూ..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరల బాదుడు బాదుతున్నారు. దానిమీద మీరు పెంచిన వ్యాట్ ఎంతో తెలుసా? పెంచినదాని మీద వ్యాట్ ఎంతో తెలుసా?

ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (మైకు లేకుండా)ః మీ తండ్రిగారు రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడే ట్యాక్సలన్నీ పెరిగాయి. ఈరోజు రాష్ట్రంలో కొత్తగా పెరగలేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః పెట్రోలు మీద 31శాతం +రూ.4లు. డీజిల్ మీద వ్యాట్ 22.5శాతం +రూ.4లు.

**11.10am (14)**

మన రాష్ట్రంలో ఉన్న రేట్లు ఎక్కడా లేవు సార్. దేశంలోనే highest పెట్రోలు రేట్లు, డీజిల్ రేట్లు మనవే. తెలుసుకోండి. మీరు తెలుసుకుంటే చాలా ఆనందం. మీరు తెలుసుకోండి. గతంలోకి కూడా పోండి. రాష్ట్రంలో మనకు ఉన్న రేట్లు పెట్రోల్, డీజిల్లో highest rates ఇక్కడే ఉన్నాయి. తెలుసుకుంటే ఆనందం. తమిళనాడులో ఎంతో తెలుసా? పెట్రోల్ రేటు ఎంతో తెలుసా ? 55 రూపాయలు.

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డిగారూ ప్లీజ్ వినండీ. దయచేసి మీరు కూడా వినండీ.

(ఆ సందర్భంలో శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. మాములు సభ్యులు లేస్తుంటే మా మైకు కట్ చేస్తారు. మంత్రులు లేస్తూ ఉన్నారు. మాములుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగున్నాయి. మామూలు సభ్యులు లేస్తుంటే కూడా సభలో మాట్లాడే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకర్ : ఉండండీ ప్లీజ్.. నరేంద్రగారూ ప్లీజ్ దయచేసి కూర్చోండీ.

(శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమకు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరసాగారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడుతారు. మీరు ఏ ఫాంలో వచ్చారంటే, అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో వచ్చారు. దానికి జవాబు చెప్పనీయండీ.

## వాయిదా తీర్మానం

మిస్టర్ స్పీకర్ : వాయిదా తీర్మానం..... పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై చర్చించడం గురించి శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది. Now, we will go to Zero Hour. మీరు 344 సెక్షన్ క్రింద నోటీసు ఇచ్చారు. ప్రభుత్వం సమాధానం చెబుతుంది. Now, we will go to Zero Hour. Prathap Apparao garu.

(శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షా, మైకు ఇవ్వండి సార్, సార్.. మైకు అంటూ బిగ్గరగా కోరసాగారు. )

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఎంత ఆంధ్రజ్యోతి అయితే మాత్రం స్పీకర్‌గారు నాకు మైకు ఇవ్వమని చెప్పినప్పుడు కూడా మైకు ఇవ్వకపోతే ఎట్లా? ఇక్కడ విషయం ఏమిటంటే, బడ్జెట్‌లో ఈరోజు నాల్గవ రోజు, చివరి రోజు కూడా బడ్జెట్ మీద ప్రసంగాలు జరగకపోతే చాలా అన్యాయం. కనీసం the most important issue కాబట్టి, దీని కోసం ఎక్కువ సమయం కూడా పట్టదు. We will discuss about this issue and then close this topic.

మిస్టర్ స్పీకర్: మీకూ ...

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, దాని తరువాత, Next we will go for Budget. మీరు ఈ మాదిరిగా చేస్తుంటే బడ్జెట్ చర్చ ఇంకా జరగకుండా పోతూ ఉంది. ఎప్పుడు బడ్జెట్ జరుగుతుంది సార్?

మిస్టర్ స్పీకర్: వినండి ... Please, Adjournment Motion is disallowed. మీరు ఇంక దాని మీద మాట్లాడేదేంటి ? దయచేసి ప్రాపర్ ఫామ్‌లో రండి. గతంలో ఎప్పుడైనా అసెంబ్లీ చరిత్రలో Adjournment Motion మీద చర్చించిన సందర్భాలు లేవు. కాబట్టి, we will go to the Zero Hour. Apparao garu.

(ఆ సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మరియు వైఎస్సార్ సీపీ సభ్యులు వారి వారి స్థానాలలో నిలబడి ఈ అంశం ముఖ్యమైందని, మా నాయకుడు వాయిదా తీర్మానంపైన మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలంటూ గౌరవ సభాపతిని కోరసాగారు)

(శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెట్రోల్, డీజిల్ ధరల గురించి మాట్లాడేదెవరు సార్? మాట్లాడకూడదా సార్ అని అన్నారు. )

MR.SPEAKER: Adjournment Motion disallow అయిన తరువాత దాని గురించి ఏమి మాట్లాడుతారు? if disallowed, we cant go for discussion.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, కనీసం జీరో అవర్‌లో అయినా పెట్టండి నష్టం లేదు. ఇంతకన్నా ముఖ్యమైన టాపిక్ ఏదీ ఉండదు.

మిస్టర్ స్పీకర్: ప్రతాప్ అప్పారావు గారూ. నేను జీరో అవర్‌లో వారిని పిలిచాను. మీ కోసం వారు కూర్చున్నారు. Pratap Apparao garu, please mention your Zero Hour.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : (మైకులేకుండా) అధ్యక్షా, నాకు అర్థం కావడం లేదు. పెట్రోల్, డీజిల్ ధరల మాట్లాడకూడదా సార్? నాకు అర్థం కావడం లేదు ఒకసారి చెప్పండి. మాట్లాడవద్దు అంటే వదిలివేద్దాం.

మిస్టర్ స్పీకర్ : మీరు దయచేసి అర్థం చేసుకోవాలండి. ప్లీజ్, మీరు Adjournment Motion గురించి చెప్పారు. నేను disallowed అని చెప్పాను. Disallow అన్న తరువాత జీరో అవర్ టేకప్ చేస్తున్నాము. జీరో అవర్‌లో రెయిజ్ చేయడానికి మీరు ఇచ్చినటువంటి పేర్లు

వినండి. మీ సభ్యులు వచ్చి ప్రతాప్ అప్పారావుగారు ఎప్పుడూ మాట్లాడలేదని, మాట్లాడాలని అంటున్నారంటే, మొదటి అవకాశం జీరో అవర్‌లో వారికి ఇచ్చాను తీసుకోండీ.

(ఆ సందర్భంలో కొంతమంది ప్రతిపక్ష సభ్యులు వారి వారి సీట్లలో నుంచోని ఏమిటి సార్?, జీరో అవర్‌లోనైనా మాట్లాడే అవకాశం ఇవ్వండి సార్ అని అన్నారు)

నేను ఒక్కసారి మీ మెంబర్ పేరు పిలిచాను. ఆయన మాట్లాడిన తరువాత మీరుమాట్లాడవచ్చు కదా! మీరు ఎట్లా ఉన్నా మీ పార్టీ మీ ఇష్టం. నేను అసెంబ్లీలో ఒక సభ్యుడికి అవకాశం ఇచ్చిన తరువాత ఆయన మాట్లాడటానికి వీలు లేదని ఎలా అంటారండీ? మీ సభ్యులు మాట్లాడటానికి వీలు లేదా? నేను అవకాశం ఇచ్చాను. You don't dictate them. మీరు ఇచ్చిన పేరు నేను మెన్షన్ చేశాను. మీ సభ్యులు వచ్చి, మా సభ్యుడుకి ఎప్పుడూ అవకాశం రాలేదు. మాట్లాడనివ్వండీ అని అన్నారు. మీకు ఎందుకండీ అంత పట్టుదల? నేను పేరు పిలిచాను.

(శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్ని మీరే చెబుతారు సార్ అని అన్నారు.)

ప్రతాప్ అప్పారావు గారికి అవకాశం ఇచ్చాను. మీ సభ్యులు మాట్లాడటానికి మీరు ఒప్పుకోకపోతే ఎలా అండీ? నేను పేరు పిలిచాను. The Chair called name of the Member. Let him mention it? ఎందుకండీ మీకు అంత పట్టుదల? నేను పేరు పిలిచిన తరువాత మీరు అడుగుతున్నారు. ఆయనకు వద్దు నాకు ఇవ్వమని.

(ఆ సందర్భంలో శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాకు మైకు ఇవ్వండి సార్ అని అన్నారు.)

మీరు చెప్పడం కాదండీ. మీ సభ్యులను మాట్లాడమనండీ లేదా మీరు మాట్లాడనివ్వనని చెప్పండీ. మీరు కావాలని అడిగిన తరువాత ఆయన పేరు చెబితే ఎందుకు అంత పట్టుదల. ఎందుకండీ. ఇది?

(ఆ సందర్భంలో శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాకు మైకు ఇవ్వండి సార్ అని అన్నారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.. What do you want to say?

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఇంత ముఖ్యమైన టాపిక్ ఉన్నప్పుడు, బడ్జెట్ మీద చర్చకు  కూడా టైమ్ లేని పరిస్థితులు కన్పిస్తున్నప్పుడు, అవసరమైతే జీరోఅవర్‌ను రద్దు చేయండీ.

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ మీరు ప్రాపర్ ఫాంలో రండీ.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, జీరో అవర్ స్థానంలో దీనిని తీసుకురండీ. పెట్రోలు, డీజిల్ రేట్లు ఎడా, పెడా పెరుగుతుంటే ఎట్లా ?దాని గురించి మాట్లాడే పరిస్థితి లేదా? బడ్జెట్ మీద చర్చకు ఇంక సమయం ఎక్కడ ఉంది అధ్యక్ష?

మిస్టర్ స్పీకర్ ః బడ్జెట్‌లో మీరు మాట్లాడండీ. పరవాలేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, జీరో అవర్ అయిపోయిన తరువాత ఇది మాట్లాడిన తరువాత బడ్జెట్ మీద చర్చ తీసుకుంటారు.  మీరు రెండు గంటలకు మూసివేస్తారు.  ఇంక ఎక్కడ నుంచి మాట్లాడాలి?

మిస్టర్ స్పీకర్ ః బడ్జెట్‌లో మీరు మాట్లాడండి జగన్మోహన్ రెడ్డిగారూ. జీరో అవర్‌లో మీ మెంబర్‌ని మాట్లాడనివ్వండీ. నేను పేరు మెన్షన్ చేశాను. నేను పేరు మెన్షన్ చేసిన తరువాత ఆయనను  మాట్లాడనివ్వకుండా పోవడం కరెక్టు కాదు కదా? మాట్లాడనివ్వండి   వారిని ప్లీజ్.. మీరు అర్థం చేసుకోండీ. నేను జీరో అవర్‌లో 10, 20 మందికి కూడా అవకాశం ఇస్తున్నాను.

Sri Y.S.JAGANMO REDDY: Sir, Give me some clarification.

మిస్టర్ స్పీకర్ ః నేను మెన్షన్ చేసిన పేర్లు మాట్లాడనివ్వకుండా నేనే మాట్లాడతాననడం కరెక్టు కాదు. మీ పార్టీ సభ్యుడు. ఎస్.....

SRI JAGAN MOHAN REDDY: Sir, Give me some clarity here? ఇప్పుడు పెట్రోల్, డీజిల్‌కు సంబంధించిన ముఖ్యమైన అంశం ఇక్కడ ఉంది. ఒక పక్క ఇది ఉంది. ఒక పక్క బడ్జెట్‌కు సమయం లేదని మీరే అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ ః లేదని చెప్పలేదు ఇస్తామని చెప్పాను.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఇప్పటికీ మూడు, నాలుగు రోజులు అయిపోయింది. ఒకే రోజు ఉందని అంటున్నారు. ఇదే చివరి రోజు అని అంటున్నారు. లాస్ట్ రోజు అని అంటున్నప్పుడు..

మిస్టర్ స్పీకర్ ః నేను అనని మాటలుమీరు మెన్షన్ చేయొద్దండి. బడ్జెట్‌కి ఈరోజే చివరి రోజు అని ఎవరు చెప్పారండీ? నేను చెప్పానా?

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, వింటే, మీకు క్లారిటీ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. మీరు రెండు నిమిషాలు ఉంటే, వినడానికి క్లారిటీ ఉంటుంది. నేను ఒక్కటే అడుగుతున్నాను. ఇంత ముఖ్యమైన టాపిక్ జరుగుతున్నప్పుడు మీరే ఒకవైపు నాలుగు రోజులు సమావేశం మూడు రోజులు అయిపోయిందని చెప్పి, ఇవాళ last ఒక్కటే ఒకటి బడ్జెట్ సమావేశమని చెబుతూ ఉన్నప్పుడు బడ్జెట్‌కి సంబంధించిన సమయం కేటాయిస్తూ వుంటే దీని మీద చర్చ ఎప్పుడు జరుగుతుంది?

MR.SPEAKER: Your Adjournment Motion is disallowed. తరువాత మీరు ప్రాపర్ ఫాంలో వచ్చినప్పుడు చూద్దాం. మీరు బడ్జెట్‌లో మాట్లాడండీ.

( ఆసందర్భంలో శ్రీ జ్యోతుల నెహ్రూ వారి స్థానంలో లేచి నిలబడి 344 కింద మీరే అవకాశం ఇస్తానని అని అన్నారు సార్.....)

(సభకు అంతరాయం)

344... That will be considered after the Zero Hour. నేను చెప్పాను కదా! మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారు. That is not correct. Yes, Apparao garu.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులంతా కూర్చొని ఉన్నారు)

## జీరో అవర్

శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు (నూజివీడు) ః అధ్యక్షా, మా నూజివీడు నియోజకవర్గంలో నాగార్జున సాగర్ జలాలు రావడం లేదు. మా నూజివీడు నియోజకవర్గం మూడవ జోన్‌లో ఉంది. మూడవ జోన్‌లో ఉండటం వలన ఇక్కడ నవంబర్ నుంచి మాకు నీళ్లు పెట్టుకోవడానికి అవకాశం ఉంది. కానీ, ఇటువంటి పరిస్థితిలో ఏ చెరువులో కూడా చుక్క నీళ్లు

లేవు. కనీసం గేదేలు, మేకలు, గొడ్లు గానీ నీళ్లు తాగాలంటే ఎక్కడ కూడా చుక్క నీళ్లు లేని పరిస్థితి ఉంది. మరి దానిని పురస్కరించుకొని మా నూజివీడు నియోజకవర్గ ప్రాంతమంతా కూడా సీరియస్ ప్రాబ్లం ఉంది. అదేవిధంగా నీళ్లు తేవడానికి కూడా నీళ్లు లేని పరిస్థితుల్లో ఉంది. ఇవాళ నాగార్జున సాగర్ జలాలు కొంతైనా సరే ఉన్నాయి. మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాం. అదేవిధంగా నూజివీడు టౌన్‌కి కృష్ణా బ్యారేజ్ నుంచి నీళ్లు వస్తున్నాయి. కృష్ణా బ్యారేజ్‌లో నీళ్లు లేవని మున్సిపాలిటీకి నీళ్లు ఆపేశారు. నీళ్లు కూడా సరిగ్గా రాని పరిస్థితిలో మినిస్టర్ గారిని నేను కొరేది ఏమిటంటే, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు వదిలి కృష్ణా బ్యారేజ్ దగ్గర నీళ్లు ఆ లెవల్ మెయిన్‌టెయిన్ చేస్తే మున్సిపాలిటికి నీళ్లు వస్తాయి. లేని పరిస్థితిలో మున్సిపాలిటిలో కూడా నీళ్లు లేని పరిస్థితి ఏర్పడింది. దీనిని గమనించి మాకు నీళ్ల సదుపాయం కల్పించాలని నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాం. తగు చర్యలు తీసుకుంటాం.

**ఉ.11.20 (15)**

శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్.రాజు (చోడవరం)ః థాంక్యూ అధ్యక్షా, విశాఖపట్నం మంచినీటి సరఫరా గురించి ఇంతకుముందు మాట్లాడినప్పుడే ఈ విషయం మెన్షన్ చేద్దామనుకున్నాను. రైవాడ నుంచి విశాఖపట్నానికి మంచినీటి సరఫరా చేస్తున్నారు. మాకు ఆ నీటి సరఫరా చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కాని, ఆ రోజున అది సాగునీటి కోసం కట్టిన ప్రాజెక్టు. అయితే త్రాగునీటికి కూడా ప్రాధాన్యమివ్వాలని అక్కడి నుంచి నీటిని తరలిస్తున్నారు. కాని ఆ రోజున మా రైతులకు, ఆ ప్రాజెక్టుకు డబ్బులిస్తామని రేటు నిర్ణయించి అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. ఈ రోజు వరకు విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్ నుంచి సుమారు వంద కోట్ల రూపాయల పైచిలుకు బకాయిలున్నాయి. సంవత్సరానికి రూ. ఆరు కోట్లో రూ.ఏడు కోట్లో అయితే రూ. ఐదు లక్షలో రూ.ఆరు లక్షలో ఇస్తున్నారు. మాడర్నైజేషన్‌కు కాని, కాలువల మరమ్మతులు కాని ఏ పని చేసుకోవాలన్నా మేం ప్రభుత్వం మీద ఆధారపడవలసివస్తున్నది. కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యంగా మునిసిపల్ శాఖా మంత్రి గారిని కోరేదేమంటే దయచేసి విశాఖపసట్నం మునిసిపల్ కార్పోరేషన్ ద్వారా మా రైతులకు మరియు మా ప్రాజెక్టుకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా నీరు వాళ్లు తీసుకెళ్లి స్టీల్ ప్లాంటుకు ఇతర అవసరాలకు సరఫరా చేస్తున్నారు. అందుకు గాను డబ్బులు కలెక్ట్ చేస్తున్నారు. కాబట్టి నిర్వహణ ఛార్జీలు మినహాయించి మా డబ్బులు మాకు చెల్లిస్తే మేం చేసుకోవలసిన పనులు చేసుకోవటానికి అవకాశముంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి.హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం)ః నమస్కారం అధ్యక్షా, గత నెలలో బెంగళూరుకు చెందిన ఒక కంటి ఆసుపత్రి వారు మా అనంతపురం జిల్లాకు వచ్చి శిబిరాలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేశారు. చేసిన తరువాత రోగులకు సరియైన కళ్లద్దాలు మరియు మందులు సరఫరా చేయనందువల్ల మరియు వాళ్లు చేసిన వైద్యం వికటించిన పరిస్థితుల్లో మా వద్దకు వచ్చి ఫిర్యాదు చేసినప్పుడు జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా నిర్వహించవద్దని వాళ్లకు చెప్పినప్పటికీ వాళ్లు బేఖాతరు చేసి మరల రాయదుర్గం, కళ్యాణదుర్గం మరియు తాడిపత్రి ప్రాంతాల్లో నిర్వహిస్తామని ప్రకటించడం జరిగింది. అక్కడంతా పేద ప్రజలున్నారు. కేవలం కేంద్రం నుంచి వచ్చే డబ్బుల కోసం వాళ్లు ఇలా శిబిరాలు నిర్వహించి పేద ప్రజల జీవితాలతో ఆడుకోకుండా ఉండటానికి గాను అక్కడ జరిగిన కంటి ఆపరేషన్లపై తగిన విచారణ జరిపించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుని మరల అలాంటి ఆపరేషన్లు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ కె.సంజీవయ్య (సూళ్ళూరుపేట)ః అధ్యక్షా, మా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట గ్రామపంచాయతీని 2012లో మునిసిపాలిటీగా చేశారు. మునిసిపాలిటీగా చేసిన తరువాత రోడ్ వైడెనింగ్ కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మంది పేదలకు సంబంధించిన గృహాలను పడగొట్టడం జరిగింది. దాదాపు 39 ఎకరాల ప్రభుత్వ స్థలముందని దానిని ఆ పేదల ఇళ్లకోసం నివాస స్థలాలుగా కేటాయించాలని గత ఆరు నెలలుగా మేం అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ ఇవ్వడంలేదు. కాబట్టి మీ ద్వారా నేను మంత్రి గారిని, ప్రభుత్వాన్ని ఆ 200 మంది పేదలకు ఇళ్లస్థలాలకి కేటాయించాలని కోరుతున్నాను. అదేమాదిరిగా రోడ్డుపక్కన చిన్న చిన్న మెకానిక్ షాపులు నిర్వహించుకుంటున్న 50 మందిని కూడా ఆ రోడ్ వైడెనింగ్ కార్యక్రమంలో నిర్వాసితులను చేయించినందున వాళ్లకు కూడా మునిసిపాలిటీ పరిధిలోనే ఒక ఆటోనగర్ ఏర్పాటు చేసి వాళ్ల ఉపాధికి భంగం కలగకుండా తగు స్థలాలు చూపించాలని కోరుతున్నాను. అదేవిధంగా 2012లో మునిసిపాలిటీగా ఏర్పడినా ఈ రోజు వరకు కూడా స్టాఫ్ ప్యాటర్న్ అనుమతించనందువల్ల అక్కడ అందరూ డెప్యుటేషన్ మీద పనిచేస్తున్నారు. కనీసం మునిసిపల్ కమీషనర్‌కు సంవత్సరం నుంచి జీతాలిచ్చే పరిస్థితి లేదు. కాబట్టి అక్కడ స్టాఫ్ ప్యాటర్న్ కోసం తగు ఏర్పాటు చేసేందుకు, మునిసిపల్ కమీషనర్‌కు

జీతాలు వచ్చేందుకు, మెకానిక్‌లకు మరియు పేద ప్రజలకు స్థలాలు కేటాయించేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి, సంబంధిత మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

## సంతాప ప్రతిపాదన

మిస్టర్ స్పీకర్ః ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ పర్వత సత్యనారాయణ మూర్తి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకారులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని చూపిస్తున్నది. శ్రీ పర్వత సత్యనారాయణ మూర్తి గారు 2009-2014 కాలంలో తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2016వ సంవత్సరం మార్చి 13వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(ఆ సందర్భంగా సభలోని వారందరూ తమ స్థానాల వద్ద నుంచి లేచి నిలబడి రెండు నిమిషాలపాటు మౌనం పాటించడం జరిగింది.)

MR.SPEAKER Papers included in the agenda are deemed to have been laid on the Table of the House

## PAPER LAID ON THE TABLE.

"A copy of Annual Reports of Andhra Pradesh Scheduled Tribes Co-operative Finance Limited for the years 2004-2005 to 2013-14, extended up to 01.06.2014, as required under Section 394 of Companies Act, 2013 along with reasons for delay".

## GOVERNMENT MOTIONS

SRI RAVELA KRISHORE BABU, (Minister for Social Welfare) : (On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Accounts for the

year 2016-17, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

SRI RAVELA KRISHORE BABU, (Minister for Social Welfare) : (On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2016-17, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

SRI RAVELA KRISHORE BABU, (Minister for Social Welfare) : (On behalf of Chief Minister): Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2016-17, in the manner required under Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

MR.SPEAKER: Motion moved.

## ANNOUNCEMENT

In accordance with the regulations made by me for the conduct of Elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2016-17".

| | | |
|---|---|---|
| Last date for filing Nominations | : | Up to 3.00 P.M. on 26.6.2016 (Saturday) |
| Date of Scrutiny of Nominations | : | At 11.00 A.M. on 27.03.2016 (Sunday) |
| Last date for withdrawal of candidatures | : | Up to 3.00 P.M. on 28.3.2016 (Monday) |
| Date on which a poll shall, if necessary be held | : | Between9.00A.M.and2.00P.M. on 30.03.2016.(Wednesday) |

Now, the House adjourned for tea break for ten minutes.

**(Then the House adjourned at 11-29 a.m. for tea break for ten minutes,)**

**మ.12.50 (16)**

(విరామానంతరం సభ మధ్యాహ్నం 12.58 గంటలకు తిరిగి సమావేశమైనది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now, discussion on general Budget. Buggana Ranjendranadh Reddy garu.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్): అధ్యక్షా, బడ్జెట్ సమావేశంలో శాసనసభకు ఉన్న ముఖ్యమైన బాధ్యతలలో ప్రాముఖ్యత కలిగిన బాధ్యత బడ్జెట్ ప్రవేశపెట్టడం, చర్చించడం మరియు ఆమోదించడం. ఎందుకంటే ప్రతి ఒక్క పైసా కూడా రాష్ట్రానికి సంబంధించిన కన్‌సాలిడేటెడ్ ఫండ్ నుంచి డ్రా చేయాలంటే బడ్జెట్ ఆమోదం తెలపాలి. కాబట్టి ఆర్థిక శాఖమంత్రిగారు బడ్జెట్ స్పీచ్‌లో ఇంగ్లీష్‌లో ఎన్నో కోట్స్ చెప్పారు. దాని లో షేక్స్‌పియర్, వర్డ్స్‌వర్త్, చర్చిల్ గురించి చెప్పారు. ముఖ్యంగా మనమందరం కూడా గౌరవించే మన మాజీ రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలాం గారు చెప్పిన మాటలు కూడా తెలియజేశారు.

“When learning is purposeful, creativity blossoms. When creativity blossoms, thinking emanates. When thinking emanates, knowledge is fully lit. When knowledge is lit, economy flourishes.” చాలా చక్కగా చెప్పారు. అయితే బహుశా ఇటువంటి రచన దానికి మూలం. ఇంతకు ముందు భారతదేశం మనకు ఇచ్చిన గొప్ప నాయకుడు మరియు సోషల్ యాక్టివిస్ట్, అడ్వకేటు, మొదటి ఇండియన్ గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా చక్రవర్తుల రాజగోపాలాచారి గారు ఉన్నారు. రాష్ట్రపతి పదవి కంటె ముందు గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా అనే పదవి ఉండేది. ఆ పదవిలో రాజగోపాలాచారిగారు ఉన్నారు.

**1.00 pm (17)**

"When intelligence matures and lodges securely in the mind, it becomes wisdom. When wisdom is integrated with life and issues out in action, it becomes bhakthi. Knowledge, when it becomes fully mature is bhakthi. If it does not get transformed into bhakthi, such knowledge is useless tinsel. To believe that jnana and bhakthi, knowledge and devotion are different

from each other, is ignorance." అంటే మేధస్సు ఎప్పుడైతే పరిమితి చెంది మన మనస్సులో స్థిరంగా, సురక్షితంగా స్థిరపడుతుందో అప్పుడది జ్ఞానమవుతుంది. జ్ఞానం ఎప్పుడైతే మన జీవితంలో విలీనమై మన నడవడికలో ఒక భాగమవుతుందో అప్పుడు భక్తవుతుంది. మేధస్సు పరిపూర్ణంగా పరిమితి చెందినప్పుడు భక్తి అవుతుంది. ఎప్పుడైతే జ్ఞానం భక్తిగా మారదో అప్పుడది పనికి రాదు, ఉపయోగపడదు. అదే విధంగా జ్ఞానం, భక్తి ఈ రెండూ వేరు వేరు అనుకోవడం అజ్ఞానమని చక్కగా చెప్పారు. అదే బాటలో ఈరోజు రాజకీయం గానీ, ప్రజా సేవ గానీ రెండూ వేరు వేరు కాదనే భావనతో ఈ సిద్ధాంతాలు కలిగిన మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు, సభ్యులందరికీ, మా గురువు గారికి, ముఖ్యంగా మా నేత జగన్మోహన్ రెడ్డి గారికి నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఎప్పుడైనా బడ్జెట్‌లో సహజంగా ఏదో ఒక బెంచ్‌మార్క్ ఉంటుంది. అక్కడ నుంచి మనం మొదలు పెడతాం. ఎందుకంటే బడ్జెట్ అంటే అంచనాలే. అంచనాలను మనం ఆధారం చేసుకోవాలంటే ఏదో ఒక ఫిగర్ దగ్గర మొదలు కావాలి. అవి వాస్తవ అంకెలు. అంటే ఆడిట్ అయిన ఫిగర్స్. 2014-15 ఆడిట్ అయిన ఫిగర్స్ చూస్తే ఈసారి ఇచ్చిన బడ్జెట్ బుక్‌లో అంటే వాల్యూమ్ 6 లో మొట్ట మొదటిసారిగా అవి లేవు. ఎందుకు లేవనేది ఒక ప్రశ్న. దీంట్లో లేకపోగా మాకు ఒక ట్యాబ్ ఇచ్చారు. ఆ ట్యాబ్‌లో చూస్తే 2014-15 కి సంబంధించిన ఫిగర్ ప్రత్యేక ఫోల్డర్‌లో పెన్‌డ్రైవ్‌లో ఇచ్చారు. అంటే కొంత భాగం సమాచారం మనకు వాల్యూం నెం.6 లో ఇచ్చారు. మరి కొంత భాగం సమాచారం ఎస్సీ ప్లాను మరియు యాన్యువల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంటులో మాత్రం ఇచ్చారు. కొంత భాగం సమాచారం ట్యాబులో ఇచ్చారు. కొంత భాగం సమాచారం పెన్‌డ్రైవ్‌లో ఇచ్చారు. ఈ పరిస్థితుల్లో notwithstanding what is there in Sections 150 and 153 of our Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, generally it is a tradition. ఇది ఒక పరంపర. ముందు సంవత్సరానికి చెందిన వాస్తవ అంకెలు ఇస్తారు. ఈసారి అవి ఇవ్వనందు వలన, కనఫ్యూజన్ వలన ఏదైనా గానీ అంచనాలు ఏ విధంగా చేస్తున్నారు, ఇంతకు ముందు వచ్చిన అంకెలు కరెక్టుగా ఉన్నాయా అనేది కనుక్కోవడం చాలా ఇబ్బంది అయింది. మొన్ననే పక్క రాష్ట్రం తెలంగాణలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసినా కూడా కచ్చితంగా 2014-15 వాస్తవ అంకెలు ఇవ్వడం జరిగింది. ఈ పరిస్థితుల్లో మన దగ్గర లేనప్పుడు మనకుండే ఒకే ఒక ఆధారం మీరిచ్చిన జనరల్‌గా ముఖ్యమంత్రి గారి డైరీ కోర్ డాష్ కోడ్ చూసినట్లైతే 2015-16 లో రూ.54,574 కోట్లు రెవెన్యూ ఖర్చు చూపించారు. పూర్తి ఖర్చు రూ.32,688 కోట్లు చూపించారు. అంటే మధ్యలో రూ.22 వేల కోట్లు ఎక్కడకి పోయాయనుకుంటే కింద పబ్లిక్ డిపాజిట్స్ రూ.22 వేల కోట్లు కట్టామని చూపిస్తున్నారు. రూ.22,000 కోట్లు పబ్లిక్ డిపాజిట్స్ చూపించాలంటే దీనికి ఎఫ్ఆర్‌బిఎం అనుమతి తీసుకున్నామా, లేదా వేరే అనుమతులు తీసుకున్నామా అనేది ఒకసారి గమనించాలి.

ముఖ్యమైన చర్చ జరుగుతున్నప్పుడు ఆర్థికశాఖా మంత్రివర్యులు ఇక్కడ లేరంటే ఆశ్చర్యకరంగా ఉంది. బడ్జెట్ ఎస్టిమేట్స్ చూస్తే రూ.1,07,810 కోట్లు కనబడుతోంది. మన బడ్జెట్ డాక్యుమెంటు వాల్యూం 6 లో చూస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన Grant-in-Aid రూ.21,779 కోట్లు కనబడుతోంది. అదే విధంగా పూర్తిగా రెవెన్యూ రాబడి వచ్చి రూ.90,000 కోట్లు కనబడుతోంది. రూ.90,000 కోట్లలో రూ.21,779 కోట్లు గ్రాంట్–ఇన్–ఎయిడ్ అని కనబడుతోంది. మన రెవెన్యూ ఖర్చు రూ.1,14,000 కోట్లు. అంటే రూ.1,14,000 కోట్లు ఖర్చు, రూ.90,000 కోట్ల చిల్లర రాబడి కనబడుతోంది దాంట్లోనే కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్–ఇన్ –ఎయిడ్ రూ.21,000 కోట్లు అని కనబడుతోంది. అంటే రూ.24,314 కోట్లు దాదాపుగా మనకు రెవెన్యూ లోటు ఏర్పడింది. దానికి తోడు మనం గమనించినట్లైతే క్యాపిటల్ ఖర్చు రూ.11,409 కోట్లు. అంటే మొత్తం కలిపి రూ.35,724 కోట్లు మనకు రెవెన్యూ లోటు, మన రిసోర్స్ గ్యాప్ కనబడుతోంది. రూ.35,724 కోట్లు రిసోర్స్ గ్యాప్, రూ.5 లక్షల కోట్ల జిఎస్‌డిపి (రాష్ట్రీయ స్థూల ఉత్పత్తి) మీద లెక్కేసినట్లైతే దాదాపుగా 7 శాతానికి చేరుతుంది. ఎప్పుడైనా మన లోటు 3 శాతం కంటే దాటి పోయేందుకు అవకాశం లేదని ఎఫ్ఆర్‌బిఎం నార్మ్స్ చెప్పినప్పుడు ఈ 7 శాతం ఏ విధంగా ఎరైవ్ అయ్యారని కచ్చితంగా ప్రభుత్వం ఈ సభకు తెలియచేయవలసిన అవసరముందని నేను తెలియచేస్తున్నాను.

ఇంతకు ముందే చెప్పినట్లుగా రూ.22,000 కోట్లు పబ్లిక్ డిపాజిట్లు తిరిగి కట్టాలని అన్నారు. అసలు పబ్లిక్ డిపాజిట్లు రూ.22,000 కోట్లు ఎప్పుడు వాడారు, ఎందుకు వాడారు, దానికి తగిన అనుమతులు తీసుకున్నారా, దానిని తిరిగి కట్టేటప్పుడు తగిన అనుమతులు తీసుకున్నారా అనేది కూడా మనం చూడాలి. Annual Financial Statement లో చూసినట్లైతే కొన్ని తేడాలు నేను చెబుతాను. మనం మొత్తం ఖర్చు చూసినట్లైతే మార్చి, 14వ తేదీ నాటికి అంటే మొన్నటికి రూ.70,000 కోట్లు కనబడుతున్నది. మనకు ఆర్థిక శాఖా మంత్రివర్యులు మొన్ననే బడ్జెట్ ప్రసంగంలో మొట్ట మొదటిసారిగా అంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మనకు 99.26 శాతం ఏదైతే ఖర్చు చూపించామో, అంత ఖర్చు పెట్టగలిగామని చాలా గర్వంగా చెప్పారు. ఇక్కడ రోజూ ముఖ్యమంత్రి గారు చూసే కోర్ డాష్ కోడ్‌లో బడ్జెట్ మనకు రూ.1,08,000 కోట్లు, ఇంత వరకూ ఖర్చు చేసింది రూ.70,000 కోట్లు, ఇప్పటికి కూడా రూ.38,000 కోట్లు మనం ఖర్చు పెట్టాల్సిన అవసరముంది. 99 శాతం ఖర్చు పెట్టామని చెప్పడం నిజమైతే రూ.38,000 కోట్లు ఖర్చు పెట్టాలి. ఇది వాస్తవమేనా, ఇదంతా ఊరికే అంకెలు ఇస్తున్నారా మనం కనుక్కోవలసిన అవసరముంది. ఒకవేళ 2014–15 లో రాష్ట్ర విభజన జరిగింది, ఏప్రిల్, మే కు సంబంధించి రెండు నెలలు అనుకున్నా కూడా ఈరోజుకి కూడా రెండు సంవత్సరాల తరువాత మనకు 10 నెలలు దాటి మిగతా అకౌంట్స్ రాలేదంటే ఇది నిజంగా రాలేదా లేకపోతే ఉద్దేశపూర్వకంగా కప్పిపుచ్చుతున్నామా చూసుకోవలసిన అవసరముంది. గ్రాంట్–ఇన్–ఎయిడ్ ఏ విధంగా ఉందో ఒక్కసారి చూడండి. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు

వచ్చిన గ్రాంట్-ఇన్-ఎయిడ్ 2008-09 నుంచి చూసినట్లైతే రూ.8000 కోట్లు ఆ సంవత్సరం, 2009-10 లో రూ.9550 కోట్లు, 2010-11లో రూ.9900 కోట్లు, 2011-12 లో రూ.10,800 కోట్లు, 2012-13 లో రూ.7700 కోట్లు, సడెన్‌గా 2014-15 లో రూ.22,000 కోట్ల గ్రాంట్-ఇన్-ఎయిడ్ చూపిస్తున్నారు. అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అంతకు ముందు సంవత్సరం వరకూ 10 సంవత్సరాల నుంచి చూసుకున్నా రూ.8000 కోట్ల నుంచి రూ.10000 కోట్లు మాత్రమే వచ్చేది ఒకటే సంవత్సరంలో అంటే 2014-15 లో మాత్రం ఏకంగా రూ.22,000 కోట్లకు వెళ్లిపోతోంది. పోనీ ప్రభుత్వం చెప్పేదే కరెక్ట్ అని అనుకుందాం. ఒక్కసారి తెలంగాణ బడ్జెట్ చూసినట్లైతే 2014-15కు వాళ్లు మాత్రం నిజాయితీగా అకౌంట్స్ చూపించారు. దాంట్లో రూ.7000 కోట్లు చూపిస్తున్నారు. ఒకవేళ ఆ లెక్క ప్రకారం చూసినట్లైతే వాళ్లది కరెక్ట్ అయితే రూ.7000 కోట్లు మనం భాగిస్తే ఎంతొస్తుందనేది ఆంధ్రప్రదేశ్ భాగానికి లెక్కేస్తే మనకు అంత రావాలి. అంటే మొత్తం కలిపి మనకు రావలసింది రూ.17,000 కోట్లు. అంటే తెలంగాణకు రూ.7000 కోట్లు వస్తే మనకు లెక్క ప్రకారం రూ.10,000 కోట్లు రావాలని అనుకుంటాం. కానీ మనకు ఎప్పుడైతే రాష్ట్ర విభజన జరిగిందో మనకు ఫైనాన్స్ కమీషన్ వాళ్ల రికమెండేషన్ ప్రకారం రూ.6000 కోట్ల చిల్లర మనకు పోస్ట్ డెవల్యూషన్ రెవెన్యూ బ్రిడ్జింగ్ వచ్చింది కాబట్టి రూ.6000 కోట్ల చిల్లర వేసుకున్నా మనకు వాస్తవానికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ మాగ్జిమమ్ రూ.11,000 కోట్లు రావలసి ఉండగా ఏకంగా రూ.22,000 కోట్లు చూపిస్తున్నారు.

**1.10 pm(18)**

ఇవి ఎటువంటి లెక్కలు, ఎక్కడ నుంచి వచ్చాయి, పోనీ కరెక్ట్‌గా ఉన్నాయా అని మనమేమైనా చూద్దామంటే పుస్తకాల్లో ఎక్కడా క్లారిటీ ఉండదు. కొంత భాగం పుస్తకంలో కొంత భాగం టాబ్లెట్‌లో కొంత భాగం పెన్‌డ్రైవ్‌లో. తర్వాత చుద్దాం అధ్యక్షా. రివైజ్డ్ ఎస్టిమేట్స్ 2015-16లో చూస్తే మళ్లీ వాపస్ రూ.18 వేల కోట్లకు వస్తుంది. లెక్కలనేవి ఇచ్చినప్పుడు ఏదైనా గానీ కరెక్టు లెక్కలు ఉండాలి ఇంత discrapencies వస్తే మనం ద్రవ్య లోటును ఏ విధంగా లెక్కించగలం? ద్రవ్యలోటు లెక్కేయలేనప్పుడు ఇక మిగతా బడ్జెట్ గురించి మాట్లాడేదేముంది? అదేవిధంగా ఒక్కసారి ఈ ఫిగర్స్‌ని చూడండి. పోయిన 2015-16 బడ్జెట్ ఎస్టిమేట్స్ రివైజ్డ్ ఎస్టీమేట్స్ 2015-16 Share of Central Taxes ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన పన్ను రాబడి రూ.44,423 కోట్లు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో ఎంత ఉంది? మళ్లా రూ.44,423 కోట్లు ఉంది. పన్నేతర ఆదాయం రూ.5,341 కోట్లు మళ్లా రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.5,341 కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్స్ ఇన్-ఎయిడ్ బడ్జెట్ ఎస్టిమేట్స్ 2015-16లో రూ.17,722 కోట్లు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.17,722 కోట్లు. ఈ విధంగా అన్నీ బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో ఏ ఫిగర్స్ అయితే ఉన్నాయో రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో కూడా అవే ఫిగర్స్ కనిపిస్తున్నాయి. ఇది సామాన్య మానవుడికి అర్థం కావాలంటే "ఈ రోజు నేను ఏమని అనుకుంటున్నాను 2016-17 సంవత్సరానికి నా ఇంటి ఖర్చుకు గాను నేను రూ.1,53,456 వస్తుందని లెక్కేసి ఆరు నెలల తర్వాత రివైజ్డ్ ఎస్టిమేట్స్ వచ్చినప్పుడు

రూ.1,53,456 అదే అంకెలు వచ్చే విధంగా, ఇంత బ్రహ్మాండమైన క్యాలుక్యులేషన్. ఇంత మేధావులు, ఇంత భాస్కరా చార్యులు, ఇంత ఆర్యభట్టలు ఎక్కడ నుంచి వచ్చారో మాకైతే ఆశ్చర్యమవుతుంది.

అదే విధంగా లోటు బడ్జెట్. ఎవర్ని అడిగినా లోటు బడ్జెట్ అంటున్నారు. రూ.16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉందని పదే పదే విభజన జరిగినప్పటి నుంచి చెబుతున్నారు. మేము అడిగేదేమంటే లోటు బడ్జెట్ ఉంది, లోటు బడ్జెట్ ఉంటుంది. కానీ అంత ఖచ్చితమైన ఫిగర్‌ని ఎవరైనా ఎట్లా చెప్పగలరు? రెండు సంవత్సరాల తర్వాత కూడా మనం చెప్పేది ఎంత అధ్యక్ష? ఆ రోజు బడ్జెట్ స్పీచ్‌లో 2014-15లో మన రెవెన్యూ లోటు రూ.16,200 కోట్లని చెప్పారు, ఈ రోజు రెండు సంవత్సరాల తర్వాత బడ్జెట్ స్పీచ్‌లో మరలా రూ.16,200 కోట్లని చక్కనైన ఫిగర్ ఇస్తున్నారు. ఇది నమ్మశక్యమైన ఫిగరేనా అధ్యక్షా? ఎందుకంటే రాష్ట్ర బడ్జెట్ అనేది ఈ శాసనసభకు ప్రధానమైన బాధ్యత మిగతావన్నీ సెకండరీ. ఏదైతేనేమి బ్రహ్మాండమైన క్యాల్క్యులేషన్ చేసినారు. మాకు డౌట్ ఏమి వస్తుందంటే రూ.21 వేల కోట్ల చిల్లర ఏదైతే ఫైనాన్స్ కమీషన్ రెకమండేషన్స్ ఉన్నాయో అవేమన్నా ఏకంగా అయిదేళ్లకు ఒకటేసారే దీంట్లో కలిపేస్తున్నారా అని మాకు డౌట్ వస్తుంది.

అదేవిధంగా పవర్ సెక్టార్‌కి సంబంధించిన బడ్జెట్ డాక్యుమెంటు ఆడిటెడ్ అకౌంట్స్ చూసినట్లయితే 2012-13కు రూ.6500 కోట్లు 2013-14కు రూ.7500 కోట్లు, 2014-15 మాత్రం రూ.13,200 కోట్లకు పోతుంది. ఒక ప్రక్కనేమో బ్రహ్మాండంగా పవర్ పరిస్థితి ఉంది. మేము సాధించిన పవర్ బ్రహ్మాండంగా లేదు, మొత్తం భారతదేశంలోనే ది బెస్ట్ పవర్ ప్రొడక్షన్, ఇంత బ్రహ్మాండమైన పవర్ ప్రొడక్షన్ ఉంది, అన్ని రకాల విద్యుత్‌ను మనం తయారు చేస్తూ, మనమే ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నామని ప్రతి రోజు చెప్పుకుంటూ, మామూలుగా రూ.7500 కోట్లు ఉండాల్సింది ఒక్కటేసారిగా డిస్కంల కొరకు ఏకంగా రూ.6000 కోట్లు ఎందుకు ఇచ్చారు? మళ్లా రివైజ్డ్ ఎస్టిమేట్స్ 2015-16కి రండి రూ.13 వేల కోట్ల నుంచి మళ్లా రూ.4 వేల కోట్లకు వస్తుంది. మళ్లా ఈ సంవత్సరం చూస్తే రూ.3700 కోట్లకు వస్తుంది. ఇవన్నీ నమ్మశక్యమైన ఫిగర్సేనా అధ్యక్షా? నాకు అర్థం కావడం లేదు. దీనిని నిజమా కాదా అని చూద్దామంటే బడ్జెట్ డాక్యుమెంట్స్‌లో ఎక్కడా క్లారిటీ ఉండదు. అదేవిధంగా ఒక్కసారి రెవెన్యూ ఖర్చు చూడండి. 2008-09 నుంచి చూసినట్లయితే ఇవి కంబైన్డ్ రాష్ట్రానికి సంబంధించిన వివరాలు. 2008-09 రూ.62 వేల కోట్లు, 2009-10 రూ. 63,500 కోట్లు 2010-11 రూ.78,500 కోట్లు 2011-12 రూ.90 వేల కోట్లు 2012-13 రూ.1,00,000 కోట్లు, 2013-14 రూ.1,10,000 కోట్లు సడెన్‌గా 2014-15కి వచ్చేసరికి రూ.1,14,000 కోట్లు అవుతుందా? రూ.1,14,000 కోట్లు ఎక్కడ మన కొత్త రాష్ట్రానికి? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,10,000 కోట్లు అవుతుటే, ఇప్పుడుండే ఆంధ్రప్రదేశ్‌కి వచ్చే సంవత్సరానికి రెవెన్యూ ఖర్చు రూ.1,14,000 కోట్లు. ఒక వేళ ఆ లెక్కలు కూడా వేసి చూద్దాం. ఒకవేళ మనం

2013–14కి రూ.1,10,000 కోట్లు వేసుకొని యావరేజ్‌గా 10 శాతం పెరుగుదలను తీసుకొని దానిని పన్నెండు నెలలకు భాగించినా కూడా రూ.70 వేల కోట్లకు దాటే ప్రసక్తే లేదు. చర్మాస్ కంపెనీ మాదిరిగా నేను 40 శాతం డిస్కౌంటు చేసి చెబుతున్నాను. రూ.70 వేల కోట్లు దాటే దానికి అవకాశమే లేనప్పుడు రూ.1,14,000 కోట్ల ఖర్చు ఏ విధంగా చూపిస్తున్నారు? ఒక వేళ రూ.1,14,000 కోట్ల ఖర్చు గనుక నిజమైతే అంత రెవెన్యూ డెఫిసిట్‌ను ఎక్కడి నుంచి తెచ్చారు? ఎవరు మనకు అప్పు ఇచ్చారు? ఏ ఆస్తులను మనం అమ్మినాము? రూ.35 వేల కోట్ల తేడా ఎక్కడ నుంచి వచ్చింది? ఆ తేడా ఎక్కడ నుంచి వచ్చిందని కనుక్కుందామంటే ఎక్కడైనా కనిపిస్తుందా? కనిపించదు. పోనీ వచ్చే సంవత్సరం చూడండి. 2015–16 చూసినట్లయితే రూ.1,14,000 కోట్ల నుంచి రూ.93,500 కోట్లకు వస్తుంది. అంటే వచ్చే సంవత్సరం 2015–16లో లెక్క ప్రకారం అయితే మనకు ఫిట్‌మెంటు ఛార్జీలను పెంచి పీఆర్‌సీ రికమండేషన్ 43 శాతం పెరిగింది. 43 శాతం గవర్నమెంటు ఉద్యోగులకు జీతాలు అవన్నీ పెరిగినా కూడా 2015–16 రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.93 వేల కోట్లు చూపిస్తున్నారు. కానీ 2014–15లో మాత్రం రూ.1,14,000 కోట్లు చూస్తున్నారు. ఇవన్నీ నమ్మశక్యమైన అంకెలేనా అధ్యక్షా? నాకు అర్థం కావడం లేదు.

అసలు ఏ విధంగా తగ్గుతుంది, ఏ విధంగా పెరుగుతున్నాయనే దానికి ఏమన్నా సపరేట్ ఫోల్డర్‌లో యాక్చువల్స్ చూపిస్తున్నారా? ఒకవేళ ఆడిటెడ్ అకౌంట్స్ అయితే ఏజీ గారు ఏమైనా కెవియట్స్‌తోబాటు ఇచ్చారా? అంటే సపరేటుగా అండర్‌లైన్డ్‌వి ఇచ్చారా? అవి కూడా చూపించడం లేదు. ఈ అంకెలంతా చూస్తుంటే ఒక ప్రక్క గ్రాంట్స్ ఇన్–ఎయిడ్ సెట్ కాదు, ఎక్స్‌పెండీచర్ సెట్ కాదు, రెవెన్యూ ఖర్చు సెట్ కాదు, ఎక్స్‌పెండీచర్‌కి ఇవి కలిపితే సెట్ కాదు. ఏదీ సెట్ కావడం లేదు. దీనిని చూసినట్లయితే నాకు ఒక్కటి అనిపిస్తుంది. ప్రపంచానికే భరతఖండాన్నిచ్చిన ఒక గొప్ప వ్యక్తి, అర్థ శాస్త్రం అనే అర్థం అందరికీ తెలియజేసిన మన చాణక్యుడు ఒక మాట చెప్పాడు "ఒక చేప నీళ్లలో ఉన్నప్పుడు నీళ్లు ఎప్పుడు త్రాగుతుందో కనుక్కునేది ఎంత కష్టమో ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడితే కనుక్కునేది కూడా అంతే కష్టమని" చెప్పాడు. ఈరోజు ఒక వేళ చాణక్యుడు బ్రతికి ఉన్నట్లయితే ఈ విధంగా చెప్పి ఉండేవాడు "ఒక చేప నీళ్లలో ఉన్నప్పుడు నీళ్లు ఎప్పుడు త్రాగుతుందో కనుక్కునేది ఎంత కష్టమో ఒక ప్రభుత్వం తనకై తాను అంకెలను తారుమారు చేస్తే కనుక్కునేది కూడా అంతే కష్టమని " చెప్పేవాడని సభకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా జిఎస్‌డిపిని చూడండి, అధ్యక్షా. Agriculture Sector was registered as a Primary Sector. అంటే మన అగ్రికల్చర్ సెక్టర్ బాగా పెరిగింది. 8.4 శాతం చూపిస్తుందని చెప్పారు. 8.4 శాతం ఏ విధంగా చూపిస్తుంది? దాంట్లోనే మళ్లా చెబుతున్నారు అసలు అగ్రికల్చర్ 7 శాతం తక్కువైంది కానీ చేపలు బాగా అమ్మినాము, పౌల్ట్రీ బాగా జరిగింది, పశుసంవర్ధక శాఖ బాగా పెరిగింది అంటున్నారు. నాకు అర్థం కావడం లేదు, అసలు

వ్యవసాయమే 7 శాతం మైనస్‌లోకి వచ్చినప్పుడు ఎన్ని చేపలైతే, ఎన్ని కోళ్లైతే, ఎన్ని కంజులైతే, ఎన్ని పొట్టేళ్లైతే మీకు బ్యాలెన్స్ వస్తుందో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

చేపల ఉత్పత్తి 35 శాతం పెరుగుతుందని చెబుతున్నారు. చేపల చెరువులు ఉండే వారిని చాల మందిని నేను అడిగాను. వాళ్లు ఏమన్నారంటే అయ్యో రెండు సంవత్సరాలు అయ్యింది ఒకపక్క చూస్తే కరువు, ఒకపక్క వర్షాలు లేక డ్రౌటు, మరోపక్క వైజాగ్ మరియు నెల్లూరు ప్రాంతాల్లో తుఫాన్లు, అంటే చేపల చెరువులకు ఒకపక్క వర్షాలు లేక అక్కడ ఇబ్బంది ఉంది, తుపాన్లు వచ్చి మరోపక్క అక్కడ కొట్టుకొనిపోయే పరిస్థితి ఉంటే, నీళ్లు లేని చేపలనేమైనా కనుక్కున్నారా? లేదా సముద్రంలో మనమేమైనా కొత్త రకం చేపలను కనుక్కున్నామా? ఈ చేపల ఉత్పత్తి 35 శాతం ఎలా పెరిగిందనేది మాత్రం మాకైతే అర్థం కావడం లేదు.

**మ.1.20 (19)**

ఇది కాక, మనం అంకెల విషయాన్ని పరిశీలించే ముందు ఒక విషయం చెప్పాల్సి ఉంది. మనకు ఇంతకు ముందు అంకెలన్నీ అర్థం కావాలనే ఉద్దేశంతో ఒక సంవత్సరం క్రితం గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం తరఫున ఒక White Paper పబ్లిష్ చేశారు. ఏమి ఆ White Paper అంటే, "ఉన్నది ఉన్నట్టుగా" అని అర్థం. దాని పేరు "ఉన్నది ఉన్నట్టుగా" అని ఉంది. నేను కూడా ఏమి ఉంది ఆ బుక్‌లో అని సుమారుగా బుక్ అంతా రాత్రికి రాత్రి బాగా కష్టపడి చదివాను. ఎందుకంటే, ఉన్నది ఉన్నట్టుగా అని ఉంది కాబట్టి, చదవాల్సి వచ్చింది. ఆ ఉన్నది ఉన్నట్టుగా అనే బుక్‌ను మనం చూసినట్లైతే ముఖ్యంగా దాంట్లో ఉన్నదేమిటంటే;

(1) మేము 1994వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు ఏదైతే బ్రహ్మాండమైన పరిపాలన చేసినామో, అప్పుడు ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బ్రహ్మాండంగా ఉంది. అన్ని విధాలుగా కూడా బాగా ఫిట్‌గా ఉంది. 2004 నుంచి 2014వ సంవత్సరం వరకు పరిపాలన సరిగా లేదు. కాబట్టి, ఆంధ్రరాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారింది. ఇది ఎంతవరకు నిజమో కాదో అని పరిశీలించడం జరిగింది. వాళ్లు ఇచ్చిన అంకెలే. నేనేమి ఎక్కువ లోతుకు కూడా పోలేదు.

(ఆ సందర్భంగా సభ్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారు "White Paper Book" ను సభా స్థానం వైపు చూపిస్తూ ప్రసంగించసాగారు)

ఇక్కడ చూడండి మొదటి అంశం అధ్యక్షా, పట్టిక 1, పేజి నెంబర్: 29, శాఖల వారీగా అభివృద్ధి రేటు ఆంధ్రప్రదేశ్ మరియు ఇండియా మనం చూసినట్లైతే, మన రాష్ట్రీయ స్థూల

ఉత్పత్తి రేటును మనం లెక్కేసినట్లైతే, 1960 నుంచి 2001, 2004 వ సంవత్సరం వరకు చాలా gradual గా పెరిగింది. 2, 3, 5, 5, 4, 8% ప్రకారంగా చాలా gradual గా, చిన్నగా step by step రాష్ట్రీయ స్థూల ఉత్పత్తి రేటు పెరిగింది. 2004-05వ సంవత్సరం నుంచి మాత్రం massive గా పెరిగింది. 9, 8, 9, 11, 12% గా రేటు పెరిగింది. Especially, 2004 నుంచి 2009 వ సంవత్సరం వరకైతే మొత్తం బహుశా భారతదేశం average తో compare చేస్తే, భారత దేశం కంటే బ్రహ్మాండమైన average కనబడుతోంది. మరి ఆరోజుల్లో ఆ విధంగా పెరగడానికి కారణం ఆనాటి రాజశేఖరరెడ్డి గారి పరిపాలనా, కాదా అని నాకు doubt వచ్చి అడుగుతున్నాను.

అదే విధంగా రెండవ పాయింట్‌కు పోతే, per capita అంటే, తలసరి ఆదాయం విషయానికొస్తే, ఈ బుక్‌లో ఏమని చెప్పినారంటే, అసలు "విజన్". "విజన్" అంటే మనకు ఇష్టమైన పదం. ఆ word "vision". అంటే, మనకొక్కరికే విజన్ తెలుసు. నా విజన్ బాగుంది కాబట్టి, ఆరోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం బాగుండింది, ఆ తరువాత visionaries ఎవరూ లేరు కాబట్టి తగ్గిపోయింది. ఇది మీ లెక్కనే, పట్టిక 2లో మీరు చెప్పిన లెక్కలనే నేను **మీ బుక్‌లో "ఉన్నది ఉన్నట్టుగానే" అనే పుస్తకంలోని** అంకెలనే ప్రస్తావిస్తున్నాను. ఉన్నది ఉన్నట్టుగానే అనే పుస్తకంలో చెప్పిన అంకెలను చూసినట్లయితే తలసరి ఆదాయం విషయంలో సంవత్సరం భాగానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరియు భారత దేశాన్ని పోలిక చేసినట్లైతే 1970వ సంవత్సరంలో నాలుగు వేల చిల్లర, 1980వ సంవత్సరంలో ఆరు వేల చిల్లర, 1990లో ఎనిమిది వేల చిల్లర, 1990-2000 సంవత్సరాల్లో పది సంవత్సరాల్లో అంటే, ఆ కాలంలో పదిహేను, పదహారు వేలు ఉండింది. అదే 2004వ సంవత్సరం నుంచి చూడండి. Exact double, double, double, double. 20, 20, 30, 40, 50, 60, 70, 80.

Highest growth rate మనకు 2004 నుంచి 2009 సంవత్సరం వరకు ఉన్నటువంటి రాజశేఖరరెడ్డి గారి కాలంలో ౮౦% ఉండేది. అదే 2009-2014వ సంవత్సరానికి వచ్చేసరికి భారత దేశం కంటే కూడా growth rate లో hike వచ్చింది. ఈ విధంగా చూసిన వారెవరికైనా ఒక ఆలోచన వస్తుంది కదా? ఎంతవరకు నిజమనే విషయం లెక్కలను పరిశీలించినట్లైతే ఎవరికైనా తెలుస్తుంది. వాస్తవాలు, ఉన్నది ఉన్నట్టుగానే, మీ బుక్‌లోని అంశాలే నేను చెబుతున్నాను. దాని తరువాత పన్ను.

సరే, రాబడి విషయానికొచ్చినట్లైతే, పన్నులు చూడండి. రెవెన్యూ విషయంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి 2004-05వ సంవత్సరానికి గాను రూ.16 వేల చిల్లర కోట్లు. 2008-09వ సంవత్సరానికి వచ్చేసరికి పన్ను రాబడి రూ. 33 వేల చిల్లర కోట్లు. అదే 2013-14 వ సంవత్సరానికి వచ్చేసరికి పన్ను రాబడి రూ. 64 వేల కోట్లు. అంటే, 2004-05 నుంచి 2008-09 సంవత్సరానికి వచ్చేసరికి correct గా double అయిపోయింది. అదే విధంగా 2008-09

నుంచి 2014-15వ సంవత్సరానికి పోయే సరికి మళ్లీ almost double అయింది. అదే విధంగా పన్నేతర రాబడి. మనకు Non Tax Revenue. అది కూడా మీరు చూసినట్లైతే, 2004-05 సంవత్సరానికి వచ్చేసరికి రూ. 3 వేల చిల్లర కోట్లు, 2008-09 సంవత్సరానికి అంటే రాజశేఖరరెడ్డి గారి స్వర్ణయుగంలో రూ. 3 వేల చిల్లర కోట్ల నుంచి రూ. 9 వేల చిల్లర కోట్లు. 2013-14 సంవత్సరానికి వచ్చేసరికి రూ. 15 వేల చిల్లర కోట్లు. ఇంకో విషయాన్ని చెబుతున్నారు. 1994 నుంచి 2004 సంవత్సరం వరకు రాష్ట్రంలో జరిగిన బ్రహ్మాండమైన పరిపాలన వలన మరి ఎక్కడెక్కడో అప్పులు పెరిగాయంట. ఆ పెరిగిన అప్పులను కూడా మనం ఒకసారి చూద్దాం.

ఆ విషయంలో ఈ "ఉన్నది ఉన్నట్టుగానే" అనే బుక్‌లో ఏమి వ్రాశారో చూద్దాం. "ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పౌరుడికి 2003-04 కంటే ఎక్కువ అప్పు అయ్యిందని" వ్రాశారు. ఎక్కువ అప్పు అనే విషయాన్ని మనం గమనించినట్లైతే, ఎప్పుడు కూడా అప్పు అనేది per capita అప్పు. అంటే మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి మీద లెక్కిస్తారు. ఆ విషయాన్ని మనం చూద్దాం. 2004-05 సంవత్సరంలో యాక్చువల్‌గా 29% ఉండేది, 2013-14 సంవత్సరానికి వచ్చేసరికి అది 20%కు చేరుకుంది. అంటే దాదాపు least percentage in the Country కి చేరుకుంది.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(రాయచోటి): అర్ధ గంట సమయం మా సభ్యుడికి ఇవ్వండి సార్.

MR SPEAKER: You have to complete within Half an Hour.

Yes, Rajendranath Reddy garu........

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి: అదే విధంగా పెట్టుబడి వ్యయాన్ని మనం చూసినట్లైతే, ఇరిగేషన్ రంగం మీద మనం పెట్టిన పెట్టుబడిని చూసినట్లైతే విషయం తెలుస్తుంది. ఉదాహరణకు హంద్రీ-నీవా సుజల స్రవంతి, గాలేరు-నగరి సుజల స్రవంతి, వెలిగొండ వంటి ప్రాజెక్టులను తీసుకుందాం.

అంచనా వ్యయం హెచ్.ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్టు నిర్మాణానికి గాను మొత్తం రూ. 6,800.00 కోట్లు కాగా అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ కాలంలో రూ. 13 కోట్లు మాత్రమే బడ్జెట్‌ను కేటాయించారు. అదే రాజశేఖరరెడ్డి గారు రూ. 3,900.00 కోట్లు ఇచ్చారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు రూ. 1,800.00 కోట్లు ఇచ్చాయి. అదే విధంగా జి.ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 7,200.00 కోట్లు కాగా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ కాలంలో రూ.17 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. రాజశేఖరరెడ్డి గారి హయాంలో రూ. 3,900.00 కోట్లు ఇచ్చారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు రూ.681.00 కోట్లు ఇవ్వడం

జరిగింది. ఆ తరువాత వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం అంచనా వ్యయం రూ. 4,765.00 కోట్లు కాగా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ కాలంలో రూ. 13.50 కోట్లు మాత్రమే బడ్జెట్‌ను ఇవ్వగా, రాజశేఖరరెడ్డి గారి హయాంలో రూ. 1,448.00 కోట్లు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు రూ. 14 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఎట్లా చూసినా కూడా ఇరిగేషన్ రంగంలో వెంటనే ఫలితాలు రాలేదంటే, నీటి పారుదల రంగంలో పెట్టుబడి పెట్టిన తరువాత నిదానంగా ఫలితాలు ఎక్కడైనా వస్తాయి. అట్లా గాకుండా ఎక్కడైనా డిశంబర్ మాసంలో పెట్టుబడి పెడితే జనవరి మాసానికే ఫలితాలు వస్తాయా? ఈరోజున పెట్టిన పెట్టుబడికి గాను కెనాల్స్ కంప్లీట్ కావాలి, రిజర్వాయర్స్ కంప్లీట్ కావాలి. హెచ్.ఎన్.ఎస్.ఎస్. నుంచి చెరువులను నీటితో నింపుతామని మొన్న వచ్చినప్పుడు మాకు చెబుతున్నారు. అసలు రూ. 5 వేల కోట్లు ఖర్చు అందు నిమిత్తం ప్రభుత్వం ఖర్చు పెట్టిన తరువాత పిల్లకాలువల త్రవ్వకానికి గాను రూ. 10 కోట్లు ఖర్చుపెట్టడానికే రెండు సంవత్సరాలైందే, రూ.5 వేల కోట్ల ఖర్చు ఆనాడు పెట్ట నిదే ఈరోజున పిల్లకాలువలు త్రవ్వడానికి అవకాశం ఉంటుందా? నాకు అర్థం కాక అడుగుతున్నాను.

అదే విధంగా Assets and Liabilities Ratio విషయాన్ని తీసుకుందాం. 1994వ సంవత్సరంలో మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రతి వంద రూపాయల అప్పుకు రూ.101/- రూపాయ ఆస్తి ఉండేది. 2004వ సంవత్సరం నాటికి అంటే, 1994 నుంచి 2004 సంవత్సరాల మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, వారి హయాం ముగిసేటప్పటికి మనకు వంద రూపాయల అప్పుకు గానూ రూ.45/- లు మాత్రమే ఆస్తి ఉండేది. 2004 నుంచి 2014 సంవత్సరానికి వచ్చే సరికి మనకుండే వంద రూపాయల అప్పుకు రూ. 103/- లకు ఆస్తి విలువ చేరిందనే విషయాన్ని మీ అందరికి కూడా నేను తెలియపరుస్తున్నాను. అన్ని విషయాలను ఈ "ఉన్నది ఉన్నట్టుగా" అనే పుస్తకంలో చూసిన తరువాతే చెబుతునానను. అందుకే నాకు ఒకటే అనిపిస్తోంది. ఇది "ఉన్నది ఉన్నట్టుగా" కాదు, "ఉన్నది లేనట్లుగా-లేనిది ఉన్నట్టుగా" ఉందని మరొకసారి చెబుతున్నాను. "ఉన్నది లేనట్టుగా" "లేనిది ఉన్నట్టుగా". ఎందుకంటే, ఈ లెక్కలన్ని కూడా మీరిచ్చిన లెక్కలే. మళ్లీ మీరు ఒకసారి బాగా చూసుకోవచ్చు. మేమేమి కొత్త విషయా లేమి చెప్పడం లేదు.

విద్యుత్ రంగం విషయానికొస్తే, విద్యుత్ రంగం అనేది మన pet product. మనం చేసినంత బ్రహ్మాండంగా విద్యుత్ రంగంలో సంస్కరణలను మరెవరు చేయలేదని ఎప్పుడూ చెబుతుంటారు. కానీ, ఆ లెక్కలను కూడా చూద్దాం. మేం చేసినంత విద్యుత్ ఉత్పత్తి ఎవరూ చేయలేదంటే, ఉత్పత్తి అనేది ఎప్పుడు కూడా installed capacity కాదు. ఎప్పుడైనా గానీ, ఎన్ని మిలియన్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందనేదే ప్రధానం. 1993-94 సంవత్సరానికొస్తే, 23 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. 2003-04 సంవత్సరానికి వస్తే 34 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. అంటే, 1994 సంవత్సరం నుంచి 2004 వ

సంవత్సర మధ్యకాలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఒక పది వేల చిల్లర మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను పెంచినట్టుగా తెలుస్తోంది. ఆ తరువాత చూడండి. 2004 సంవత్సరం నుంచి 2009 సంవత్సర మధ్య కాలంలో విద్యుత్ ఉత్పత్తిని చూసినట్లైతే 59 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. అంటే, ఇంచుమించుగా 40 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. అంటే, double అయిపోయింది. ఆ తరువాత 2013-14 సంవత్సరానికి వస్తే, 83 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. ఆ కాలంలో కూడా double అయింది. ఎందుకు ఈ విధంగా జరిగింది? అయినా కూడా short fall ఉందంటే, ఎప్పుడైనా ఒకటే గుర్తుపెట్టుకోవాలి. ఈరోజున లక్ష మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసిన తరువాత దాన్ని రెండు లక్షల మిలియన్ యూనిట్లు చేసినా తక్కువైందంటే, అది ఎందుకైందంటే, రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుతుంది. ఎప్పుడైతే జి.ఎస్.డి.పి. పెరుగుతుందో, automatic గా మనకు agriculture sector బాగుంటే, మనకు consumption పెరుగుతుంది, వ్యాపారం, manufacturing, పరిశ్రమలు బాగుంటేనే వ్యాపారం పెరుగుతుంది తప్ప కేవలం short fall పైన లెక్కను ఎవరూ వేయరు.

అదే విధంగా పన్నులు పెరగలేదని అంటారు. ఆ అంశాన్ని ఒకసారి చూడండి. 1995-96 సంవత్సర కాలంలో 19% పన్ను పెంచినారా, లేదా1996-97 సంవత్సరానికి గాను 32% పన్ను పెంచినారా, లేదా? 1998-99 సంవత్సరంలో 10% పన్ను పెంచినారా, లేదా? ఇదంతా చూస్తే, "ఉన్నది లేనట్లుగా-లేనిది ఉన్నట్టుగా" కనబడుతోంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా......

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం రాజేంద్రనాథ్ రెడ్డి గారు, దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారు మీరు మాట్లాడండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, రాజేంద్రనాథ్ రెడ్డి గారు కొద్దిగా బాగా తెలిసినవాడని నేను అనుకున్నాను. ఈరోజున విద్యుత్ రంగం గురించి మాట్లాడుతున్నాడంటే, నిజంగానే నాకు బాగా ఆశ్చర్యకరంగా ఉంది. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యంగా డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు కరెంటు పోతుందో ఎవరికి కూడా అర్థమయ్యేది కాదు.

(ఆ సందర్భంలో గౌరవ శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు మరియు గౌరవ కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖామాత్యులు శ్రీ కె. అచ్చెన్నాయుడు సభలోకి వచ్చారు)

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి): ఆనాడు మీరేమి చెప్పారు? అది కూడా చెప్పండి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.........

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, ఒక మాటలో చెప్పాలంటే, "మొగుడు మోటార్ల దగ్గర పెళ్లాం స్టార్టర్ల దగ్గర కాపురం చేసిన కాలాలు చాలా ఉన్నాయి. ఆ విషయాలు ఆయనకు తెలిసినట్టు లేవు. అంతే కాకుండా మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 22 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పాదన చేయడమే గాకుండా 24x7 పవర్‌ను ఈరోజున ప్రజానీకానికి ఇస్తున్నామంటే, భారతదేశంలోని విద్యుత్‌కు సంబంధించిన surplus రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో ఉంది. అంతేకాకుండా, transmission and distribution losses 10.29% ప్రకారం ఇస్తున్నాం. Efficiency పెరిగింది. దాన్ని single digit కు కూడా తీసుకురాబోతున్నాం. అంతేగాకుండా విద్యుత్ రంగంలో మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి గాను నాలుగు నేషనల్ అవార్డులు వచ్చాయి. అత్యధికంగా transmissions efficiency లో ఒక నేషనల్ అవార్డ్ వచ్చింది. Green Tech. అవార్డ్ వచ్చింది. ఉత్తమ Plant Load Factor అవార్డ్ వచ్చింది. అదే విధంగా Best Infrastructure for Power Plants అవార్డ్ కూడా మన రాష్ట్రానికి వచ్చింది. విద్యుత్ రంగంలో ఈ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వమే సాటి. గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషి ఫలితంగానే ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24x7 వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతోంది. అదే విధంగా రైతులకు మరియు పరిశ్రమలకు కూడా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామనే విషయాన్ని మీ ద్వారా సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఓ.కె. రైట్..... రాజేంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి: గౌరవ మంత్రివర్యులు చెప్పిన అంశానికి సంబంధించి నేను క్లుప్తంగా సమాధానాన్ని ఒక నిమిషంలో చెప్పేస్తాను. అధ్యక్షా, 2014-15 సంవత్సరం తరువాత పాపం ఎవరూ పెద్దగా కష్టపడి చేసినదేమి లేదు.

మిస్టర్ స్పీకర్: మీరు బడ్జెట్ పైన మాట్లాడండి ప్లీజ్ రాజేంద్రనాథ్ రెడ్డి గారు........

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, బడ్జెట్ గురించే నేను కూడా చెబుతుండేది.

MR SPEAKER: You have to conclude within 5 minutes. Please conclude.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి: అధ్యక్షా, విద్యుచ్ఛక్తిలో మహారాష్ట్ర మరియు తమిళనాడు రాష్ట్రాలు one of the biggest రాష్ట్రాలు కూడా short fall ను ఎదుర్కొన్నాయి. ఎందుకంటే, Thermal Power Plants installed capacity 2013-14 సంవత్సర మధ్యకాలంలో 19 వేల మెగావాట్ల విద్యుత్ ఉండగా, 2014-15 లో 24 వేల మెగావాట్ల విద్యుత్‌తో కలిపి మొత్తం 40 వేల చిల్లర మెగావాట్ల థర్మల్ పవర్ అనేది ఏకంగా 2014-15 సంవత్సరంలో ఒకటే సారి భారతదేశంలో అవి commissioning అయినాయి మరియు fully utilization లోకి వచ్చాయి.

**1.30PM (20)**

ఎందుకంటే, 2014-15కు ముందు బొగ్గు వాడకపు అవకాశం వివిధ కారణాల వలన తక్కువగా ఉండేది. కాబట్టి వచ్చాయి అంతే తప్ప ప్రత్యేకంగా ఈరోజు Installed Capacities పెంచడం అంటే, కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం అనేది ఇప్పుడు మొదలయ్యింది కాదు. అయిదు సంవత్సరాల క్రితం మొదలు పెట్టారు. కాబట్టి యావత్ భారతదేశం లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను లెక్కేసుకొని చూసినట్లైతే, ఎక్కడైనా 2014-15 తరువాత సరిపడా విద్యుత్ వచ్చింది తప్ప వేరే తేడా ఏమిలేదు.

రెవెన్యూస్ చూసినట్లైతే, 1994లో బ్రహ్మాండమైన ఆర్థిక పరిస్థితి ఉండేది అప్పుడు మనకు రెవెన్యూ లోటు అనేది రూ.21,994 అంటే దాదాపు రూ.22,000కోట్ల రెవెన్యూ లోటు ఉండేది. 2004-14కు వచ్చే సరికి రూ.11,000కోట్ల మిగులు రెవెన్యూకు చేరింది. ఇప్పుడు కూడా పరిపాలన బాగలేదని చెబుతారా? 1991వ సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో భాగంగా అప్పు లెక్కేస్తే 1991లో 21శాతం, 2004లో అప్పు అనేది 32శాతంకు పెరిగింది. 2013నాటికి ఆ అప్పు 22శాతం కు తగ్గింది. ఇవన్నీ రిపోర్టులు మాత్రమే నా కల్పితాలు కావు.

పేదరికం గురించి చూస్తే, 2004-05లో దేశ దారిద్ర్యరేఖ Poverty line index కింద చూసుకుంటే, మనకు 30 ఉండేవారు. 2009-10నాటికి ఆసంఖ్య 21మందికి దిగిపోయింది. 2011-12 నాటికి 9శాతంగా భారతదేశంలోనే అతి తక్కువకు వచ్చింది. ఇప్పుడు కూడా చెబుతారా? రాష్ట్ర స్థూల ఉత్పత్తి చూసుకున్నట్లైతే, వ్యవసాయం, పరిశ్రమలు, మరియు సేవారంగంలో ఎక్కడ చూసినా 2004-13 వరకు పెరుగుదల స్వర్ణ యుగమనేది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు కూడా ఇంకా ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్లుగా చెబుతుంటే దీనికి సమాధానం ఎవరు చెబుతారు అధ్యక్షా?

MR.SPEAKER : Please conclude..

శ్రీ బి.రాజేంద్రనాద్‌రెడ్డి ః అదేవిధంగా soft ware రంగాన్ని చూసినట్లైతే, మన రాష్ట్రం కర్నాటక రాష్ట్రం కన్నా ఏవిధంగా వెనుకబడిందో చూస్తే, 1994 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడవ స్థానంలో ఉండేది, 2004 నాటికి 5వ స్థానంతో ఐ.టి ఉత్పత్తుల్లో మనం వెనుకబడి ఉన్నామనేది నిజమా కాదా అని అడుగుతున్నాను. ఈనాటి బడ్జెట్ కేటాయింపులను గమనించినట్లైతే, బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్ర రాజధాని అత్యంత కీలకమైనదిగా చెప్పారు. రాజధాని నిర్మించే దానిలో ఉద్దేశం ఏమంటున్నారంటే, We plan to build a Capital where the Master plan is proposed by M/s. Surbana and M/s. Jurong. The main goals of these plans are to 1) create employment 2. Attract Investment; 3 Provide Good quality Housing 4) Nurture Nature and Environment; 5) Flood Management and 6) Heritage & Culture. అంటే రాజధాని నిర్మాణం అనేది పరిపాలన కోసం కాదు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు. మంచిదే. మరియు పెట్టుబడులు వచ్చేందుకు అంటున్నారు. నాకు తెలియక అడుగుతున్నాను Primary Motto'తో మనం రాజధాని నిర్మించేటప్పుడు పరిపాలనకోసం నిర్మిస్తే, మిగిలినవన్నీ కలుస్తాయా లేకపోతే ఇక్కడేమన్నా మనం Industrial Estate లేక Real Estate వ్యాపారం చేసుకునేదానికి రాజధాని నిర్మాణం చేస్తున్నామా అనేది తెలియక అడుగుతున్నాం అధ్యక్షా. ఇంకా చూసినట్లైతే రాజధాని నిర్మాణ ప్రాంతంలోనే తొమ్మిది నగరాలు, Manufacturing, Industries, Information Technology (I.T) Services, అక్కడనే రొయ్యలు అక్కడనే, చాపలు అక్కడనే, పత్తి అన్నీ అక్కడనే అయితే రాష్ట్రంలో 13 జిల్లాలకు గాను మిగిలిన 12 జిల్లాలు ఉండేది ఎందుకు అధ్యక్షా?

MR.SPEAKER : Please..

శ్రీ పి.నారాయణ ః అధ్యక్షా ఎన్నోసార్లు చెప్పాం రాజధాని అంటే కేవలం సచివాలయం, రాజ్‌భవనమే కాదు, రాజధాని అంటే ఆ రాష్ట్రం యొక్క ఆర్థిక స్థితిని ప్రతిబింబించేది. అందులో అన్ని Activities ఉండాలి. అందువల్ల తొమ్మిది నగరాలు ఉండేవిధంగా ప్రతిపాదించారు. ఆవిషయాన్ని పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలి కాని కేవలం ఒక సచివాలయంతోనూ, ఒక రాజ్ భవనంతోను రాజధాని కాదండీ రాష్ట్ర ఆర్థిక స్థితి అనేది చాలా ముఖ్యం.

శ్రీ బి.రాజేంద్రనాద్‌రెడ్డి ః అధ్యక్షా ఎక్కడైనా ప్రపంచ వ్యాప్తంగా గమనించండి పూర్వకాలంలో రాజులు, అతిరథ మహారాజులున్నప్పుడే, ఢిల్లీ కడతా తుగ్లకాబాద్ కడతా అది కడతా ఇది కడతా అన్నారు తప్ప ఈరోజు రాజధాని అనేది ఏదేశమైనా చూడండి Basically రాజధాని అనేది ఎప్పుడైనా కూడా అది పరిపాలన కోసమే. వ్యాపారం అనే దాని కోసం, ఆర్థిక వ్యవస్థ అనేదానికోసం ఇంకా ఎన్నో నగరాలున్నాయి. ఏ నగరం అయితే బెటర్‌గా ఉంటుందో అక్కడుండాలి. ఈరోజు మనరాష్ట్రంలో Visakhapatnam is better equipped, Visakhapatnam can also be developed. Kakinada can also be developed.

Nellore can also be developed. Tirupathi can also be developed, నేనేమంటున్నానంటే, అందరినీ సమానంగా అభివృద్ధి చేయమని కోరుతున్నాం.

MR.SPEAKER: O.K. Please conclude...

శ్రీ బి.రాజేంద్రనాద్‌రెడ్డి : పోలవరం విషయానికి వస్తే, నిన్ననే పోలవరంపై చర్చ జరిగింది. కేంద్రప్రభుత్వం పోలవరం నిర్మాణాన్ని మేము చేపడతాం అని అంటుంటే, లేదు మేమే చేపడతాం అంటున్నారు. ఇది ఎట్లా ఉందంటే, 30-40 సంవత్సరాలు మనం ఒక ఉద్యోగం చేసినతరువాత, ఒకవేళ పైఅధికారులు అకారణంగా ఆఉద్యోగం నుండి తొలగిస్తే, తొలగిస్తూతొలగిస్తూ, నిన్ను ఉద్యోగంలో నుండి తొలగించినందుకు నీకు ఒక గృహం నిర్మించి ఇస్తామని మేనేజ్‌మెంట్ అంటే, మనం వెళ్లి ఆ గృహం కూడా నేనే కట్టించుకుంటాను అన్నట్లుంది. మన రాష్ట్రాన్ని విడగొట్టి పక్కనేసినందుకు పోలవరం ప్రాజెక్టు మేము నిర్మించి ఇస్తాం అని అంటే, దానిని గూడా మేమే నిర్మించుకుంటాం అంటే ఎవరు చెప్పాలి అధ్యక్షా దీనికి సమాధానం?

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు నిన్న తెలుగులో అచ్చ తెలుగులో చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించబడింది, సంబంధిత అనుమతులను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. అనిచెప్పి దానికి సంబంధించిన ఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ భూభాగంలో కలపకుండా కాంగ్రెస్‌పార్టీ చోద్యంచూపించి రాష్ట్ర విభజన చేసింది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడి గారిని ఒప్పించి ఆఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ భూభాగంలో కలపడం వల్లనే పోలవరం ప్రాజెక్టు సాధ్యమయింది. 2018కల్లా జాతీయ ప్రాజెక్టుగా నారా చంద్రబాబు నాయుడు గారు పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు అపర భగీరథుడుగా చరిత్రలో నిలువబోతున్నాడు. జగన్మోహన్‌రెడ్డి గారూ చూసుకోండి.

శ్రీ బి.రాజేంద్రనాద్‌రెడ్డి : అధ్యక్షా ఈ కథ మాత్రం ఆవుదూడ కథలాగే.. అధ్యక్షా. అన్ని ప్రశ్నలకు కూడా ఒకటే సమాధానం. ఇంతకూ రాజధాని ఎప్పుడు తయారవుతుందంటే, నందోరాజ భవిష్యతి, పోనీ రైతు రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందంటే, నందోరాజ భవిష్యతి, డ్వాక్రా మహిళలకు ఎప్పుడంటే నందోరాజ భవిష్యతి, నిరుద్యోగ భృతి ఎప్పుడంటే నందోరాజ భవిష్యతి, ఇంతకు ఏంటీ నందోరాజ భవిష్యతి అంటే, అప్పట్లో నందరాజు అనే యువరాజు ఉండేవారంట..

MR. SPEAKER : Please Conclude..

శ్రీ బి.రాజేంద్రనాద్‌రెడ్డి : రెండు నిమిషాలే అధ్యక్షా.. అయితే నందరాజుకు ఇద్దరు భార్యలు పెద్దభార్య, చిన్నభార్య. చిన్నభార్యమీద కొంచెం ప్రేమ ఎక్కువైతే, చిన్నభార్యతో కలిసి నందరాజు అరణ్యాలకు వెళ్లారంట, పోయిన తరువాత ఒకరోజు రాజభవనంలో మహారాణి మరియు యువరాజు ఉండగా అటు పోతూ పోతూ, ఒక వర్తకుడు సరకుల అమ్మకం కోసం వచ్చాడట, మహారాణి గారికి సరుకులిచ్చిన తరువాత డబ్బులడిగితే నేను మహారాణిని కదా తరువాత ఇస్తాలే అంటే, ఎంత మహారాణివి అయినా డబ్బివ్వాల్సిందేనని పట్టుపడితే నాయనా, నాకొడుకు నందరాజు ప్రస్తుతం యువరాజు. నందరాజు భవిష్యత్తులో రాజు కాకపోతాడా, ఆరాజు ఎప్పుడో ఒక సారి నీ అప్పు తీర్చకపోతాడా అన్నదట. అదేవిధంగా ఈ ప్రశ్నకు ఏదడిగినా కూడా ఎప్పుడు రాజధాని నిర్మాణం జరుగుతుంది అంటే ఎప్పుడో ఒకసారి చినబాబు రాకపోతాడా, చేయకపోతాడా అన్నట్లుగా ఎప్పుడు జరుగుతుంది నాయనా రైతు రుణమాఫీ అంటే చినబాబు రాకపోతాడా చేయకపోతాడా, డ్వాక్రా మహిళలల రుణ మాఫీ అంటే చినబాబు రాకపోతాడా చేయకపోతాడా నిరుద్యోగ భృతి అంటే చినబాబు రాకపోతాడా చేయకపోతాడా.. అంటున్నారు. ఏది ఏమయినా ఒక్కటి మాత్రం అందరినీ అభినందించాలి, మేమైతే అభినందిస్తున్నాం.

(ఈ దశలో ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ వై.రామకృష్ణుడు సభలోకి వచ్చి తమ స్థానంలో కూర్చున్నారు.)

అదేమంటే, ఏది పనికొచ్చేది పనికి రానిది ఉన్నా కూడా ఈ చంద్రన్న సంక్రాంతి కానుకల్లో భాగంగా, సంచి ఉంది చూడండి అధ్యక్షా ఆసంచి మాత్రం అందరికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే అధ్యక్షా ఈసారి క్వాలిటీ బాగుంది, కొద్దిగా గట్టిగా ఉంది. ప్రతిరైతు రుణమాఫీ కోసం పేపర్లు, జిరాక్స్ కాపీలు ఆసంచిలో పెట్టుకొని, పెట్టుకొని, బ్యాంకుకు వెళినప్పుడల్లా అదే సంచి వాడుతున్నాడు. ప్రతి డ్వాక్రా మహిళల బ్యాంకుల చుట్టూ తిరిగినప్పుడు అదే సంచి వాడుతున్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగ పిల్లలు వెళ్లినప్పుడంతా అదే చంద్రన్న సంచి వాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : పుల్లారావు గారూ..

శ్రీ పి.పుల్లారావు (చిలకలూరిపేట) : అధ్యక్షా, రాజేంద్రనాధ్ రెడ్డి గారికి 5,46,000 మందికి రుణమాఫీ సొమ్ము వారి ఖాతాల్లోకి జమ అయింది వారికి కనపడటం లేదు.5, 46,000 మందికి, రూ.24,500కోట్లు, 7,433 కోట్లు ఒకే సంవత్సరం జమ వేసింది వారికి కనపడటం లేదు. సిగ్గు పడాలి వారు ఆమాట మాట్లాడుతున్నందుకు. రుణమాఫీ పత్రాలు తీసుకొని బ్యాంకులకు వెళ్లేందుకు సంచులు ఉపయోగపడుతున్నాయంటూ

మాట్లాడుతున్నారు. రాజేంద్రనాథ్ రెడ్డి గారూ మీరు ఎన్నిచెప్పినా 5, 46,000 ఖాతాల్లో వేసిన డబ్బులను మీరు కాదంటారా ?

**1.40 pm (21)**

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిః అధ్యక్షా, మేము కోరేదేమంటే, దయచేసి ప్రభుత్వం వారికి చెబుతున్నాము. ఇది criticism కింద తీసుకోవద్దండీ, all should be in a lighter way అయితే ఉన్న దాంట్లో చెబుతున్నాము. మేము సలహా ఇచ్చేది, మేము అడిగేది కూడా ఏమంటే ఏదైనా గానీ, మనం బడ్జెట్ తయారుచేసినప్పుడు పారదర్శకంగా ఉండాలి.

MR SPEAKER: Please conclude. మీరు చాలాసేపు నుంచి ఇట్లానే చేస్తున్నారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిః లాస్ట్ 5 మినిట్స్. only 5 minutes.

మిస్టర్ స్పీకర్ః మీరు చాలాసేపు నుంచి ఇట్లానే చేస్తున్నారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిః ఇలా లెక్కేసుకుంటే 5 నిమిషాలు అయిపోతుంది. ఐదే ఐదు నిమిషాలు. ఇది ఒక్కటే. ఎప్పుడైనా సరే పారదర్శకంగా ఉండాలి. నిజాయితీగా మనం అంకెలు ఇవ్వాలి. దాని తర్వాత ఏదైనా గానీ మనం జాగ్రత్తగా ఖర్చు పెట్టాలి. అదేవిధంగా మనం చిత్తశుద్ధితో ఖర్చు పెట్టాలి. మరి Team work, అందర్నీ కలుపుకొని పోయి, అందరి సలహాలు తీసుకోవాలని అడుగుతున్నాము. ఇందులో భాగంగా అధికార పక్షం వాళ్లు ఎంత సంతోషపడుతున్నారంటే, చిన్నది లాస్ట్ అధ్యక్షా. "ఒక దోమ పుట్టిందట... (అధికార పక్షంచే అభ్యంతరం) (ఈ సందర్భంలో ఐ.టి. మంత్రి శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.) ఆ దోమ పుట్టిన తర్వాత మొట్టమొదటి రోజు ప్రపంచంలోకి వెళ్లిందట, ప్రపంచంలోకి మొదటి రోజు పొద్దున్న వెళ్లి, రాత్రికి ఇంటికి వచ్చిందట, ఏమమ్మా పిల్ల దోమా మొట్టమొదటి రోజు ప్రపంచంలోకి వెళ్లావు బాగుందా అని తల్లి దోమ, తండ్రి దోమ కలిసి అడిగారంట, అడిగితే, నాకు ఇంత పేరు ప్రఖ్యాతులున్నాయని చెప్పనే చెప్పలేదు కదా అమ్మా, నాన్నా అందట, నేను ఫస్ట్ రోజు బయటికెళ్తేనే అందరూ నన్ను చూసి ఇలా చప్పట్లు కొడుతున్నారని చెప్పిందట". అట్లుంది అధ్యక్షా వీళ్ల పరిస్థితి. (ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు చరిచారు.) బయటికి వెళ్తే వీళ్ల పరిస్థితి ఎట్లుందనేది తెలుస్తుంది. ఏది యేమైనా వీళ్లకు ప్రజలు కొడుతున్నది చప్పట్లు అనుకొంటున్నారు. వాస్తవమేమిటన్నది త్వరలోనే ప్రజలు చెప్తారు.

MR SPEAKER: O.K.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిః లాస్ట్ 2 మినిట్స్. మరి మనం వాస్తవాలు చూసినట్లయితే, John F Canady, the Former President of America. ఆయన

ప్రపంచంలోనే పెద్ద దేశానికి సంబంధించిన రాష్ట్రపతి. ఆయన చాలా ఉన్నత కుటుంబంలో పుట్టిన వ్యక్తి. చాలా చిన్న వయసులోనే ఆయన మొదట అమెరికా దేశానికి రాష్ట్రపతి అయిన తర్వాత, ఆయన ఇచ్చిన అడ్రెస్ " My heart goes out to all the Millions of people, who are fighting the misery of poverty across the globe. Today, we have to take a pledge to help them and help themselves for a long time, as is required. We have to do this not for various Political responsibilities, but because it is a right. If a free Society cannot take care of Millions, who are poor, who cannot protect rich ". మొదట ఆయన రాష్ట్రపతి అయిన తర్వాత ఆయన తీసుకున్న inaugural address లో నా గుండె ఈరోజు తడుతూ ఉంది, ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది పేదవాళ్ల కోసం ఈరోజు మనం ఒక pledge తీసుకోవాలి. ఏమని అంటే, మనందరం కూడా వాళ్లకి సహాయం చేయడమే కాదు, వాళ్లకి వాళ్లు సహాయం చేసుకునేటట్లు మనం తయారుచేయాలి. ఇది కేవలం రాజకీయ కారణాల కోసం కాదు గానీ, మన మనసుకు, మనస్సాక్షికి సమాధానం చెప్పేదానికి ఒక స్వేచ్ఛ ఉన్న సమాజంలో కోట్లాది మంది పేదవాళ్లను మనం ఒకవేళ రక్షించుకోలేకపోతే, ఉన్న కొంతమంది, ఉన్న వాళ్లను కాపాడే శక్తి మన దగ్గర ఉంటుందా అని అంత beautiful గా చెబుతున్నారు.

ఈరోజు మీకు కూడా తెలియజేస్తున్నాను. చిత్తశుద్ధితో, పారదర్శకమైన మంచి బడ్జెట్ ఇచ్చి, అనవసరమైన ఖర్చులు, మనకు ఎక్కడైతే అవసరం లేదో, ఈ ఆఫీసులు మార్చి ఆ ఆఫీసులు మార్చి మార్చి private flights ఎక్కి ఎక్కి ఎక్కి దిగి, అట్లా కాకుండా అన్ని రకాలుగా మన రాష్ట్రాన్ని కాపాడాలని కోరుకొంటూ, ఒకవేళ ఎటువంటి అవసరమున్నా, సలహా కావాలన్నా మా పార్టీ తరఫున, మా నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారి తరఫున హుందాగా సలహా ఇస్తామని చెప్పి తెలియజేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను. ధన్యవాదాలు. (ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు చరిచారు. )

MR SPEAKER: Yes, Raghunatha Reddy garu, what do you want?.. Please in brief.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్, సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పిన దాంట్లో, ఒక మాట మాత్రం రికార్డులో set-right చేయాలి. 2004 -2009వ సంవత్సరం వరకు ఎప్పుడైతే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారో, అదేదో స్వర్ణయుగం, చాలా గొప్ప సుపరిపాలన అని చెప్పడం జరిగింది. (ప్రతిపక్ష సభ్యులు శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డిగారు అభ్యంతరం తెలుపసాగారు.) అధ్యక్షా, ఒకసారి మీకు గుర్తుంటే 2004-2009వ సంవత్సరంలో ఆయన రాజకీయాల్లో లేడు. ఇప్పుడు కొత్తగా శాసనసభకు ఎన్నికయ్యాడు. ఆనాటి పరిస్థితులను గమనిస్తే ఇప్పటికీ ప్రజలంతా భయంతో భయపడుతున్నారు. (ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం) కారణం ఏమంటే ఒకటి మాత్రం మీరు గమనించాలి. 2004-2009వ సంవత్సరంలో, ఈ రాష్ట్రంలో దాదాపు 14,000 మంది రైతులు ఆయన హయాంలో

ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ఆంధ్రప్రదేశ్‌ను ఆత్మహత్యల ప్రదేశ్‌గా మార్చడం జరిగింది. అదేవిధంగా శాంతిభద్రతల విషయానికొస్తే, గతంలో దాదాపు 200 మంది ప్రజలు ప్రాణాలు, మానాలు, పోగొట్టుకున్నారు. ఆ కాలంలో రాక్షస పాలన సాగింది. (ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నిజంగానే మంత్రిగారు అన్నట్టు రాజశేఖరరెడ్డిగారి పరిపాలన నిజంగా ఎంత bad'గా ఉందనంటే, ప్రజలు మళ్లీ 2009వ సంవత్సరంలో అదే రాజశేఖరరెడ్డిగారిని గొప్పగా ఎన్నుకున్నారు. (ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు) తెలుసుకుంటే మంచిది. ప్రజలు anti incumbency'ని కాదని పక్కన పెట్టి ఎన్నుకున్నారంటే ఎంత గొప్పగా పరిపాలన జరిగిందన్న సంగతి తెలుసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజుగారు.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, చాలా కాలం తర్వాత నాకు ఈ అవకాశం ఇచ్చారు.

(ఈ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్ః (నవ్వుతూ) రోజా మీరు మాట్లాడుతున్నారు. ప్రతి రోజా మీరు మాట్లాడుతున్నారు.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః మొన్న రెండుసార్లు నాకు అవకాశం రాలేదు. ఇప్పుడు మీరు conclude, conclude, conclude అంటే నాకు ఏం చేయాలో, నోటంట మాటలు రావు. దయచేసి..

MR SPEAKER: 15 minutes.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః (ఈ సందర్భంలో గోడ గడియారంలో సమయం మ.గం. 1.45 నిమిషాలు కావొస్తుంది) 2గంటల 15 నిమిషాల వరకు మాట్లాడతాను.

MR SPEAKER: 2'o clock వరకు.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజుః అరగంట మాట్లాడతాను. దానిని బట్టి నేను adjust చేసుకోవాలి అధ్యక్షా.

MR SPEAKER: 2'o clock వరకు.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజు: ఎంతసేపు మాట్లాడాలి అధ్యక్షా.

MR SPEAKER: 15 minutes.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజు: 15 నిమిషాలా అధ్యక్షా, ఒక 20 నిమిషాలు ఇవ్వండి అధ్యక్షా. (నవ్వుతూ) చిన్న concession.

MR SPEAKER: Please proceed.

శ్రీ పి. విష్ణు కుమార్ రాజు: అధ్యక్షా, రాజేంద్రనాథ్‌రెడ్డి గారు చాలా మంచి ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని తప్పుదోవ పట్టించి, ప్రజలను మభ్య పెట్టే ఒక ప్రయత్నం మాత్రం మా సోదరుడు చేస్తూ బ్రహ్మాండంగా మంచి పిట్ట కథలు చాకచక్యంగా చెప్పాడు. వినటానికి చాలా సంతోషంగా ఉంది. కానీ, వాస్తవాలు వేరే. చెప్పడం వేరు, వాస్తవాలు వేరు. వాస్తవాల గురించి చెప్పాలంటే గౌరవ ముఖ్యమంత్రిగారు అలాగే మన ఆర్థిక శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ మాత్రం అపూర్వం, అమోఘం. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) ఈవిధంగా చూస్తే, రూ.1,35,688.99 కోట్లు అంచనా వ్యయంతో బడ్జెట్‌లో గత సంవత్సరం కంటే 20 శాతం కేటాయింపులు ఎక్కువ చేయడం జరిగింది, ఇది నిజంగా అభినందించవలసిన విషయం. మా మంత్రివర్యులను కూడా అభినందిస్తున్నాము. దయచేసి గుర్తు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాము.

తర్వాత, గత ఆర్థిక సంవత్సరంలో చూస్తే, మనకు పండ్ల తోటల పెంపకంలో 9.96 శాతం అభివృద్ధి జరిగిందని చెప్పడం జరిగింది. చాలా సంతోషం. అలాగే పాడి పరిశ్రమ కూడా 11.22 శాతం అభివృద్ధి చెందింది. ఇది కాకుండా మత్స్య రంగంలో 32.18 శాతం పెంచడం జరిగింది, అభివృద్ధి చేశామని చెప్పారు. కానీ, సభ్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిగారు అదేదో తుపాన్ వచ్చిందీ, తుపాన్ వచ్చినప్పుడు ఇక్కడ పెంపకం ఎట్లా జరుగుతుందీ, మత్స్య సంపద ఎట్లా జరుగుతుందని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. (పేపర్లు చూపిస్తూ) ఈ పేపర్లో చెప్పింది మాత్రం వాస్తవం. బడ్జెట్ ప్రవేశపెట్టింది మాత్రం వాస్తవం.

అట్లాగే ఆహారధాన్యాల ఉత్పత్తి 1002.87 లక్షల మెట్రిక్ టన్నులు కుడా చేయటమనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క ఘనతగా భావిస్తున్నాను. ఈ సంవత్సరం మీరు చూస్తే, 2016-17వ సంవత్సరంలో వ్యవసాయ అభివృద్ధి గురించి రూ.5,835 కోట్లు ప్రతిపాదించడం ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారే కాకుండా ఆర్థిక శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు రైతు పక్షపాతిగా నిరూపించుకున్నారు. చాలా సంతోషం.

అట్లాగే పండ్ల తోటల అభివృద్ధి, గత సంవత్సరపు బడ్జెట్ కంటే 31 శాతం అధికంగా కేటాయించడం జరిగింది. అది రూ.659 కోట్లు. పట్టు పరిశ్రమ అభివృద్ధికి గత సంవత్సరపు బడ్జెట్ కంటే 57 శాతం అధికంగా కేటాయించడం జరిగింది. More than 57 per cent అంటే ఇది నిజంగా హర్షించవలసిన విషయం.

అట్లాగే రైతుల రుణమాఫీ గురించి, చంద్రన్న కానుక బ్యాగ్స్ గురించి ఇందాక సభ్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పారు. పిట్ట కథల్లో మంచి దిట్ట. దాంట్లో డౌట్ లేదు. చాలా అభినందిస్తున్నాం. కానీ వాస్తవం ఏంటంటే, రైతుల రుణమాఫీ 35.15 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విధంగా 5, 46, 000 ఖాతాలలో రూ.7,433 కోట్లు కేటాయించి వేయడం అనేది మర్చిపోవడం చాలా దురదృష్టం. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) ఇది హర్షించదగ్గ విషయం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అనుకున్న మాట ప్రకారం రైతులకు ఇంత బ్రహ్మాండంగా చేస్తున్నప్పుడు, మన ఆర్థిక వనరులు ఎంత మాత్రం సహకరించనప్పటికీ చేస్తున్నప్పుడు మనం అభినందించకుండా ఉండటమనేది కష్టం. నావరకు నేను ప్రతిపక్షంలో ఉన్నా సరే అభినందిస్తాను. కానీ ఇప్పుడు, కొంతమందికి ఇంకా రుణమాఫీ కావాలి, రుణ మాఫీ చేయాలనే భావన ఇంకా ఉంది. అది కూడా ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా మిగిలిన వారికి కూడా రైతు రుణ మాఫీ చేయవలసిన అవసరముంది. మీద్వారా గౌరవ మంత్రివర్యులను కూడా అతి తొందరగా చేయమని కోరుతున్నాను.

**1.50PM (22)**

అధ్యక్షా, పర్యావరణం, అడవులకు కూడా గత బడ్జెట్ కంటే 26 శాతం అధికంగా రూ. 357 కోట్లు కేటాయించడం కూడా హర్షదాయకం.

అధ్యక్షా, మనం ముఖ్యంగా మరచిపోకుండా ఉండవలసిన విషయం. గౌరవ ముఖ్యమంత్రి చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్టు పట్టిసీమ ప్రాజెక్టు. పట్టిసీమ ప్రాజెక్టు ఐదున్నర నెలల్లో పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, రాయలసీమ జిల్లాలకు ప్రాణం పోసిన విషయం చూస్తే మరచిపోకుండా ఉండవలసిన అవసరముంది. గౌరవ మంత్రివర్యులను కూడా అభినందిస్తున్నాం. ఇటువంటి కార్యక్రమాలు చేసినప్పుడు ప్రతిపక్ష నేతలు కూడా తప్పనిసరిగా అభినందించవలసిన విషయం మరచిపోయి దానిని కూడా ఇదివరకు criticize చేశారు. ఏది ఏమైనప్పటికీ తప్పనిసరిగా వారిని (ప్రభుత్వాన్ని) ఈ బడ్జెట్ సందర్భంలో అభినందిస్తున్నాం. అట్లాగే 2016 నాటికి తోటపల్లి, పోలవరం కుడికాలువ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా; అట్లాగే 2017వ సంవత్సరం జూన్ నాటికి వంశధార రెండవ దశ, పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ ప్రాజెక్టులు; అట్లాగే 2018వ సంవత్సరం జూన్ నాటికి పోలవరం మొదటి ఫేజ్ పనులు చేయడానికి ప్రభుత్వం సంకల్పించడం చాలా హర్షదాయకం. ఈ విషయంలో ఒక క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం చేసే పోలవరం పనులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని మీ ద్వారా ప్రజలందరకూ తెలియజేసుకుంటున్నాను.

అట్లాగే, ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, చిన్నకారు రైతులకు 2లక్షల 19వేల ఎకరాల సాగునీటిని అందజేయడంలో 196.7 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో లక్ష 20 వేల బోరుబావులను మంజూరు చేయడం ద్వారా మరియొక్కసారి

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతులకు పక్షపాతి అని చూపించడం జరిగింది. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి వస్తే, 2015-16 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక రంగంలో 11.13 శాతం వృద్ధి రేటు సాధించడమూ, ప్రస్తుత రాష్ట్ర అవసరాల నిమిత్తం అది తక్కువగా కనపడినప్పటికీ, 2016-17వ సంవత్సరంలో 11,500 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులు సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకోవడం హర్షదాయకం. ఇంకొక విషయం చూస్తే, 2016 జనవరిలో మన గౌరవ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వ సహకారంతో చాలా ప్రతిష్ఠాత్మకంగా investors meet ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో 47 దేశాలకు చెందిన 1400 మంది ప్రతినిధులు, 300 మంది విదేశీ ప్రతినిధులు కూడా పాల్గొనడం జరిగింది. దాంట్లో 4 లక్షల 67 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడతామని 328 ఎం.ఓ.యూ.లు చేసుకోవడం జరిగింది. దీంట్లో కనీసం పది శాతం materialize అయితే, మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

అధ్యక్షా, గనుల విషయం చూస్తే, ఈ 2015-16వ సంవత్సరంలో గనుల నుండి ఉత్పత్తి అయ్యే ఖనిజాల విలువ 15,458 కోట్ల రూపాయల మేరకు ఉండగలవని చెప్పి ఈ బడ్జెట్ ప్రతుల్లో ఉంది. దీని సంపూర్ణంగా ఈ పాలసీని మరియొకసారి చూడవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, ఈ గనుల్లో, మైనింగుల్లో చాలా కుంభకోణాలు జరుగుతున్నాయి. మొన్నే ఒక కుంభకోణం తెర మీదకు తీసుకువచ్చాను. అది ట్రైమాక్స్ మైనింగ్. బీచ్ శాండ్ మైనింగ్ తమరికి నేను చెప్పేటప్పుడు ఒక రెండు నిమిషాలు సమయం ఇవ్వమని అడిగాను. ఆరోజు మీరు ఇవ్వలేకపోయారు. దాంట్లో ఇది చాలా ముఖ్యమైన విషయమేమిటంటే, 15,458 కోట్ల రూపాయలు అని ప్రభుత్వం అంచనా వేస్తుందో, ఈ అంచనాలన్నింటిని కంప్లీట్‌గా తలక్రిందులు చేసే విషయం ఒకటి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని వత్సవలస గ్రామంలో 9,700 టన్నుల మోనోజైట్ అనే మెటీరియల్‌ను వాళ్లు స్టోర్ చేసి ఉంచారు. 9,700 టన్నులు మోనోజైట్ అంటే, ఒక కేజీ మోనోజైట్‌కు 1% శాతం నుంచి 2% థోరియం తీసుకోవచ్చు. అది న్యూక్లియర్ మెటీరియల్. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఒక కేజీ థోరియం ఖరీదు ఆరు లక్షల రూపాయలు. రెండు కేజీలయితే 12 లక్షల రూపాయలు అంటే, ఒక టన్ను మెటీరియల్‌ను ప్రాసెస్ చేస్తే మనకు వచ్చేది ఒక కోటి 20 లక్షల రూపాయలు. అంటే, 9700 టన్నుల మెటీరియల్‌ను శ్రీకాకుళంలో, అక్కడ ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉందంటే, ఒక సారి మీరు ఊహించండి. ఎన్ని వేలకోట్ల, ఎన్ని లక్షల కోట్ల కుంభకోణాలు ఇదివరకు జరగడానికి అవకాశముందనేది ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాల్సిన విషయం. దీంట్లో ఏ మాత్రం సందేహం లేదు.

మిస్టర్ స్పీకర్ : సుజాత గారూ...

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా, గత పది సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ అక్కడున్నటువంటి మినరల్‌ని అంతా దోచేసుకుంది. అందులో అక్కడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండిపోటీచేసిన శ్రీ కోనేరు ప్రసాద్ గారూ, వీళ్ళందరూ కుమ్మక్కై రాష్ట్ర ఖనిజాన్ని

దోచుకున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే..., గౌరవ సీ.ఎం.గారు దాని మీద చాలా సీరియస్‌గా ఉన్నారు. ప్రభుత్వ ఆదాయానికి ఎవరు గండి కొట్టినా సరే ఊరుకునేది లేదన్నారు. మొన్ననే విజిలెన్స్ ఎంక్వైరీ కూడా వేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజు గారూ..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, ప్రభుత్వానికి సుమారు 15 వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే విధంగా, ప్రభుత్వం ఆ మోనోజైట్ ప్రాసెసింగ్‌ను ఒకసారి చూడవలసిన అవసరముంది. ఎందుకంటే, మొత్తం ప్రపంచంలోనే 30% of Thorium మన ఇండియాలో ఉంది. అది కూడా కేరళలో కొంత ఉంది, తమిళనాడులో కొన్ని ప్రాంతాల్లో ఉంది. Majority of material is available in Srikakulam. కాబట్టి ప్రపంచం మొత్తం మీద 30% ఉందనుకుంటే, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దీని మీద ప్రత్యేకమైన దృష్టి సారించి, చాలా బాగా explore చేస్తే, మనకు కనీసం 15 వేల కోట్ల నుండి 20 వేల కోట్ల రూపాయలు వస్తుంది.

అధ్యక్షా, ఇసుక విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య sand at free of cost అని ఇవ్వడమనేది చాలా హర్షదాయకం. ప్రతీ ఒక్కరికీ కూడా ఇసుక అందుబాటులో ఉండేట్లుగా చేయడమనేది, నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించవలసిన విషయం.

అదేవిధంగా, Information Technology లో ease of doing business పేరుతో ఐ.టి. విధానాన్ని రూపొందించి, మంచి ఆకర్షణీయమైన పెట్టుబడులు వచ్చేటట్లు ఆ విధానాన్ని కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

మరొక విషయమేమంటే, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సమైక్య ఆంధ్రరాష్ట్రంలో, హైదరాబాద్‌లో ఐ.టి. గురించి ఎంతో ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి బ్రహ్మాండంగా ఐ.టి. డెవలప్ చేశారు. కానీ, ఎందుకో నాకనిపిస్తోంది, ఇప్పుడు మాత్రం అంత శ్రద్ధ... కనీసం అప్పుడు ఆయన పెట్టిన శ్రద్ధలో కనీసం 10% పెట్టినా కూడా బ్రహ్మాండంగా డెవలప్ అవుతుంది. దానిలో ఏమాత్రమూ సందేహం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. Great Achievement ఏమీ కనబడలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ దీని మీద పెట్టవలసిన అవసరముంది. ఎందుకంటే, వేల మందికి ఉపాధి ఐ.టి.తో కల్పించేందుకు అవకాశముంది. కొన్ని సంవత్సరాల నుంచి కూడా మేము విశాఖపట్నంలో హిల్ నెం.2 అని డీనోటిఫికేషన్ గురించి అడుగుతున్నాం. ఇప్పటికీ కూడా కాలేదు. అదేమిటో, నాకైతే విచిత్రంగా ఉంది. ఇదివరకు అయితే నాకు చేతులు గోకారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు గానీ, ఇప్పుడైతే పని కావడం లేదు. నేనేమీ ప్రభుత్వాన్ని విమర్శించడం కింద చెప్పడం లేదు. చాలా మంది వేల వేల మంది స్టూడెంట్స్ బయటికి

వస్తున్నారు, నిరుద్యోగులుగా ఉంటున్నారు. ఇక్కడ మనం ఒక మంచి పాలసీ పెట్టినప్పటికీ కూడా, some how, attract చేయలేని పరిస్థితి ఏర్పడింది. అధ్యక్షా, ఈ ఐ.టి. రంగానికి ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాల్సిందిగా మీద్వారా నేను కోరుకుంటున్నా.

అధ్యక్షా, పర్యాటక రంగంలో 1503 కోట్ల రూపాయలు ప్రైవేటు పెట్టుబడులు, 4661 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లుగా బడ్జెట్‌లో తెలిపారు. 2016-17 నాటికి 2174 కోట్ల రూపాయల ప్రైవేటు పెట్టుబడులు, 7992 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. కానీ, ఇది కూడా చాలా neglect చేశారు. దానిలో ఏ మాత్రమూ సందేహం లేదు.

**2.00 PM (23)**

తమరికి గుర్తు ఉండే ఉంటుంది అధ్యక్షా, నేను ఇదివరకూ కూడా చెప్పాను మొదటి నుంచి చెప్తున్నాను. ఈ అసెంబ్లీ వచ్చినప్పటి నుంచి చెప్తున్నాను. కనీసం పర్యాటక రంగంలో బ్రహ్మాండంగా చెయ్యడానికి పెద్దగా మనకి ఎక్కువ డబ్బులు అవ్వవు. మనమేదో ఎక్కువ డబ్బులు వేల, వేల కోట్లు, వందల కోట్లు ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు. ఎంతో తక్కువ డబ్బుతో మనం ఎక్కువమందిని అట్రాక్ట్ చేసుకుని ఒక మంచి పాలసీని కనుక అడాప్ట్ చేస్తే, పర్యాటక రంగం బ్రహ్మాండంగా ఉంటుంది. అట్లాగే అరకు, లంబసింగి వంటి మంచి బ్రహ్మాండమైన ప్రదేశాలు ఉన్నాయి. ఇది మొత్తం అభివృద్ధి చెయ్యవలసిన అవసరం ఉంది.

ఇతర దేశాలలో పెద్ద ఏమీ లేనప్పటికీ కూడా మంచి మార్కెటింగ్ చేసి ఎట్రాక్ట్ చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఇటువంటి పాలసీ కనుక మనం పెట్టకపోతే చాలా ఇబ్బందిగా ఉంటుంది. పర్యాటకరంగంలో మాత్రం చాలా వెనుకబడి ఉన్నాం. గౌరవ ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకమైన శ్రద్ధ దీనిమీద వహించవలసిందిగా నేను కోరుతున్నాను.

ప్రైవేటు రంగానికే కాకుండా ప్రభుత్వమే హోటల్స్ నిర్మించి దాని నిర్వహణ గురించి మాత్రము ప్రైవేటు వాళ్లకు ఇస్తే తప్పనిసరిగా మంచి సరసమైన ధరలతో బయట నుంచి వచ్చే ప్రతి టూరిస్ట్‌ని కూడా తక్కువ ధరతో మనం ఎట్రాక్ట్ చేసి టూరిజం కింద అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది.

అధ్యక్షా, ఇంకొక విషయం ఏమిటంటే (బెల్) నాకు ఇంకా ఐదు నిమిషాలు టైమ్ ఉంది అధ్యక్షా. చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. గౌరవ మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు కూడా వినాలని మీ ద్వారా కోరుతున్నాను. రూ.1000కోట్లు కాపు కార్పోరేషన్‌కి, రూ.65కోట్లు బ్రాహ్మణ కార్పోరేషన్‌కి కేటాయించడం చాలా హర్షదాయకం. చాలా సంతోషిస్తున్నాం. అట్లాగే నాకు తెలియక అడుగుతాను. అగ్రవర్ణాలలో కూడా బీదవారు ఉంటారు కదా? గౌరవ మంత్రివర్యులు అచ్చెన్నాయుడు గారిని, ప్రత్తిపాటి పుల్లారావు గారిని కూడా కోరుతున్నాం.

కొంచెం నేను మాట్లాడేటప్పుడు దయచేసి వినండి అని కోరుతున్నాను. ఎందుకంటే వాళ్లంతా Council of Ministers, they have to take a decision. అగ్రవర్ణాలలో కూడా బీదవారు ఉన్నప్పుడు ఎందుకు ఇంత వివక్ష చూపించాలని నా డౌట్. దయచేసి అగ్రవర్ణాలలో పేదవారు ఉంటారు కూడా కాబట్టి రూ.1000కోట్లు కాకుండా కనీసం వందకోట్లో, యాభై కోట్లో కేటాయించవలసిందిగా, బడ్జెట్లో పెట్టవలసిందిగా గౌరవ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు గారిని నేను కోరుతున్నాను. అగ్రవర్ణాలలో చాలామంది ఇబ్బందిపడుతున్నారు. నేను Trimax Mining దగ్గరికి వెళితే ఒక అగ్రవర్ణంలో ఉన్న వ్యక్తి నన్ను చూసి వచ్చి పలకరించి ఏమయ్యా ఏం చేస్తున్నావంటే కూలీపని చేస్తున్నానని ఇక్కడ ఎందుకు చేస్తున్నావంటే బయట చేసుకోలేం కదా సార్. మా ఊర్లో చేసుకుంటే సిగ్గుగా ఉంటుందని అందుకని శ్రీకాకుళం వచ్చి నేను మట్టి పని చేసుకుంటున్నాను సార్ అని చెప్పడం జరిగింది. (బెల్)

అధ్యక్షా, నన్ను కంగారు పెట్టకండి అధ్యక్షా నాకు అసలే బి.పి. ఉంది. నాకు ఇంకా ఐదు నిమిషాలు టైమ్ ఉంది అధ్యక్షా. ఇది చాలా ఇంపార్టెంట్ విషయము, ఆంధ్రరాష్ట్రంలో ప్రతీఒక్కరికీ కూడా మిగిలిన వాళ్లకీ కూడా కార్పోరేషన్ పెట్టి ఎంతోకొంత రూ.5 కోట్లో, రూ.10 కోట్లో, రూ.15 కోట్లో పెడితే ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు చరిత్రలో మిగిలిపోతారు.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అది పెట్టకపోతే కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితులు కూడా వచ్చే అవకాశముంది.

(మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు.)

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవసభ్యులు వినమని చెప్పారు. అందుకే వింటూనే ఉన్నా ఏం చెబుతున్నారనేది. తరువాత ఏమైనా ఉంటే పరిశీలిస్తాం.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్‌రాజుః అధ్యక్షా, యనమల రామకృష్ణుడు గారు గౌరవ మంత్రివర్యుల చేతిలో ఉంది అది. దయచేసి పరిశీలించి కొంచెం తొందరగా పెట్టిస్తే ప్రజలలో anxiety పోతుంది. బలప్రదర్శన ఒకటే కాదు కదా. చాలామంది మాట్లాడలేక కామ్‌గా కూర్చునే వాళ్లు కూడా చాలామంది ఉంటారు. అది కూడా మనం గుర్తించుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇంకొక విషయం ఏమిటంటే ఆరోగ్యం. ఆరోగ్యమంటే... మా మంత్రిగారు వెళ్లిపోయారు. ఆరోగ్య రంగానికి ...

(ఈ సందర్భంలో వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఆ కార్పోరేషన్‌కు ఏపేరు పెట్టాలి' అని అన్నారు.)

క్షత్రీయ కార్పోరేషన్, కమ్మా కార్పోరేషన్, రెడ్డి కార్పోరేషన్, వైశ్య కార్పోరేషన్ అని పెట్టాలి. ఇంకా ఎవరైనా మిగిలిపోతే ఆ పేర్లు కూడా పెట్టవచ్చు.

ఆరోగ్య రంగానికి 2016-17వ సంవత్సరానికి రూ.6,103 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. దయచేసి దీనికి ఎక్కువగా కేటాయించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే నాకు వేరే రంగాలలో అంత అనుభవం లేకపోయినప్పటికి కూడా ఈ ఆరోగ్య రంగంలో మాత్రం కొంత అనుభవం ఎక్కువే ఉంది. ఎందుకంటే చాలామంది నా దగ్గరికి వస్తుంటారు. ఈ రంగంలో ప్రయివేట్, కార్పోరేట్ హాస్పిటల్స్‌కు మధ్యతరగతి , బిలో మధ్యతరగతి కుటుంబీకులందరూ చాలా ఇబ్బంది పడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వెళితే ట్రీట్‌మెంట్ ఉండదు. మీకు తెలిసిన విషయమే కదా అధ్యక్షా. 1,000 మంది నర్సుల గురించి, కెజిహెచ్ గురించి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలకు సంబంధించి వారు అక్కడికి వస్తారు.

MR.SPEAKER : Please conclude.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా. ఇంకా ఐదు నిమిషాలు మాట్లాడుతాను, అధ్యక్షా, ఇంకో మూడు నిమిషాలు చాలు అధ్యక్షా. క్రీడా రంగం గురించి మాత్రమే చెబుతాను అధ్యక్షా, సంబంధిత మంత్రివర్యులు సభలో ఉన్నారు. క్రీడా రంగానికి 2016-17 సంవత్సరానికి బడ్జెట్‌లో 127 స్టేడియంలు నిర్మించడం లక్ష్యంగా పెట్టడం జరిగిందని ఇచ్చారు. 127 స్టేడియంలు నిర్మించడం అంటే చాలా ఆశ్చర్యంగా ఉంది. తిరుపతి, విశాఖపట్నం, విజయవాడలో నిర్మిస్తున్నామని చెప్పారు. ఇందులో ఒక ముఖ్యమైన ఇష్యూ ఏమంటే కంబైన్డ్ ఆంధ్ర రాష్ట్రంలో రెండు క్రికెట్ అసోషియేషన్లు ఉండేవి. మొదటిది హైదరాబాదు క్రికెట్ అసోషియేషన్, రెండవది ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్. ఇప్పుడు రాష్ట్రం విడిపోయింది కాబట్టి మన రాష్ట్రానికి కూడా రెండు క్రికెట్ అసోషియేషన్లు ఉండాలి అధ్యక్షా. First one is Andhra Cricket Association and the other one is Visakhapatnam District Cricket Association . మొత్తం మూడు జిల్లాలను, నాలుగు జిల్లాలను, ఐదు జిల్లాలను కలిపి విశాఖపట్నం కాకపోతే వేరే పేరు పెట్టుకోవచ్చు. ఇది చాలా ముఖ్యమైనది. ఎందుకంటే వనరులు చాలా ఎక్కువగా వస్తాయి. దీని నుంచి ఇతర క్రీడా రంగాలకు కూడా పంపించడానికి అవకాశం ఉంటుంది. మంత్రివర్యులను మీ ద్వారా కోరుతున్నాను. ఆవిధంగా కొంచెం చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ సాధారణ బడ్జెట్‌పై  చర్చకు Finance Minister గారు రేపు ప్రశ్నోత్తరాల  తరువాత సమాధానం చెబుతారు.

Now, the House stands adjourned to meet tomorrow at 9.00 A.M.

(Then the House adjourned at 2.06 p.m. to meet again at 9.00 A.M. tomorrow i.e. on 18th March, 2016)